Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 266 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ సోమవారం20-10-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375



ఈ దీపావళి పండుగ వేళ లక్ష్మీదేవి మీ ఇంటికి రావాలని.. మీ జీవితంలో వెలుగు పూలు వికసించాలని చీకట్లను చెరిపివేసే ఈ దీపావళి పండుగ మీ జీవితంలో కొత్త వెలుగులు తీసుకురావాలని.. సరికొత్త ఆశలు చిగురింపజేయాలని సిరిసంపదల తల్లి లక్ష్మీదేవి కృపాకటాక్షాలు మీ ఇంటిపై కురవాలని.. మీ జీవితంలో ఎప్పుడూ సుఖశాంతులు నిండాలని దీపకాంతిలా మీ చుట్టూ సంతోషం నిండాలి చీకటిలా మీ కష్టాలన్నీ కరిగిపోవాలి

మీ జీవితం ఆనందమయం కావాలని కోరుకుంటూ

కారుచీకట్లను దీపాల కాంతులు తరిమేసినట్లే

ఈ దీపావళి పండుగ కూడా మీ కష్టాలను తరిమేయాలని ఆకాంక్షిస్తూ దీపావళి పండుగ రానే వచ్చేసింది.. ఆశ్వయుజ బహుళ అమావాస్య రోజు జరుపుకునే ఈ పండుగ దీపాల కాంతులతో చెడును పారద్రోలి ఇల్లంతా కాంతులతో శుభంగా ఉండాలని కోరుకుంటూ..

తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక తరపున మరియు నా తరపున ప్రతి ఒక్కరికి దీపావళి శుభాకాంక్షలు..

ఇట్లు మీ సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ జే.భాస్కర్

Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 266 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ సోమవారం20-10-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

## ఏపీకి పెట్టుబడులు ఆకర్షించడమే ప్రధాన లక్ష్యం



-ఆస్ట్రేలియా పర్యటనలో రాష్ట్ర మంత్రి నారా లోకేశ్

-సిడ్నీలో ఇండియా-ఆస్ట్రేలియా సీఈఓ ఫోరం డైరెక్టర్తో భేటీ

-ఆంధ్రప్రదేశ్తో వాణిజ్య సంబంధాల బలోపేతంపై చర్చ

-సిడ్నీలో టీడీపీ ఎన్నారైలతోనూ సమావేశమైన లోకేశ్

మిగతా 2లో

## మావోయిస్టులతో లింకులు కట్ చేసుకోండి



**-తెలంగాణ నేతలకు బండి సంజయ్ తీవ్ర హెచ్చరిక**

హైదరాబాద్ తెలంగాణలోని కొందరు రాజకీయ నాయకులకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రమైన హెచ్చరిక జారీ చేశారు. మావోయిస్టులతో ఉన్న సంబంధాలను వెంటనే తెంచుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం 'ఎక్స్' వేదికగా ఆయన ఓ పోస్ట్ చేశారు. "తెలంగాణ రాజకీయ నాయకులు దీనిని ఒక హెచ్చరికగా పరిగణించండి. వేదికలపై ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతూ, తెరవెనుక సాయుధ గ్రూపులకు అండగా నిలుస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు వెంటనే తమ సంబంధాలను

మిగతా 2లో

# కొంతమంది దొరల కోసమే ధరణి తెచ్చారు

**-బీఆర్ఎస్ ఓటమికి ధరణి చట్టమే కారణమన్న సీఎం రేవంత్**

**-ధరణిని రద్దు చేసి భూ భారతిని తీసుకొచ్చామని వెల్లడి**

**-ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్న ముఖ్యమంత్రి**

**-సర్వేయర్లు బాధ్యతగా ఉండి రైతులకు సాయం చేయాలని సూచన**



హైదరాబాద్ గత బీఆర్ఎస్ ప్రభుత్వ పతనానికి ధరణి చట్టమే ప్రధాన కారణమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ ఒక్క చట్టం వల్లే బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్లోని శిల్పకళా వేదికలో సర్వేయర్లకు లైసెన్సుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కొంతమంది దొరలు భూములపై పెత్తనం చెలాయించేందుకే గత ప్రభుత్వం ధరణి పోర్టల్ను తీసుకొచ్చిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తమ పార్టీ గెలుపునకు చాలా కారణాలు ఉండవచ్చుని, కానీ బీఆర్ఎస్ ఓటమికి మాత్రం ధరణి మాత్రమే కారణమని ఆయన అన్నారు. తాము అధికారంలోకి వస్తే ధరణి నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామని గుర్తుచేశారు. ఆ మాట ప్రకారమే, అధికారం చేపట్టిన వెంటనే ధరణిని రద్దు చేసి 'భూ భారతి' అనే కొత్త విధానాన్ని అమలులోకి తెచ్చామని ఆయన వివరించారు. ఉద్యోగ నియామకాల విషయంలోనూ గత ప్రభుత్వంపై సీఎం విమర్శలు గుప్పించారు. వారి

మిగతా 2లో



## ప్రతి రాష్ట్రంలోనూ బీఎస్పీ ఒంటరిగానే పోటీ

**-మాయావతి సంచలన నిర్ణయం**

లక్నో బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) జాతీయాధ్యక్షురాలు మాయావతి ఓ సంచలన నిర్ణయం తీసుకున్నారు. లక్నోలో ఆదివారం నాడు పార్టీ నాయకులతో ఆమె నిర్వహించిన కీలక సమావేశంలో మాట్లాడుతూ ఇకపై ప్రతి రాష్ట్రంలోనూ బీఎస్పీ ఒంటరిగానే పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కీలక సమావేశంలో దేశంలోని పలు రాష్ట్రాలు హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా, ఢిల్లీ, ఛత్తీస్గఢ్, కేరళ నాయకులు పాల్గొన్నారు. ఈ సందరభంగా మాయావతి పార్టీ నాయకులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటి నుంచి బీఎస్పీ ప్రతి రాష్ట్రంలోనూ ఓ కూటమిలో చేరకుండా ఒంటరిగానే పోటీ చేస్తుందన్నారు. సమావేశంలో దేశంలోని పలు రాష్ట్రాల నుంచి - హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా, ఢిల్లీ, ఛత్తీస్గఢ్, కేరళ - నాయకులు పాల్గొన్నారు. మాయావతి పార్టీ నాయకులకు ముఖ్యమైన ఆదేశాలు జారీ చేశారు. పార్టీని బలోపేతం చేసే బాధ్యత పూర్తిగా నాయకులదేనని, ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.తమ తమ రాష్ట్రాలలో బూత్, సెక్టార్ స్థాయిలలో కార్యకర్తలకు మార్గనిర్దేశం చేసి, క్షేత్రస్థాయిలో పని చేయాలని సూచించారు పార్టీకి మద్దతు ఇచ్చే 'కేడర్ ఓటు'ను మరింత బలోపేతం చేయాలని ఢిల్లీ నుంచి వచ్చిన కార్యకర్తలకు మాయావతి ఆదేశించారు.

**ఈవీఎంలు తొలగించండి, దేశాన్ని రక్షించండి**

ఈ సమావేశంలో మాయావతి మరోసారి

మిగతా 2లో



## రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది

**-ఎవరెవరి సంగతి చూడాలో చూస్తామన్న కేటీఆర్**

హైదరాబాద్ తెలంగాణలోని అధికార కాంగ్రెస్పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెసోళ్లు జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు ఎన్నో అభివృద్ధి పనులు చేసిందని చెప్పారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులను ప్రారంభించడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏం చేస్తలేదని ఆరోపించారు. తెలంగాణ భవన్లో కేటీఆర్ మాట్లాడుతూ రెండేళ్లలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన డెవలప్మెంట్ ఏం లేదని విమర్శించారు. తాము కరోనా కాలంలో

Fino

Fino Payments Bank

కొండాపూర్ ఫినో పేమెంట్స్ బ్యాంకు నందు ఉద్యోగ అవకాశాలు

ఈ అవకాశం కొండాపూర్ మండల నిరుద్యోగ యువతీ యువకులకు మాత్రమే అవకాశం-ఆసక్తి గల యువతీ యువకులకు చక్కటి అవకాశం.

-ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము.

-వయస్సు 18 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల నిండిన వారికి చక్కటి అవకాశం. -మంగళవారం కొండాపూర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి ఫినో పేమెంట్స్ బ్యాంకులో ఇంటర్వ్యూలు జరుపబడును.-క్వాలిఫికేషన్ ఇంటర్మీడియట్ ,డిగ్రీ , ఒరిజినల్ కానీ జిరాక్స్ సర్టిఫికెట్లతో రాగలరు.

సమయం: ఉదయం10:30Am నుండి 2:00pm వరకు

Fino Payments Bank

फिनो पेमेंट्स बैंक

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9398191920

జే.భాస్కర్ బిజినెస్ కరస్పాండెంట్ ఆఫీసర్



## బీఆర్ఎస్ ముందుజాగ్రత్త

-పీజేఆర్ కుమారుడితో నామినేషన్

## దోహా చర్చలు సఫలం

-పాక్-ఆఫ్ఘనిస్థాన్



# కొంతమంది దొరల కోసమే ధరణి తెచ్చారు

హయాంలో టీజీపీఎస్సీ ఓ పునరావాస కేంద్రంగా మారిందని, ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో లీక్ అయ్యేవని ఆరోపించారు. కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. కొందరు కావాలనే కోర్టుల్లో కేసులు వేసి నియామక ప్రక్రియను అడ్డుకుంటున్నారని, అయినప్పటికీ న్యాయపోరాటం చేసి అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. త్వరలోనే గ్రూప్-3, గ్రూప్-4 నియామకాలు కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, లైసెన్సులు పొందిన కొత్త సర్వేయర్లను సీఎం అభినందించారు. చరిత్రలో భూమి కోసమే ఎన్నో యుద్ధాలు జరిగాయని, సర్వేలో చిన్న తప్పు జరిగినా ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. సర్వేయర్లందరూ బాధ్యతాయుతంగా పనిచేసి, రైతులకు అండగా నిలవాలని ఆయన సూచించారు.

# విశాఖ సదస్సుపై కొత్త వ్యూహం

అమరావతి విశాఖపట్నం వేదికగా నవంబరు 14, 15 తేదీల్లో జరగనున్న భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) భాగస్వామ్య సదస్సును సరికొత్త పంథాలో నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సదస్సు కేవలం పెట్టుబడుల ఒప్పందాల (ఎంఓయూ)కే పరిమితం కాకుండా, రాష్ట్ర పారిశ్రామిక భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసే విధానాల రూపకల్పనపై విస్తృత మేధోమథనానికి వేదిక కావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రపంచ ప్రఖ్యాత దావోస్ సదస్సు తరహాలో ఇక్కడ కూడా పెట్టుబడిదారులు, విధానకర్తల మధ్య ఫలవంతమైన చర్చలు జరగాలని స్పష్టం చేశారు. ఆదివారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఉన్నతాధికారులు, ఈడీబీ అధికారులతో కలిసి సదస్సు నిర్వహణపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "సానుకూల పారిశ్రామిక విధానాలు ఉన్నప్పుడే వాణిజ్యం, పరిశ్రమలు పెట్టుబడులతో ముందుకు వస్తాయి. అప్పుడే రాష్ట్రంలో సంపద సృష్టి సాధ్యమవుతుంది. విశాఖ సదస్సును కేవలం పెట్టుబడులు ఆకర్షించే కార్యక్రమంగా చూడవద్దు. ఇది విజ్ఞానాన్ని పంచుకునే, భవిష్యత్ ప్రణాళికలను చర్చించుకునే ఒక మేధోమథన వేదికగా నిలవాలి" అని అన్నారు. ప్లీనరీ, బ్రేక్అవుట్ సెషన్ల ద్వారా వివిధ రంగాలపై లోతైన చర్చలు జరిగితే పరిశ్రమలకు, ప్రభుత్వానికి, అంతిమంగా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**ఏపీ టూ ఏఐ నినాదంతో ముందుకు**

రాష్ట్రంలో ఇటీవల గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో డేటా ఏఐ హబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం శుభపరిణామమని చంద్రబాబు పేర్కొన్నారు. "గూగుల్ రాకతో విశాఖ నగరం ఒక హ్యాపెనింగ్ సిటీగా మారింది. ఈ స్ఫూర్తితో రాష్ట్రాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)కి చిరునామాగా మార్చాలి. 'వన్ ఫ్యామిలీ వన్ ఏఐ' తరహాలో 'ఏపీ టూ ఏఐ' నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి" అని అధికారులకు సూచించారు. ఈ సదస్సులో ఏఐ ఫర్ గుడ్, సెమీ కండక్టర్లు, అంతరిక్ష సాంకేతికత, డ్రోన్లు, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్, స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటి భవిష్యత్ తరహా అంశాలపై ప్రధానంగా దృష్టి సారించాలని ఆదేశించారు. వీటితో పాటు లాజిస్టిక్స్ రంగంలో రహదారులు, అంతర్గత జలరవాణా, కోల్డ్ స్టోరేజీలు, అగ్రిటెక్, రేర్ ఎర్త్ మినరల్స్, సర్క్యులర్ ఎకానమీ వంటి అంశాలను కూడా చర్చనీయాంశాలుగా చేర్చాలని స్పష్టం చేశారు. సదస్సుకు దేశ, విదేశీ పారిశ్రామికవేత్తలతో పాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాలు, ప్రముఖ విద్యాసంస్థల ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ సదస్సును ఒక అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంగా ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. సదస్సులో రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులు, పెట్టుబడి అవకాశాలను వివరిస్తూ ప్రత్యేక ప్రజంటేషన్ సిద్ధం చేయాలని, 21వ శతాబ్దం భారత్‌దే అనే స్ఫూర్తిని అది ప్రతిబింబించేలా ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు. సదస్సుకు హాజరయ్యే ప్రతినిధుల కోసం హోం స్టే వసతి కల్పించే అంశాన్ని కూడా పరిశీలించాలని సూచించడం గమనార్హం.

# మావోయిస్టులతో లింకులు కట్ చేసుకోండి

వదులుకోవాలి. లేదంటే వారిని బట్టబయలు చేస్తాం. కేంద్ర దర్యాప్తు సంస్థల చర్యలు కేవలం మావోయిస్టు కేడర్‌తోనే ఆగిపోవు" అని బండి సంజయ్ తన పోస్ట్‌లో గట్టిగా హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో అవినీతి, నేరాలు, తీవ్రవాద సంబంధాలను కాపాడుతున్న శక్తులను కేంద్రం కనికరం లేకుండా అణిచివేస్తుందని ఆయన తెలిపారు. "సమస్యలో భాగమైన వారు ఎంత పెద్దవారైనా సరే.. పక్కకు తప్పుకోండి. దేశ అంతర్గత భద్రత విషయంలో తప్పు వైపు నిలబడితే ఎంతటి ఉన్నత నాయకులైనా పతనం కాక తప్పదు" అని స్పష్టం చేశారు. ఇటీవల మహారాష్ట్రలో లొంగిపోయిన సీనియర్ మావోయిస్టు నేత, పొలిట్‌బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బండి సంజయ్ ఈ హెచ్చరిక చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రూ.6 కోట్ల రివార్డు ఉన్న భూపతి, మరో 60 మంది కేడర్‌తో కలిసి అక్టోబర్ 15న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయారు. తెలంగాణలోని కొందరు రాజకీయ నాయకుల రహస్య అండతో మావోయిస్టు పార్టీలోని ఒక వర్గం పనిచేస్తోందని భూపతి పోలీసులకు వెల్లడించినట్లు సమాచారం. అంతర్గత కలహాల వల్లే మావోయిస్టు పార్టీ విచ్ఛిన్నమవుతోందని, గిరిజనులు, పేదల కోసం పనిచేయాలన్న ప్రాథమిక సిద్ధాంతం నుంచి పార్టీ పక్కకు జరిగిందని కూడా ఆయన పేర్కొన్నారు. నక్సలిజం పతనమవుతోందని బండి సంజయ్ గతంలోనే వ్యాఖ్యానించారు. 2024 జనవరి నుంచి ఇప్పటివరకు 2,100 మంది మావోయిస్టులు లొంగిపోయారని, 1,785 మందిని అరెస్టు చేశామని, 477 మందిని మట్టుబెట్టామని ఆయన తెలిపారు. 2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించడమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

# ఏపీకి పెట్టుబడులు ఆకర్షించడమే ప్రధాన లక్ష్యం

అమరావతి ఆస్ట్రేలియా - ఇండియా సీఈవో ఫోరం డైరెక్టర్ జోడి మెక్ కే తో ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సిడ్నీలో సమావేశమయ్యారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ కీలకమైన పెట్టుబడులకు గమ్యస్థానంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ను ఆస్ట్రేలియా-ఇండియా సీఈవో ఫోరం స్టేట్ ఎంగేజ్ మెంట్ ఎజెండాలో చేర్చాలని కోరారు. ఏపీఈడీబీ, సీఐఐ, బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా సంయుక్తంగా నిర్వహించే ఆస్ట్రేలియా-ఏపీ సీఈవో రౌండ్ టేబుల్ సమావేశానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ లోని ప్రధాన ప్రాజెక్టుల్లో (ఎనర్జీ, ఓడరేవులు, లాజిస్టిక్స్, డిజిటల్ రంగాల్లో) భాగస్వామ్యం వహించేలా ప్రముఖ ఆస్ట్రేలియన్ సీఈవోలకు ఏపీ ప్రత్యేకతలను తెలియజేయాలని అన్నారు. తదుపరి సీఈవోల ఫోరం సెషన్లో ఏపీ భాగస్వామ్యాన్ని అనుమతించాలని, ఆ సెషన్ లో ప్రాధాన్యత రంగాలు, పెట్టుబడికి సిద్ధంగా ఉన్న ప్రాజెక్టులను ప్రదర్శిస్తామని చెప్పారు. ఫోరం వాణిజ్య, పెట్టుబడుల ఎజెండాలో "ఇన్వెస్టింగ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ %-% గేట్ వే ఈస్ట్ కోస్ట్ ఆఫ్ ఇండియా" అనే అంశంపై ఉమ్మడి నివేదికలకు అవకాశం కల్పించాలన్నారు.ఏపీలోని కృష్ణపట్నం, విశాఖపట్నం, అనంతపురం ఇండస్ట్రియల్ క్లస్టర్లలో ఆస్ట్రేలియన్ కంపెనీలు భాగస్వామ్యం వహించేలా సహకారం అందించాలని కోరారు. నవంబర్ 14,15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే పార్టనర్ షిప్ సమ్మిట్ 2025కు ఫోరం నాయకత్వ బృందంతో కలసి హాజరుకావాలని మంత్రి లోకేష్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా మెక్ కే మాట్లాడుతూ ఆస్ట్రేలియా, భారత్ దేశాల మధ్య ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయడానికి 2012లో ఇరుదేశాల ప్రధానమంత్రుల నేతృత్వంలో ఫోరంను ప్రారంభించినట్లు చెప్పారు. ఇరుదేశాలకు చెందిన అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తలు ఇందులో భాగస్వాములుగా ఉన్నట్లు తెలిపారు. ఇరుదేశాల నడుమ వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, నైపుణ్యం, వలసలపై దృష్టిసారిస్తున్నామని అన్నారు. రెండు దేశాల మధ్య %వి%48.4 బిలియన్ల వాణిజ్య భాగస్వామ్యానికి మద్దతు ఇవ్వడంతోపాటు ద్వైపాక్షిక సహకారాన్ని పెంచడానికి విధానపరమైన మద్దతును అందిస్తున్నామని చెప్పారు. విధానపరమైన సహకారాన్ని సులభతరం చేసేందుకు సీఐఐతో కలసి పనిచేస్తున్నట్లు తెలిపారు.

# మల్లోజుల, ఆశన్న విప్లవ ద్రోహులు

హైదరాబాద్ గత కొన్ని రోజులుగా కీలక మావోయిస్టు నేతలు లొంగిపోతున్నారు. ఇటీవల కీలక నేతలైన మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ సోను, తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేశ్‌లు పోలీసులు ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో లొంగుబాట్లపై మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సంచలన లేఖ విడుదల చేసింది. అందులో మల్లోజుల, ఆశన్నను విప్లవ ద్రోహులుగా అభివర్ణించింది. శత్రువులు ఎదుట లొంగిపోయిన వారిద్దరికి తగిన శిక్ష ప్రజలే విధిస్తారని సంచలన వ్యాఖ్యలు చేసింది.

**విప్లవ ద్రోహులు..**

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) అధికార ప్రతినిధి అభయ్ పేరుతో నాలుగు పేజీల లేఖ విడుదల చేసింది. కేంద్ర కమిటీతో చర్చించకుండానే మల్లోజుల, ఆశన్న వారి అనుచరులతో కలిసి లొంగిపోయారని లేఖలో పేర్కొంది. వారిని విప్లవ ద్రోహులుగా, పార్టీ విచ్ఛిన్నకారులుగా, విప్లవ ప్రతిఘాతకులుగా అభివర్ణించింది. శత్రువులకు లొంగిపోయిన మల్లోజుల, ఆశన్న బృందాలను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు వెల్లడించింది. కాగా 2 రోజుల్లో 258 మంది లొంగిపోయారని అమిత్ షా ట్వీట్ చేసిన నేపథ్యంలో ఈ లేఖ కలకలం సృష్టిస్తోంది.

**మల్లోజుల మారలేదు..**

"2011 చివరి నుంచి విప్లవోద్యమం గడ్డ స్థితిని ఎదుర్కొంటూ వస్తోంది. 2018లో మవోయిస్టు పార్టీ ఒకసారి తాత్కాలిక వెనుకంజ వేసింది. అప్పటి నుంచి మల్లోజుల బలహీనతలు బయటపడ్డాయి. 2020 కేంద్ర కమిటీ సమావేశంలో మల్లోజుల దండకారణ్య విప్లవాచరణలోని కొన్ని లోపాలపై సొంత విశ్లేషణలతో నిర్ధరించి ఒక పత్రాన్ని ప్రవేశపెట్టాడు. దాన్ని కేంద్ర కమిటీ తిరస్కరించింది. ఆ తర్వాత ఎప్పటికప్పుడూ జరిగిన కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో ఆయన తప్పుడు రాజకీయ భావనలను పార్టీ విమర్శించింది. అనంతరం ఆయన్ను పార్టీ సరిదిద్దడానికి కృషి చేసింది. 2011లో జరిగిన దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ ప్లీనం మల్లోజుల వ్యక్తివాదాన్ని, అహంభావాన్ని, తీవ్రమైన పెద్దతండారీ తనాన్ని విమర్శించి వాటిని సరిదిద్దుకోవాలని కోరింది.

అయితే, 2025 మే నెలలో జరిగిన ఆపరేషన్ కగార్ దాడిలో మా పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బసవరాజు అమరత్వం తర్వాత మల్లోజులలో దీర్ఘకాలంగా ఉన్న సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ బలహీనతలు గుణాత్మక మార్పును సంతరించుకుని శత్రువు ముందు మోకరిల్లేలా చేశాయి" అని అభయ్ లేఖలో పేర్కొన్నారు.

**వారిని తన్ని తరిమేయండి..**

"విప్లవానికి ద్రోహులుగా మారిన మల్లోజుల, ఆశన్నల ముఠా సరైన మార్గంలో విప్లవ ఉద్యమాన్ని పునర్మిస్తామనడం బూటకం. వాళ్లు కేంద్ర, రాష్ట్ర ఇంటలిజెన్స్ ఏజెన్సీల నియంత్రణలో ఉంటూ చేసే ప్రజా పోరాటాలు, నిర్మించే విప్లవ ఉద్యమం ప్రభుత్వ ప్రాయోజిత ప్రజా పోరాటాలుగా, విప్లవ ఉద్యమంగానే ఉంటాయి.

అందుకే ఈ విప్లవ ద్రోహులు ప్రజాపోరాటాల పేరుతో ప్రజల వద్దకు వస్తే వారిని తన్నితరమాల్సిందిగా పిలుపునిస్తున్నాం. కరార్ యుద్ధంతో ప్రాణభీతి ఉన్నవారు ఎవరైనా లొంగిపోతే లొంగిపోవచ్చు కానీ పార్టీకి, విప్లవ ప్రజలను చెందిన ఆయుధాలను శత్రువుకు అప్పగించకూడదని కోరుతున్నాం. అది విప్లవ ద్రోహమే కాకుండా విప్లవ ప్రతిఘాతకత అవుతుంది. విప్లవ ప్రతిఘాతకులను విప్లవ ప్రజలు శిక్షించక తప్పదు" అని లేఖలో అభయ్ హెచ్చరించారు.

## 21 ఏళ్లకే ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించాలి

హైదరాబాద్ ముఖ్యమంత్రి రేవంత్ అనూహ్య ప్రతిపాదన చేసారు. ఎంపీ, ఎమ్మెల్యేగా పోటీ చేసే వయసును 21 ఏళ్లకు తగ్గించేలా రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు. ప్రస్తుతం 21 ఏళ్లకే ఐఏఎస్, ఐపీఎస్‌లు తయారై దేశాన్ని నడిపిస్తున్నారని చెప్పిన రేవంత్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి 21 ఏళ్లకు పోటీ చేసే విధంగా సవరణ అవసరమని అభిప్రాయ పడ్డారు. ఓటు హక్కు 18 ఏళ్లుగా మారినప్పుడు పోటీ వయసు 21కి చేయటం అవసరమని రేవంత్ చెప్పుకొచ్చారు. ఈ మేరకు అసెంబ్లీలో తీర్మానం చేస్తామని వెల్లడించారు.సీఎం రేవంత్ ఎన్నికల్లో పోటీ చేసే వయసు తగ్గింపు పైన కీలక ప్రతిపాదన తెర మీదకు తెచ్చారు. ప్రస్తుతం ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేయాలంటే అర్హత వయసు 25 ఏళ్లుగా ఉందని, ప్రస్తుతం 21 ఏళ్లకే ఐఏఎస్, ఐపీఎస్‌లు తయారై దేశాన్ని నడిపిస్తున్నారని సీఎం రేవంత్‌అన్నారు. వీరు 21 ఏళ్లకే కీలక స్థానాల్లో ఉన్న సమయంలో 21 ఏళ్లకే ఎమ్మెల్యేగా ఎందుకు పోటీ చేయకూడదని ప్రశ్నించారు. రాజీవ్‌గాంధీ హయాంలో ఓటుహక్కును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించారని గుర్తు చేశారు. ఓటుహక్కు 21 ఏళ్లు ఉన్నప్పుడు ఎన్నికల్లో పోటీకి 25 ఏళ్లుగా ఉందని, ఓటుహక్కు 18 ఏళ్లుగా మారినప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి 21 ఏళ్లకు పోటీ చేసే విధంగా రాజ్యాంగ సవరణ చేయాలని రేవంత్రెడ్డి అన్నారు.సీఎం రేవంత్ రాజీవ్‌గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ సభలో ఈ వ్యాఖ్యలు చేసారు. ఎమ్మెల్యేగా 21 ఏళ్లకే పోటీ చేసేలా అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం ఆమోదింపజేస్తామని సీఎం రేవంత్వెల్లడించారు. సీడబ్ల్యూసీ సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీలోనూ సవరణ అమలు చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలోనూ మార్పులకు కృషిచేయాలని సల్మాన్ ఖుర్షీద్ కోరుతున్నట్లు తెలిపారు. దేశాన్ని నడిపేందుకు యువకులకు అవకాశం ఇవ్వాలని, 21 ఏళ్లకు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ కోసం సల్మాన్ ఖుర్షీద్ బాధ్యత తీసుకోవాలని కోరారు. రాజీవ్‌గాంధీ హయాంలో ఓటుహక్కును 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించారు. అదే విధంగా ఎమ్మెల్యేల అర్హత వయసు 21 ఏళ్లకు కుదించాలని రేవంత్ కోరారు. సల్మాన్ ఖుర్షీద్‌కు రాజీవ్‌గాంధీ సద్భావన అవార్డును సీఎం రేవంత్‌రెడ్డి ప్రధానం చేసారు.

## రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది

వేశామని తెలిపారు. హైదరాబాద్‌లో చెత్త తీసేటోళ్లు లేరని, రోడ్ల మీద గుంతలు పూడ్చడం లేదని, కొత్తగా వాటర్ బిల్లులు వస్తున్నాయని, కరెంట్ సక్కగా ఉండటం లేదని ఆరోపించారు. రెండేళ్లలో ఏం చేయలేని వ్యక్తి, ఇంకా రెండేళ్లలో ఏం చేస్తారని ప్రశ్నించారు. రాజేందర్ నగర్ ఎమ్మెల్యే కూడా డెవలప్‌మెంట్ పేరుతో అధికార పార్టీలోకి పోయిందని ఆయన ఎవరి డెవలప్‌మెంట్ కోసం పోయాడని ప్రశ్నించారు. అన్ని విషయాలు బయటకు వస్తాయని అన్నారు. మరో రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు ఎవరెవరి సంగతి చూడాలో వాళ్ళ సంగతి చూస్తామని, ఎవరెవరి బెండు తీయాలో తీస్తామని హెచ్చరించారు. ఇదివరకు మాదిరిగా ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం మొత్తం కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటుందని అన్నారు. ప్రజల కోరిక తప్పకుండా తీరుతుందని చెప్పారు. దోఖా చేసిన కాంగ్రెస్‌ను దెబ్బకొట్టే మంచి మోఖా జూబ్లీహిల్స్ ప్రజలకు దొరికిందని అన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల ప్రజలకు కూడా తప్పకుండా అవకాశం వస్తుందని చెప్పుకొచ్చారు.

కాంగ్రెస్ - బీజేపీ రెండు జాతీయ పార్టీలు తెలంగాణ బీసీలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత రాజేంద్ర నగర్ నియోజకవర్గాన్ని దెబ్బగొట్టారని బీఆర్ఎస్ హయాంలో ఎయిర్‌పోర్టు మెట్రోకు టెండర్లు పూర్తి చేస్తే రేవంత్‌రెడ్డి వచ్చాక రద్దు చేశారని ఆరోపించారు. తనకు భూములు ఉన్నాయనే అనుమానంతో రేవంత్ రెడ్డి ఇలా చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆక్రమణల పేరుతో పేదల ఇళ్లు కూలగొడుతుందని కేటీఆర్ ఆరోపించారు. హైడ్రా అనేది పేదోళ్ల ఇండ్లు కూలగొట్టి ఫోజులు కొడుతుందని విమర్శించారు. అదే పెద్దోళ్లను భయపెట్టి పైసలు వసూళ్లు చేసి వదిలేస్తుందని ఆరోపించారు. ఇప్పటివరకు ఒక్క పెద్ద వ్యక్తి ఇల్లు అయినా కూలగొట్టారా అని ప్రశ్నించారు. మూసీకి అడ్డంగా నిర్మాణాలు చేపడుతున్నవారిని ఎవరూ పట్టించుకోవట్లేదని ఆరోపించారు. ఈ దిక్కుమాలిన ఆలోచనలు, విధానాలతోనే తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని ఆరోపణలు చేశారు.

## బీఆర్ఎస్ ముందుజాగ్రత్త

హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక రాజకీయం రోజురోజుకు వేడెక్కుతోంది. ప్రధాన పార్టీలు ఈ ఎన్నికను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో వ్యూహ ప్రతివ్యూహాలతో ముందుకు సాగుతున్నాయి. ఈ క్రమంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అనుసరిస్తున్న వ్యూహం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. ఎలాంటి రిస్క్ తీసుకోకుండా, బీఆర్ఎస్ ఒకే స్థానానికి ఇద్దరితో నామినేషన్లు దాఖలు చేయించింది. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీత పేరును పార్టీ ఇప్పటికే ఖరారు చేసింది. ఆమె పార్టీ తరఫున మూడు సెట్ల నామినేషన్లను కూడా దాఖలు చేశారు. అయితే, ఊహించని పరిణామాలు ఎదురైతే పార్టీకి నష్టం జరగకూడదన్న ఉద్దేశంతో బీఆర్ఎస్ అధిష్ఠానం ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా దివంగత నేత పీజేఆర్ కుమారుడు, మాజీ ఎమ్మెల్యే పి. విష్ణువర్ధన్‌రెడ్డితో కూడా పార్టీ తరఫున నామినేషన్ వేయించింది. సాంకేతిక కారణాలతో లేదా ఇతర అభ్యంతరాల వల్ల సునీత నామినేషన్ తిరస్కరణకు గురైతే, పార్టీ తరఫున అభ్యర్థి లేకుండా పోయే ప్రమాదాన్ని నివారించేందుకే ఈ ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, అధికార కాంగ్రెస్ పార్టీ కూడా ఈ ఉప ఎన్నికను ఏమాత్రం తేలిగ్గా తీసుకోవడం లేదు. ప్రచారాన్ని హోరెత్తించేందుకు 40 మందితో కూడిన స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో పలువురు మంత్రులు, సీనియర్ నేతలు, ఎమ్మెల్యేలకు చోటు కల్పించింది. ఇటీవల పార్టీలో చేరిన ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు కూడా ఈ ప్రచార బృందంలో స్థానం కల్పించడం గమనార్హం. మొత్తం మీద, ప్రధాన పార్టీలన్నీ జూబ్లీహిల్స్ స్థానాన్ని దక్కించుకునేందుకు సర్వశక్తులూ ఒడ్డుతుండటంతో ఉప ఎన్నికల వాతావరణం మరింత రసవత్తరంగా మారింది.

## ప్రతి రాష్ట్రంలోనూ బీఎస్పీ ఒంటరిగానే పోటీ

ఈవీఎంలపై తన అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. "ఈవీఎంలు తొలగించండి, దేశాన్ని రక్షించండి" అనే నినాదాన్ని ఆమె గట్టిగా వినిపించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో (ముఖ్యంగా కేరళలో) మాయావతి ఒంటరిగానే పోటీ చేస్తారని కేరళ నుంచి వచ్చిన నాయకులు మీడియాకు తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నాయకులతో సంభాషిస్తూ, తమ రాష్ట్రాల్లో ఎన్నికలకు సన్నద్ధం కావాలని మాయావతి దిశానిర్దేశం చేశారు. ఈ నిర్ణయం రాబోయే బీహార్ ఎన్నికలతో పాటు ఇతర రాష్ట్రాల ఎన్నికలలో రాజకీయాలపై ప్రభావం చూపనుంది.

## దోహా చర్చలు సఫలం

దోహా సరిహద్దుల్లో వారం రోజులుగా తీవ్ర ఉద్రిక్తతలు ఎదుర్కొంటున్న పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ దేశాలు ఎట్టకేలకు శాంతి బాట పట్టాయి. ఇరు దేశాల మధ్య తక్షణ కాల్పుల విరమణకు ఒప్పందం కుదిరినట్లు ఖతార్ విదేశాంగ శాఖ ఈ తెల్లవారుజామున ప్రకటించింది. ఈ ఒప్పందం ద్వారా డజన్ల కొద్దీ మరణాలకు, వందలాది మంది గాయపడటానికి కారణమైన సరిహద్దు ఘర్షణలకు తాత్కాలికంగా తెరపడినట్లయింది. ఖతార్ రాజధాని దోహాలో టర్కీ సహకారంతో జరిగిన ఈ చర్చల్లో ఇరు దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆఫ్ఘనిస్థాన్ తరఫున రక్షణ మంత్రి ముల్లా మహమ్మద్ యాఖూబ్, పాకిస్థాన్ తరఫున రక్షణ మంత్రి ఖవాజా ముహమ్మద్ ఆసిఫ్ ఈ చర్చలకు నాయకత్వం వహించారు. ఈ ఒప్పందం సక్రమంగా అమలయ్యేలా చూసేందుకు రాబోయే రోజుల్లో మరిన్ని సమావేశాలు నిర్వహించనున్నట్లు ఖతార్ తెలిపింది. 2021లో ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లు అధికారం చేపట్టిన తర్వాత ఇరు దేశాల మధ్య ఇంతటి తీవ్రస్థాయిలో ఘర్షణలు జరగడం ఇదే మొదటిసారి. ఆఫ్ఘనిస్థాన్ భూభాగం నుంచి తమ దేశంపై ఉగ్రవాద దాడులు జరుగుతున్నాయని, వాటిని తక్షణమే అరికట్టాలని పాకిస్థాన్ డిమాండ్ చేయడంతో ఈ ఘర్షణలు మొదలయ్యాయి. అయితే, ఈ ఆరోపణలను తాలిబన్ ప్రభుత్వం ఖండించింది. పాకిస్థానే తమ దేశంలో అస్థిరత సృష్టించేందుకు ఐఎస్ సంబంధిత గ్రూపులకు మద్దతిస్తోందని ఎదురుదాడి చేసింది. సుమారు 2,600 కిలోమీటర్ల పొడవైన సరిహద్దులో శాంతిని నెలకొల్పేందుకు దోహాలో కుదిరిన ఈ ఒప్పందం కీలకమైన ముందడుగుగా విశ్లేషకులు భావిస్తున్నారు.

సత్యమేవ జయతే


## ఏఐసీసీ అబ్జర్వర్ సూరజ్ సింగ్ ఠాకూర్ తో భేటీ..



వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి... సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. ఏఐసీసీ అబ్జర్వర్ సూరజ్ సింగ్ ఠాకూర్ వికారాబాద్ జిల్లా పర్యటన ముగింపు సందర్భంగా వారితో ప్రత్యేక భేటీ అయిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డి .. ఈ సందర్భంగా వారికి శ్రీ అనంత పద్మనాభ స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు మునుపెన్నడూ లేని విధంగా డిసిసి అధ్యక్ష పదవి కోసం కార్యకర్తల మరియు ప్రజల అభిప్రాయాల సేకరణ చేసి ప్రజల్లో ఉండే నాయకుడికి కార్యకర్తల పట్ల పార్టీ పట్ల నిబద్ధతగల నాయకుడికి అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో వారితోపాటు యువ నాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్, విజయ్ కుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## తాండూర్‌లో అండర్-14,17 జిల్లా స్థాయి చెస్ ఎంపిక పోటీలు



సత్యమేవ జయతే - మంచిర్యాల మంచిర్యాల : మంచిర్యాల జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో అండర్-14,17 చెస్ బాలురు, బాలికల జిల్లాస్థాయి ఎంపిక పోటీలు ఆదివారం తాండూర్ మండల కేంద్రంలోని విద్యాభారతి హైస్కూల్‌లో నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు, గురుకులాల పాఠశాలలకు చెందిన 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

ఈ పోటీల్లో ఎంపికైన క్రీడా కారులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ జోనల్ టోర్నమెంట్‌లో పాల్గొంటారని క్రీడా సమాఖ్య ప్రతినిధి, ఎస్జీఎఫ్ సెక్రటరీ ఎండీ యాకూబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోటీల కన్వీనర్, పాఠశాల కరస్పాండెంట్ సురభి శరత్ కుమార్, పాఠశాల అకాడమీ డైరెక్టర్ సౌమ్య, ప్రినిపాల్ సరోజిని, పోటీల చెస్ ఆర్బిటర్స్ సమ్మయ్య, ఆకాష్, కార్తీక్, క్రీడల అబ్జర్వర్ పాశం శ్రీనివాస్, నిర్వాహక కార్యదర్శులు బాలకృష్ణ, రాజు, తారకేశ్వరి, వ్యాయామ ఉపాధ్యాయులు రాజమహమ్మద్, వహీదాబేగం, విశాల, వామన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌కౌంటర్ పుకారును ఖండించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్




సత్యమేవ జయతే - నిజామాబాద్ నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లాలో ఇటీవల చోటుచేసుకున్న కానిస్టేబుల్ హత్య కేసు రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ప్రధాన నిందితుడిగా గుర్తించిన రియాజ్‌పై ఈ రోజు ఉదయం ఎన్‌కౌంటర్ జరిగిందన్న వార్తలు సామాజిక మాధ్యమాల్లో వేగంగా వైరల్ అయ్యాయి. అయితే, ఈ ప్రచారాన్ని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ సాయి చైతన్య ఖండించారు.ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, నిందితుడు రియాజ్‌పై ఎలాంటి ఎన్‌కౌంటర్ జరగలేదని స్పష్టం చేశారు. ఈ రోజు ఉదయం రియాజ్ మరో వ్యక్తిపై కత్తితో దాడి చేశాడని తెలిపారు. బాధితుడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ ఘటనకు సంబంధించిన విచారణ కొనసాగుతోందని, పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారని వివరించారు.సోషల్ మీడియా ద్వారా వస్తున్న తప్పుడు సమాచారం, పుకార్లను ప్రజలు నమ్మకూడదని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఎవరైనా నిర్ధారణ లేని వార్తలను ప్రచారం చేస్తే, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసులు కేసును అత్యంత పారదర్శకంగా విచారిస్తున్నారని, ప్రజలు సహకరించాలని కోరారు.ఇదిలా ఉండగా, నిజామాబాద్ నగరంలో ఉద్రిక్తత రాకుండా అదనపు పోలీసు బలగాలను మోహరించారు. ముఖ్యమైన ప్రాంతాల్లో నిఘా పెంచి, భద్రతా చర్యలు కట్టుదిట్టం చేశారు. పోలీసుల పట్ల ప్రజల విశ్వాసం దెబ్బతినకుండా నిజమైన సమాచారమే అందించాలని అధికారులు పిలుపునిచ్చారు.ఈ కేసు పై మరిన్ని వివరాలు దర్యాప్తు పూర్తి అయిన తర్వాత వెల్లడిస్తామని కమిషనర్ సాయి చైతన్య తెలిపారు.

### గ్రామ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు.

### టేక్మాల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ నాయికోటి సుప్రజా భాస్కర్,



సత్యమేవ జయతే టేక్మాల్ అక్టోబర్ 19:గ్రామ ప్రజలకు యువజన సంఘాల నాయకులకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు టేక్మాల్ మేజర్ గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ నాయి కోటి సుప్రజ భాస్కర్, దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, చీకటిని పారదోలే వెలుగుల పండుగ దీపావళి, ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.ఈ పర్వదినాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, పిల్లలు పటాకులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. లక్ష్మీదేవి అనుగ్రహంతో అందరికీ శుభం చేకూరాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలన్నారు.

# రైలు ఇంజన్లో అంతరాయం..!

**%-% తాండూరులో ఆగిపోయిన వాడి ప్యాసింజర్**

**%-% రెండు గంటల పాటు ప్రయాణికుల ఇబ్బందులు**

**%-% అధికారులు సమస్యను ఎలా పరిష్కరించారంటే..?**



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..తాండూరు, : ప్యాసింజర్ రైలు ఇంజన్ లో అంతరాయం ఏర్పడడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఈ సంఘటన ఆదివారం తాండూరు రైల్వే స్టేషన్ లో చోటు చేసుకుంది.సికింద్రాబాద్ నుంచి వాడి మధ్యన ప్యాసింజర్ రైలు రైల్వే ప్రయాణికులకు రవాణా సర్వీసులు అందిస్తోంది. ఎంతో మంది ప్రయాణికులు రాను, పోను ప్రయాణాలు సాగిస్తుంటారు. వాడి నుంచి వచ్చే ఈ ప్యాసింజర్ ప్రతిరోజూ సాయంత్రం 4 గంటలకు తాండూరు రైల్వే స్టేషన్ చేరుకుంటుంది. రోజూ మాదిరిగినే ఆదివారం కూడా సాయంత్రం 4గంటలకు వాడి ప్యాసింజర్ తాండూరు రైల్వే స్టేషన్ చేరుకుంది. నిమిషం తరువాత రైలు ప్రారంభం కాలేదు. వెంటనే లోకో మాస్టర్ పరిశీలించగా ఇంజన్ లో అంతరాయం ఏర్పడినట్లు గుర్తించారు..

మరమ్మత్తులు చేసేందుకు యత్నించినా ఫలితం లేకుండా పోయింది. హైదరాబాద్ నుంచి లోకో మెకానిక్ ను రప్పించి మరమ్మత్తులు చేసేందుకు యత్నించినా ప్రయత్నాలు ఫలించలేదు. రైలు ఇంజన్ లో అంతరాయం ఏర్పడడం వల్ల ప్యాసింజర్ రైలు సుమారు రెండు గంటల పాటు రైల్వే స్టేషన్ లోని 1వ ఫ్లాట్ ఫారంపైనే ఉండిపోయింది. రైలులోని ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. రైల్వే ఉన్నతాధికారులకు సమాచారం అందించి రైలును తిరిగి పంపించేందుకు ఏర్పాట్లు చేశారు. గూడ్స్ రైలుకు ఉన్న ఇంజన్ ను ప్యాసింజర్ రైలుకు అటాచ్ చేశారు. ప్యాసింజర్ రైలు, ఇంజన్ ను గూడ్స్ రైలు ఇంజన్ సాయంతో సికింద్రాబాద్ కు పంపించారు. దీంతో ప్రయాణికులు ఊరట చెందారు.

# 24న యాదవులకు రాజకీయ శిక్షణ..

**. ఉమ్మడి కరీంనగర్ జిల్లా యాదవ సంఘాల కన్వీనర్ సొగాని కొమురయ్య యాదవ్**

**- ఆదివారం మద్యం, మాంసం ముట్టొద్దని తీర్మాణం**



సత్యమేవ జయతే - పెద్దపల్లి పెద్దపల్లి : సామాజిక, రాజకీయ చైతన్యం కల్పించేందుకు సమగ్ర ప్రణాళికతో ఈ నెల 24న యాదవులకు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా యాదవ సంఘాల కన్వీనర్ సొగాని కొమురయ్య యాదవ్ వెల్లడించారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఆదివారం అఖిల భారత యాదవ మహా సభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మేకల మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక సంఖ్యలో యాదవులను పోటీలో నిలిపి గెలిపించుకుంటామని పేర్కొన్నారు. యాదవ సమాజం రాజకీయంలో కాస్తా వెనుకబడి ఉందని, రాజకీయాలను శాసించే దిశగా యాదవ సమాజం ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. యాదవులకు సమాజంలో మంచి పేరున్నప్పటికీ రాజకీయ మెలుకవలు, ఎత్తులు తెలియక రాణించటం లేదన్నారు. రాజకీయంలో రాణించాలనే యాదవ ఔత్సాహికులకు ఎన్నికల్లో గెలువటం ఎలా? అనే విషయమై మోటివేటర్సుతో శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామని తెలిపారు.

కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం ఖాదర్ గూడెంలోని అరబింద పామ్‌హౌజ్‌లో ఈనెల 24న ఉదయం 10నుండి సాయంత్రం 4గంటల వరకు ఒక రోజు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల్లో పోటీపడాలనుకుంటున్న యాదవ నాయకులు అధిక సంఖ్యలో శిక్షణ తరగతుల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని యాదవులంతా ఎకమై ఎక్కడ యాదవ బిడ్డ పోటి చేసిన గెలిపించుకోవాలని కోరారు. అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కమిటీ సభ్యులం ఆదివారం మద్యం, మాంసం ముట్టమని తీర్మాణం చేసుకున్నామని, అలాగే ప్రతీ యాదవ బిడ్డ ఆదివారం మద్యం సేవించవద్దని, మాంసం తినోద్దని విజ్ఞప్తి చేశారు.

అనంతరం రాజకీయ శిక్షణ శిబిరం కర పత్రాన్ని విడుదల చేశారు. సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేన రాజేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతియాదవ్, దుండు రాజయ్యయాదవ్, తమ్మడబోయిన ఓదెలు, కుమార్ యాదవ్, నాగారపు సత్యనారాయణ, చిలారపు పర్వతాలు, మేకల రాజేందర్, అట్ల సాగర్, రాజం మహంతకృష్ణ, పోసాని శ్రీనివాస్ యాదవ్, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, బత్తిని లక్ష్మన్, గొడుగు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పంటలకు మద్దతు ధర కల్పించాలి

సత్యమేవ జయతే - ఖమ్మం

ఖమ్మం : రైతులకు మద్దతు ధర అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. సీపీఐ(ఎం), తెలంగాణ రైతు సంఘం బృందాలు ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం మాణిక్యారం, ఎర్రబోడు గ్రామాల్లో పంటలను పరిశీలించాయి. అధిక వర్షాలతో పత్తి పంట ఎదుగుదల లేక, గిట్టబారి పోవటం, పత్తికాయ నల్లబడటంను వారు పరిశీలించారు. వరి పోలాలు చీడపీడలతో తాలు అధికంగా కనిపిస్తుందని రైతులు సీపీఐ(ఎం) నేతలకు వివరించారు. అధిక వర్షాలతో పెసర పంట చేతికి రాకుండా పోయిందనిరైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్బంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ వాతావరణ పరిస్థితి సరిగా లేక పంటలు రక్షించుకోవటానికి రైతులు అవస్థలు పడ్డారన్నారు. యూరియా కొరతతో రైతుకు పంట పెట్టుబడి విపరీతంగా పెరిగిందన్నారు. రైతుకు గిట్టుబాటు కావాలంటే పత్తి కొనుగోలు సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కారేపల్లిలో వెంటనే సీసీఐ కేంద్రాన్ని తెరిచి మద్దతు ధర రూ.7710తో కొనుగోళ్లు ప్రారంభించాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, మండల కమిటీ సభ్యులు పోతర్ల నాగేశ్వరరావు, నాయకులు కరపటి సీతారాములు, కుర్సం శ్రీను, బొజెడ్ల గోవిందరావు, వల్లపు లింగయ్య, కరపటి లక్ష్మయ్య, పాయం ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.




# అథ్లెటిక్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా పుల్యాల కిషన్



సత్యమేవ జయతే - హనుమకొండ

హనుమకొండ : వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సీఐ పుల్యాల కిషన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం హనుమకొండలో తెలంగాణ అథ్లెటిక్స్అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి అధ్యక్షతన ఎన్నికలు, జనరల్ బాడీసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా అథ్లెటిక్స్అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.చీఫ్ పాటర్‌గా గట్టు మహేష్‌బాబు, చైర్మన్‌గా షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్‌యాదవ్, అధ్యక్షుడిగా సీఐ పుల్యాల కిషన్, వైస్ ప్రెసిడెంట్స్‌గా పి.అశోక్, ఎన్.రాఘవేందర్‌రెడ్డి, సెక్రటరీగా రెండోసారి యు.యుగేందర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా బి.కృష్ణమూర్తి, పి.మహేందర్, ఈ.లక్ష్మణ్, ఎం.నరేష్, ట్రెజరర్‌గా వి.నిషాంత్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా జే.శ్రీశైలం, ఎన్.రాజు, ఎల్.సున్నిత్‌కుమార్, కె.నరేష్, జే.సురేష్, జే.శ్రీనాథ్, కోకిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రిటర్నింగ్ ఆఫీసర్ జే.సత్యపాల్‌రావు వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని తెలంగాణ అథ్లెటిక్స్అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, రాష్ట్ర సభ్యుడు పగిడిపాటి వెంకటేశ్వర్‌రెడ్డి, కోచ్‌లు శ్రీమన్, నాగరాజు ఘనంగా సన్మానించి అభినందించారు

## కొలువుల పండుగ - రెవెన్యూ సర్వేయర్లకు నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి...



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా :హైదరాబాద్ మాదాపూర్ లోని శిల్పకళా వేదికలో జరిగిన కొలువుల పండుగ - రెవెన్యూ సర్వేయర్ల పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు సహచర ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే %డ% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి "ధరణి వ్యవస్థను రద్దు చేసి భూభారతిని తీసుకువచ్చాం.ఇప్పటి నుండి ఎవరైతే భూమి రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారో, వారికి తక్షణమే సర్వే నిర్వహించి సర్వే రికార్డులతో సహ అందించడం జరుగుతుంది," అన్నారు.

## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు, మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




సత్యమేవ జయతే :మెదక్ప్రజల జీవితాల్లో దీపావళి పండగ కోటికాంతులు నింపాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకాంక్షించారు. చీకటి నుంచి వెలుగులోకి... చెడుపైన మంచి... దుష్టశక్తులపైన దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. మెదక్ జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ పండగను ఆనందోత్సాహాలతో కుటుంబసభ్యుల మధ్య జరుపుకోవాలని కోరారు. పండగ సందర్భంగా బాణాసంచా కాల్చే సమయంలో అవసరమైన జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి పండగను ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఆనందంగా జరుపుకోవాలన్నారు. జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు కలిగి ప్రతి ఇంటా కోటి ఆనంద దీపాలు వెలగాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకాంక్షించారు.

## భూమి సర్వేయర్ నియామక పత్రాన్ని సీఎం చేతుల మీదుగా అందుకున్న అన్నదమ్ములు



సత్యమేవ జయతే : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూమి సర్వేయర్ అభ్యర్థులను హైదరాబాద్లోని శిల్పకళా వేదికలో అట్టహాసంగా కార్యక్రమం నిర్వహించారు. గత కొన్ని నెల నుంచి శిక్షణ పొంది ,పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు సీఎం చేతులమీదుగా నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. కొందుర్గు మండల కేంద్రానికి చెందిన అన్నదమ్ములు జి మహేందర్, జి శ్రీకాంత్ గార్లు భూమి సర్వే పరీక్షలో ఒకేసారి ఉత్తీర్ణులై సీఎం చేతుల మీదుగా లైసెన్స్ నియామక పత్రాన్ని అందుకున్నారు. కొందుర్గు మండలంలోని గడి మల్లాపూర్ గ్రామానికి చెందిన ముక్కగల్ల శృతి భూమి సర్వే పరీక్షలో ఉత్తీర్ణులు అయ్యారు. కొందుర్గు గ్రామంలో ఒకేసారి ఇద్దరు అన్నదమ్ములు భూమి లైసెన్స్ నియామక పత్రాన్ని అందుకున్నందువల్ల ఇలాంటి సంఘటనలు అరుదుగా జరుగుతాయని చర్చించుకుంటున్నారు. సీఎం చేతుల మీదుగా పత్రాన్ని అందుకున్నందుకు అన్నదమ్ములు ఆనందం వ్యక్తం చేశారు.

# సమాచారం లేకుండా కూల్చివేతలు.. అధికారుల తీరుపై బాధితుల ఆగ్రహం





సత్యమేవ జయతే - మహబూబనగర్
మహబూబనగర్ : అభివృద్ధి పనుల్లో భాగంగా దుకాణాలను తొలగించిన అధికారుల తీరుపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మద్దూరు పట్టణ కేంద్రంలో ప్రధాన రహదారులను రెండు లైన్లుగా మార్చే క్రమంలో రెండు గంటల చౌరస్తా నుంచి కన్యక పరమేశ్వరి దేవాలయం వరకు ఇరువైపు 35 ఫీట్ల చొప్పున మొత్తం 70 ఫీట్ల రహదారిని విస్తరించే పనులను శనివారం అర్ధరాత్రి ముందస్తు సమాచారం లేకుండా ప్రారంభించారు.
రేణుమట్ల చౌరస్తా నుంచి ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ గోడ వైపు 35 ఫీట్లు దాటి అవతలి వైపు మిగిలిన ఉన్న దుకాణాలను రాత్రికి రాత్రి ఎలాంటి సమాచారం లేకుండా జేసీబీలతో కూల్చివేయడంతో బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 35 ఫీట్లు తొలగించిన కూడా మిగతా భాగాన్ని ఎవరికి చెప్పకుండా తొలగించడం ఏంటని ప్రశ్నించారు. సమాచారం ఇచ్చి దుకాణంలోని, మిషనరీ, షెడ్డు సంబంధిత సామాగ్రిని తీసుకునే వారమని వాపోయారు. పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ లో షాపులు కోల్పోయిన బాధితులు నష్టపరిహారం చెల్లించాలని రోడ్డుపై బైఠాయించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ధర్నాను విరమింపజేశారు.

## మాడిగి ఆర్టీఏ చెక్‌పోస్ట్‌లో ఏసీబీ సోదాలు.. పట్టుబడిన 43 వేలు




సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండలం మాడిగి గ్రామ శివారులోని అంతర్రాష్ట్ర ఆర్టీఏ చెక్ పోస్టుపై ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. శనివారం అర్ధరాత్రి నుంచి డీఎస్పీ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా రూ.43,300 నగదు పట్టు బడింది. ప్రభుత్వం చెక్ పోస్టులు ఎత్తివేసినప్పటికి అనధికారంగా అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని మాడిగి గ్రామ శివారులో చెక్ పోస్టును నిర్వహిస్తూ రవాణా శాఖ అధికారులు వాహనదారుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు సమాచారం అందుకున్న ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు.ముంబై-హైదరాబాద్ 65వ జాతీయ రహదారిపై ప్రతిరోజు వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో అధికారులు ప్రైవేట్ వ్యక్తులను నియమించి అక్రమాలకు పాల్పడుతున్నారు. దీంతో నిఘా పెట్టిన ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడి చేశారు. అధికారుల వద్ద లభించిన నగదుకు సంబంధించి ఎలాంటి వివరాలు లేకపోవడంతో దబ్బుతోపాటు రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. స్థానిక ఆర్టీఏ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎంవీఐ కిరణ్ కుమార్‌ను అదుపులోకి తీసుకొని వివరాలు సేకరిస్తున్నారు. ఈ దాడులకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉమెన్స్ వరల్డ్ ఆధ్వర్యంలో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : గడ్డిఅన్నారం డివిజన్‌లోని పటేల్‌నగర్ ప్రాంతంలో ఉమెన్స్ వరల్డ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని సంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో దీపప్రజ్వలనతో పండుగ ఉత్సాహాన్ని ప్రతిబింబించేలా వేదికను అలంకరించారు. మహిళా మణులు సాంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని వివిధ నృత్యాలు, పాటలు, ఆటపాటలతో సందడి చేశారు.
పండుగ శోభను తలపించేలా సాంస్కృతిక ప్రదర్శనలు సాగి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఉమెన్స్ వరల్డ్ ప్రతినిధులు బి. ఇందిర, సి. సంయుక్త, సి. రాధ, మాధవి, శిరీష, కోరియోగ్రాఫర్ హర్షిత సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆద్యంతం ఆనందంగా సాగింది. మహిళల సృజనాత్మకత, ఐక్యత, సంస్కృతి పట్ల ఉన్న ప్రేమను ప్రతిబింబించేలా ఈ వేడుక కనిపించింది.
కార్యక్రమానికి గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమమహేశ్వర్‌రెడ్డి, స్వజన దంపతులు, బీసీ సంఘం నాయకులు గండి జగన్ యాదవ్, రేఖ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు పాల్గొన్న మహిళల ఉత్సాహాన్ని ప్రశంసిస్తూ, మహిళల సమగ్ర అభివృద్ధికి ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.
కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు దీపావళి పండుగ ఆత్మను ప్రతిబింబిస్తూ, ఐక్యతా స్ఫూర్తిని పెంపొందించే సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. వేదికను ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన నిర్వాహకులు పటేల్‌నగర్‌లో దీపావళి వేడుకలను ఒక కుటుంబ సమాగమంలా జరిపినట్లు అనిపించింది.
కార్యక్రమం ముగింపు సందర్భంగా అన్ని పాల్గొన్న మహిళలకు సన్మానాలు నిర్వహించగా, ప్రతిభ కనబర్చిన వారికి ప్రత్యేక బహుమతులు అందజేశారు. చివరగా ఉమెన్స్ వరల్డ్ అసోసియేషన్ సభ్యులు సమైక్యంగా దీపావళి కేక్ కట్ చేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు.
సమాజంలో మహిళల పాత్ర, సాంప్రదాయ విలువల పరిరక్షణకు ఉమెన్స్ వరల్డ్ అసోసియేషన్ తీసుకుంటున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ వేడుక గడ్డిఅన్నారం ప్రాంతంలో పండుగ వాతావరణాన్ని మరింత ప్రాచుర్యం చేసిందని పలువురు తెలిపారు.

## చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి..

దీపాల కాంతులవలె ప్రతి ఇంటా వెలుగులు నిండాలి..
ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు
ఆకాంక్ష యువసేన ఫౌండేషన్ కార్యదర్శి యాదమ్మ



సత్యమేవ జయతే: న్యాల్కల్చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి అని.. దీపాల కాంతులవలె తెలంగాణలోని ప్రతి ఇంటా వెలుగులు నిండాలని ఆకాంక్షిస్తూ దీపావళి పండుగ సందర్భంగా న్యాల్కల్ మండల గ్రామ ప్రజలందరికీ నాయకులకు అధికారులకు అనధికారులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు ఆకాంక్ష యువసేన యువసేన ఫౌండేషన్ కార్యదర్శి యాదమ్మ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామన్నారు. చీకటిని పారద్రోలే వెలుగుల పండుగతో తెలంగాణ లోను చీకట్లు తొలగి మళ్లీ అభివృద్ధితో వెల్లివిరియాలన్నారు. అన్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించాలన్నారు. అలాగే బాణసంచా పేల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని.. చిన్నపిల్లలను బాణాసంచాకు దూరంగా ఉంచాలని ఆమె సూచించారు.

## సుల్తాన్ నగర్ దర్గా నూతన మసీదు ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా :పరిగి మున్సిపాలిటీ పరిధిలోని సుల్తాన్ పూర్ దర్గా వద్ద ముత్యపల్లి ఉస్మాన్ సాబ్ ఆధ్వర్యంలో నిర్మితమైన నూతన మసీదును పరిగి ఎమ్మెల్యే టీ డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి ముస్లిం మత పెద్దలతో కలిసి దర్గాని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ అల్లా దయతో పరిగి నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ముస్లిం మత పెద్దలు మరియు దర్గా నిర్వాహకులు ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి సన్మానించి తమ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం మత పెద్దలు,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

**కోటి కాంతుల చిరునవ్వుతో**

**ఈ పండుగ మీ జీవితాల్లో వెలుగులు నింపాలి.**


**పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.**



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లాపరిగి నియోజకవర్గ మరియు వికారాబాద్ జిల్లా తెలంగాణ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియ జేశారు.
నీళ్లు నిధులు నియామకాలు అనే నినాదంతో కాంక్షతో తెచ్చుకున్న ఈ తెలంగాణ బి ఆర్ ఎస్ హయాంలో 10 సంవత్సరాలు నిర్లక్ష్యానికి గురైంది...తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ అనే నినాదంతో పల్లె నుండి పట్టణం వరకు అభివృద్ధి, ఉద్యోగ నియామకాలు జరుగుతున్నాయి.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మన ప్రాంతము లో రైతన్నలకు సాగునీరు మరియు తాగునీరు అందించాలని లక్ష్యంతో పాలమూరు రంగారెడ్డి మరియు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులలో భాగంగా ఇప్పటికే గవర్నర్ ప్రసంగంలో పొందుపరిచి పాలమూరు రంగారెడ్డికి డిపిఆర్ సిద్ధం చేయడం జరిగింది త్వరలో పనులు ప్రారంభం కాబోతున్నాయి..
మన ప్రాంతంలో అధునాతనమైన రవాణ వ్యవస్థ కల్పించాలని లక్ష్యంతో రైల్వే లైన్ కొరకు భూ సేకరణ కోసం 438 కోట్ల రూపాయల కేబినెట్ ఆమోదం, ఆర్ ఆర్ ఆర్, రేడియల్ రోడ్లు, గ్రామాలకు బి . టీ రోడ్లు, 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన, విద్యుత్ పరంగా నియోజకవర్గంలో 400 కె వి ఏ సబ్ స్టేషన్, 12 – 33/11 కెవి సబ్ స్టేషన్లు మంజూరు కావడం జరిగింది. నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మరియు గ్రామాలలో సిసి రోడ్లు మురుగు కాలువల నిర్మించి నిధుల పరంగా అభివృద్ధి చేసుకుంటున్నాం...
నియామకాల్లో భాగంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 60 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు అందించడం జరిగింది గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 మరియు గ్రూప్ 4 మరియు ఉపాధ్యాయ నియామకాలు లాంటి ఇతర శాఖల్లో నియామకాలు కేవలం ఈ రెండు సంవత్సరాల్లోనే చేపట్టడం జరిగింది. మన పోరాటం వల్ల వికారాబాద్ జిల్లాను జోగులాంబ జోన్ నుండి చార్మినార్ జోన్ లోకి మార్చడం ద్వారా ప్రస్తుత నియామకాల్లో మన ప్రాంత బిడ్డలకు చాలా ఉద్యోగాలు వస్తున్నాయి..ఈ విధంగా ప్రజా పాలన లో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది .. ఇదేవిధంగా మీ జీవితాల్లో కూడా అభివృద్ధి పరంగా అన్ని రంగాల్లో మరిన్ని వెలుగులు నింపాలనే లక్ష్యంతో నేను పని చేస్తున్నాను అని తెలియజేస్తూ మరొక్కసారి అందరికీ దీపావళి శుభాకాంక్షలు... తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడి విజయవంతంగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్ నెల ఒకటవ తేదీ నుండి 9వ తేదీ వరకు ప్రజా పాలన విజయవత్సవాలు పండగల ప్రతి గ్రామంలో జరుపుకోవాలని కోరారు

**పంచాయతీ కార్యదర్శులు ఉద్యోగం**

**నిర్వహించే గ్రామములోనే నివాసం ఉండాలి**





సత్యమేవ జయతే జహీరాబాద్ అక్టోబర్ 19 1994 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ప్రతి గ్రామంలో పనిచేస్తున్నటువంటి పంచాయతీ కార్యదర్శులు అదే గ్రామంలో నివాసం ఉంటూ ప్రభుత్వ ఆస్తులు ఎటువంటి ఆక్రమణలకు గురి కాకుండా చూసుకోవాలి అన్నారు. ఏ పంచాయతీ కార్యదర్శి కూడా తను పని చేస్తున్నటువంటి గ్రామంలో ఉండకపోవడమే కాకుండా ప్రభుత్వ ఆస్తులకి ఎటువంటి రక్షణ కూడా కల్పించడం లేదు, ప్రభుత్వ స్థలాలలో బోర్డులు పెట్టాలని, ప్రజల ఆస్తులను కాపాడాలని, తక్షణం పట్టణాల్లో కూడా సంబంధిత అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని పలువురు ప్రజలు ప్రభుత్వాన్ని సూచించారు. ప్రజాధనం ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్క పౌరులపై ఉందని పేర్కొన్నారు. ప్రజల పన్నుల సొమ్ము జీతాలుగా తీసుకొని మౌనం వహిస్తున్న అవినీతి అధికారులను ప్రభుత్వం ఎప్పటికప్పుడు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఇంతకు ముందు లెక్క ఉండది.. అందరి లెక్కలు తేలుస్తాం : కేటీఆర్

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిందేనని.. తెలంగాణ మళ్లీ పట్టాలు ఎక్కాల్సిందేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. ఇంతకు ముందు లెక్క ఉండదని.. అందరి లెక్కలు తేలస్తామన్నారు. రాజేంద్ర నియోజకవర్గానికి చెందిన మాజీ డీసీఎంఎస్ చైర్మన్, మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, ఆయన కుమారుడు పెద్దషాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్, 2018లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసిన అంజిబాబు దంపతులు తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఆక్రమణల పేరుతో పేదల ఇండ్లను కూలుతున్నారని.. ఇప్పటివరకు ఒక్క బడా వ్యక్తి ఇంటిని కూల్చలేకపోయిందని.. మూసీకి అడ్డంగా కడుతున్నవారిని ఎవరూ పట్టించుకోవట్లేదని విమర్శించారు. బడా నేతల ఇళ్లు కూల్చివేసేందుకు హైడ్రాకు దారి దొరకడం లేదని.. కానీ, పేదల వద్ద నివాస పత్రాలు ఉన్నా రాత్రికి రాత్రే కూల్చివేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి ఇల్లు చెరువులోనే ఉందని.. ఆ ఇంటి జోలికి మాత్రం వెళ్లడం లేదన్నారు. పట్నం మహేందర్‌రెడ్డి గెస్ట్‌హౌస్ చెరువులో ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ ఇళ్లు చెరువులోనే ఉన్నా వాటిని ముట్టుకోవడం లేదని.. కేవీపీ రామచంద్రరావు ఇంటి జోలికి కూడా వెళ్లడం లేదని.. పెద్ద ఇండ్ల అడ్రస్‌లు కూడా హైడ్రాకు తెలియదంటూ సెటైర్లు వేశారు. పేదల ఇళ్లు కూలిస్తే అడిగేవారే లేరని భావిస్తున్నారన్నారు.





పెద్దల వద్ద డబ్బులు గుంజి బెదిరింపులకు దిగుతున్నారని.. రియల్ ఎస్టేట్ కుప్పకూలడానికి ప్రభుత్వ విధానాలే కారణమని మండిపడ్డారు. ఈ దిక్కుమాలిన ఆలోచనలు, విధానాలతోనే రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలిపోయిందని విమర్శించారు. అధికారంలోకి రాగానే సీఎం మొదట దెబ్బకొట్టింది రాజేంద్రనగర్ నియోజకవర్గాన్నేనన్నారు. 2023 కేబినెట్ భేటీలో 400 కిలోమీటర్ల మెట్రో మంజూరు చేశామని.. ఎయిర్‌పోర్టు మెట్రోకు టెండర్లు పూర్తి చేస్తే రేవంత్ వచ్చాక రద్దు చేశారని.. తనకు భూములు ఉన్నాయనే అనుమానంతో ఆ పని చేశారని విమర్శించారు. రాజేంద్రనగర్‌లో భూములున్నాయని సబితా ఇంద్రారెడ్డిపై ఆరోపణలు చేశారని.. భూములు చూపితే రాసిస్తానని సబితా ఇంద్రారెడ్డి చెబుతున్నారన్నారు. రేవంత్‌రెడ్డికి తాను బంపర్ ఆఫర్ ఇస్తున్నా.. భూములు ఎక్కడున్నాయో చూపించాలని.. కంపెనీలు, భవనాలు నావేనని చెబుతూ రెండేళ్లుగా జల్లెడ పడుతున్నారన్నారు. గత దీపావళికి మంత్రి బాంబులేటి.. బాంబులు పేలుతాయని చెప్పారని.. మళ్లీ దీపావళి వచ్చిందంటూ చురకలంటించారు. బీఆర్ఎస్ హయాంలో పారిశ్రామికవేత్తలకు గొడుగులు పట్టి తీసుకువెళ్లామని.. కాంగ్రెస్ పాలనలో పారిశ్రామివేత్తలకు తుపాకులు పెడుతున్నారని.. ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా దందాలు చేస్తోందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# పేరుకే పల్లెటూరు... అన్ని ఫారిన్ కొలువులు, ప్రభుత్వ ఉద్యోగాలు

**విదేశాల్లో పని చేస్తున్న 34 మంది 17 మంది ప్రభుత్వ ఉద్యోగులు**



సత్యమేవ జయతే: ఇల్లంతకుంట(మానకొండూర్): అది పేరుకే పల్లెటూరు. ఆ ఊరిలోని యువత దారి అమెరికా, యూరప్ దేశాలు. దాదాపు ప్రతీ ఇంటిలో ఉన్నత చదువులు చదువుకున్నవారు ఉంటారు. ఇప్పటికే 34 మంది విదేశాల్లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా స్థిరపడగా.. గ్రామంలోనే ఉంటున్న 17 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకున్న నేటి యువత ఉన్నత చదువులు.. విదేశాల్లో కొలువులే లక్ష్యంగా హైదరాబాద్, బెంగళూర్ నగరాల్లో చదువుకుంటున్నారు. కుగ్రామం ముస్కానిపేట విజయగాథపై సండే స్పెషల్.

**1961లోనే అమెరికా పయనం**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే అమెరికాకు వెళ్లిన మొట్టమొదటి వ్యక్తిగా ఇల్లంతకుంట మండలంలోని ముస్కానిపేటకు చెందిన కోమటిరెడ్డి నరసింహారెడ్డి గుర్తుకొస్తారు. 1954లో గ్రామపంచాయతీగా ఏర్పడ్డ ముస్కానిపేటలో 3,625 మంది జనాభా నివసిస్తున్నారు. మండల కేంద్రం ఇల్లంతకుంటకు రెండు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. గ్రామంలో అతి పురాతనకాలం నాటి శ్రీలక్ష్మినరసింహస్వామి ఆలయం ఆధ్యాత్మికతను పంచుతుండగా.. గ్రామ మొదట్లో దేవతామూర్తుల చిత్రాలతో ఆర్చి స్వాగతం పలుకుతుంటుంది. గ్రామం నుంచి అమెరికాకు వెళ్లిన వారు 11 మంది, లండన్‌లో ఇద్దరు, ఆస్ట్రేలియాలో ఒకరు, ఇండియాలో 21 మందితో కలిసి 34 మంది సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలు చేస్తున్నారు. కె.లక్ష్మారెడ్డి అనస్థీషియా డాక్టర్‌గా యశోద ఆస్పత్రిలో సేవలు అందిస్తున్నారు. బద్దం అనిల్, సారా నరేశ్‌గౌడ్, సింగిరెడ్డి రమణారెడ్డి వివిధ బ్యాంకుల్లో మేనేజర్లుగా ఉద్యోగాలు చేస్తున్నారు. గ్రామంలో 17 మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉండగా ఇదేవిధంగా ఎందరో ఉద్యోగ విరమణ పొందారు.

**ముస్కానిపేట టు అమెరికా వయా ఆర్‌ఈసీ**

ముస్కానిపేటకు చెందిన కోమటిరెడ్డి నరసింహారెడ్డి వరంగల్‌లోని రీజనల్ ఇంజినీరింగ్ కాలేజీ(ఆర్ఈసీ)లో ఇంజినీరింగ్ చదివారు. గ్రామంలో నిధులు సమకూర్చుకొని అమెరికాకు వెళ్లారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మొట్టమొదటి వ్యక్తిగా 1961లో అమెరికాకు వెళ్లారు. నరసింహారెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని గ్రామంలోని చాలా మంది యువకులు అమెరికాకు వెళ్లి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా స్థిరపడ్డారు.

**సంతోషంగా ఉన్నాం**

నేను 2008లో యూఎస్ ఏ వెళ్లాను. టెక్సాస్ స్టేట్‌లోని డల్లాస్‌లో ఒక కంపెనీలో సీనియర్ సాఫ్ట్‌వేర్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్నాను. కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగాలేని సమయంలో అతి కష్టం మీద ఇక్కడికి వచ్చాను. ఇద్దరు అమ్మాయిలు. ఇప్పుడు ఆర్థికంగా స్థిరపడ్డాం.

**– కె.వంశీధర్‌రెడ్డి, యూఎస్ఏ**

**భార్యాభర్తలం ఉద్యోగం చేస్తున్నాం**

2018లో అమెరికాకు వెళ్లా ను. నా భార్య సరిత, నేను ఒకే కంపెనీలో పనిచేస్తున్నాం. మాకు ఒక కూ తురు. నార్త్ కరోలినా స్టేట్‌లోని కెరీలో ఉంటున్నా ము. ఆర్థికంగా స్థిరపడ్డాం. సంతోషంగా ఉంది.

**– కట్టుపల్లి గోపాల్‌రెడ్డి**

**ఆస్ట్రేలియాలో ఉంటున్నా**

నేను ఆస్ట్రేలియాకు 2017 లో వెళ్లాను. ఎస్ఏపీ పూర్తి చేసి సాఫ్ట్‌వేర్‌గా స్థిరపడ్డాను. మెల్‌బోర్న్‌లో ఉంటున్నాను. మా ది వ్యవసాయ కుటుంబం.

**– కొమ్ముల మహేందర్‌రెడ్డి**

**లండన్‌లో ఉద్యోగం చేస్తున్న**

నేను 2023లో లండన్ వెళ్లాను. ఇక్కడ ఎంబీఏ పూ ర్తి చేశాను. ప్రైవేట్ కంపెనీ లో ఉద్యోగం చేస్తున్నాను. ఇక్కడ ఉద్యోగం చేయడం సంతోషంగా ఉంది.

**– గుర్రం అజయ్‌రెడ్డి**

**2006 నుంచి సాఫ్ట్‌వేర్‌గా..**

2006లో హైదరాబాద్‌లోని జేఎన్టీయూలో బీటెక్ పూర్తిచేసి అదే సంవత్సరం సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగం పొందాను. మేద సర్వో డ్రైవ్స్‌లో ఇండియన్ రైల్వే సిగ్నలింగ్ సిస్టంలో పనిచేస్తున్నాను. మొదట్లో నా సాలరీ రూ.10వేలు, ప్రస్తుతం సంవత్సరం ప్యాకేజీ రూ.50లక్షలు. ఊరి నుంచి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం పొందిన మొదటి వ్యక్తిని నేనే. చాలా సంతోషంగా ఉన్నాను.

**– కొమిరే లింగమూర్తిగౌడ్, హైదరాబాద్**

**బ్యాంకు మేనేజర్‌గా పనిచేస్తున్న**

ఎమ్మెస్సీ కంప్యూటర్ పూర్తి చేసి 2011లో కర్ణాటక బ్యాంకులో ప్రొహిబిషనరీ ఆఫీసర్‌గా ఎంపికయ్యాను. 2017లో బ్యాంకు మేనేజర్‌గా ప్రమోట్ అయ్యాను. 2011 నుంచి 19 వరకు గుజరాత్‌లో పనిచేశాను. ప్రస్తుతం హైదరాబాద్‌లోని నారాయణగూడ బ్రాంచ్‌లో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నాను.

**– బద్దం అనిల్**

**జీవితం సంతోషంగా ఉంది**

నా కొడుకు అమెరికాలోని డల్లాస్‌లో సాఫ్ట్‌వేర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. దేశం పోయేటప్పుడు ఆర్థికంగా కష్టంగా ఉండేది. దేశం పోయి 17 ఏళ్లు అయ్యింది. ఇప్పుడు చేతిలో డబ్బు ఉంది. చాలా సంతోషంగా ఉంది. కష్టపడి చదివినందుకు ఫలితం దక్కింది.

## మహాగఠ్‌బంధన్‌తో పొత్తు లేదు- బిహార్ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ: జేఎంఎం

: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహాగఠ్‌బంధన్ సీట్ల సర్దుబాటు ఇంకా కొలిక్కి రాలేదు. ఈ క్రమంలో తమ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తున్నట్లు ఝార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) ప్రకటించింది. ఎన్డీఏ, మహాగఠ్ బంధన్ కూటముల్లో చాలా వైరుధ్యాలు ఉన్నాయని జేఎంఎం జనరల్ సెక్రటరీ సుప్రియో భట్టాచార్య తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్, ఆర్‌జేడీ కూటమితో పొత్తుపై సమీక్షిస్తామని తెలిపారు. అవసరమైతే సమావేశంలో మాట్లాడుతూ పేర్కొన్నారు."ఎన్డీఏ, మహాగఠ్‌బంధన్‌లో వైరుధ్యాలు ఉన్నాయి. చాలా స్థానాల్లో అంతర్గత పోరు ఉంది. రాష్ట్రంలో కూడా కూటమిని సమీక్షిస్తాం. ఎందుకంటే ప్రతిసారి ద్రోహం జరుగుతుంది. వారు జేఎంఎం కార్యకర్తలను మోసం చేశారు. మేం ఎన్నికల్లో గెలిచి, జేఎంఎం అనుమతి లేకుండి బిహార్‌లో తదుపరి ప్రభుత్వం ఏర్పడకుండా చూస్తాం. 2019, 2024 ఝార్ఖండ్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్, ఆర్‌జేడీలకు మద్దతు ఇచ్చాం. అయినప్పటికీ ఆ పార్టీల నుంచి సరైన స్పందన రాలేదు. మిత్రపక్షం ఏమీ లేదు, శత్రువు శత్రువే. బిహార్‌లో స్వతంత్రంగా పోటీ చేయాలని పార్టీ నిర్ణయించింది. బిహార్‌లో ఆరు స్థానాల్లో తమ పార్టీ తరఫున అభ్యర్థులను నిలబెడుతున్నాం. పోటీ చేసే స్థానాల సంఖ్య 10కి పెరగవచ్చు" అని సుప్రియో భట్టాచార్య వెల్లడించారు. ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉంది జేఎంఎం. బిహార్‌లో 12 స్థానాలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. అయినప్పటికీ సీట్ల సర్దుబాటు అంశం తేలకపోవడం వల్ల ఈ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసేందుకు సిద్ధమైంది.బిహార్‌లో పాగా వేయాలని కసితో ఉంది 'మహాగఠ్‌బంధన్'. బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మిత్రపక్షాలతో సీట్ల సర్దుబాటు ఇంకా పూర్తికాలేదు. గురువారం రాత్రి పొద్దుపోయాక 48 మంది అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ విడుదల చేసింది. అయితే కూటమి ఉమ్మడి అభ్యర్థుల జాబితా మాత్రం ఇంకా పూర్తి కాలేదు. ఈ క్రమంలో జేఎంఎం ఒంటరిగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించింది. మరోవైపు ఎన్డీఏ కూటమిలో ప్రధాన భాగస్వామ్యపక్షాలైన బీజేపీ, జేడీ(యూ) చెరో 101 స్థానాల్లో పోటీ చేయనున్నాయి. ఎల్‌జేపీకి 29, హిందుస్థానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం), రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం)లకు చెరో 6 సీట్లను ఇచ్చారు. జేడీయూ ప్రకటించిన 101 స్థానాల్లో ఓబీసీలు, ఆర్థికంగా వెనుకబడినవారికి 59 సీట్లు కేటాయించింది. మంత్రుల్లో దాదాపు అందరికీ టికెట్లు లభించాయి.

సత్యమేవ జయతే



## అయోధ్య దీపోత్సవం- 26 లక్షల 17వేల దీపాలతో గిన్నిస్ రికార్డు

### దీపావళిని పురస్కరించుకొని అయోధ్యలో నిర్వహించిన దీపోత్సవం



దీపావళిని పురస్కరించుకొని అయోధ్యలో నిర్వహించిన దీపోత్సవం కన్నుల పండుగగా సాగింది. సరయూ నది తీరాన 26 లక్షల దీపాలను వెలిగించి సరికొత్త రికార్డు సృష్టించారు. 2,100 మంది పురోహితులు సరయూ నదికి హారతి ఇచ్చారు. దీపోత్సవంలో ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగిఆదిత్యనాథ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపాల వెలుగులతో ఆ ప్రాంతమంతా స్వర్ణమయంగా మారింది. దీపోత్సవాన్ని వీక్షించడానికి పెద్దఎత్తున భక్తులు తరలిరాగా సరయూ నదీ తీర ప్రాంతాలు కిక్కిరిశాయి. అనంతరం ఏర్పాటు చేసిన లేజర్ షో, లైట్ షోలు వీక్షకులను ఆకట్టుకున్నాయి.కళాకారులు రామాయణ ఘట్టాన్ని ప్రదర్శించగా ప్రజలు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా పర్యావరణహిత టపాసులు కాల్చారు. 1100 డ్రోన్లతో చేపట్టిన ప్రదర్శన కూడా ఆద్యంతం ఆకట్టుకుంది. ఈ దీపోత్సవం రెండు గిన్నిస్ రికార్డులు నెలకొల్పింది. 26 లక్షల 17వేల దీపాలను వెలిగించడం సహా ఎక్కువ మంది పురోహితులు సరయూ నదికి హారతి ఇవ్వడంతో గిన్నిస్ రికార్డు దక్కింది. దీపావళి సందర్భంగా బాల రాముని ఆలయాన్ని కూడా వివిధ రకాల పూలతో అందంగా అలంకరించారు. 9వ దీపోత్సవంలో భాగంగా ఈ ఏడాది 26 లక్షలకు పైగా దీపాలను వెలిగించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలోనే నదీ తీరం వెంబడి లక్షలాది దీపాలను వెలిగించారు. దీంతో నదీ తీరంలో భక్తులతో ఘాట్‌లు కిటకిటలాడుతున్నాయి. ఈ సందర్భంగా యోగి ఆదిత్యనాథ్ రాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుడు వేషధారణలో ఉన్న కళాకారుల రథాన్ని లాగారు. దీపాలను వెలిగించి వేడుకలను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో అయోధ్యలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇదిలా ఉండగా అయోధ్యకు ఈ ఏడాది భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారు. ఈ ఏడాది మొదటి నుంచి జూన్ వరకు 23.82 కోట్ల మంది బాలరాముడిని దర్శనం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఇందులో దాదాపు 50వేల మంది విదేశీయులు ఉన్నట్లు తెలిపారు. తొలిసారి దీపోత్సవం నిర్వహించిన 2017లో మొత్తం 1.78 కోట్ల మంది సందర్శించినట్లు యూపీ పర్యాటక శాఖ అధికారులు పేర్కొన్నారు. అయితే ఈ ఏడాది ఆ సంఖ్యను అధిగమించినట్లు తెలుస్తోంది.అయోధ్యలో ఇంత గొప్ప దీపోత్సవాన్ని ఎవరూ ఊహించలేదని మాజీ ఎంపి రాంవిలాస్ వేదాంతి మహారాజ్ అన్నారు. యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి అయిన తర్వాత అసాధ్యాన్ని వాస్తవంగా మార్చారని కొనియాడారు. "అయోధ్యలో ఇంతటి అద్భుతమైన భక్తి ఉత్సవం జరుగుతుందని ఎవరూ ఊహించలేదు. మరికొందరు సైఫాయి మహోత్సవాలను నిర్వహించడం, వారి స్వంత ఇళ్లను అలంకరించడంపై దృష్టి సారించగా, యోగి అయోధ్యలో దీపోత్సవ సంప్రదాయాన్ని ప్రారంభించారు. ప్రతి సంవత్సరం గడిచేకొద్దీ, దీపాల సంఖ్య పెరుగుతూనే ఉంది. యోగి ప్రపంచవ్యాప్తంగా హిందువులను గర్వంగా నిలబడేలా చేశారు. జాతీయ సాధువుల చిరకాల కలలను నెరవేర్చారు" అని ఆయన అన్నారు. నేడు అయోధ్య వెలుగు రాజధానిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు.

## అక్కడ దీపావళి చాలా స్పెషల్- నెలరోజులపాటు వేడుకలు- ఎందుకో తెలుసా?

ఎక్కడైనా దీపావళిని ఒకరోజు జరుపుకుంటారు. అయితే ఉత్తర భారతంలోని కొన్నిప్రాంతాల్లో ధంతేరాస్(ధన త్రయోదశి)తో ప్రారంభమై భయ్యా దూజ్ వరకు అంటే ఐదు రోజులపాటు దీపావళి వేడుకలు చేసుకుంటారు. కానీ ఉత్తరాఖండ్‌లో మాత్రం ఒకటి కాదు రెండు కాదు ఏకంగా నెలరోజుల పాటు దీపావళి వేడుకలను జరుపుకుంటారు. మరి అక్కడ దీపాల పండుగను అన్ని రోజులు జరుపుకోవడానికి గల కారణాలేంటి? దీని వెనుకున్న సంప్రదాయం, చరిత్ర ఏంటి?

ఉత్తరాఖండ్‌లో కార్తీక అమావాస్య నాడు మాత్రమే దీపావళిని జరుపుకోరు. అక్కడి సంప్రదాయాలకు అనుగుణంగా నెలరోజుల పాటు పండగను చేసుకుంటారు. రాష్ట్రవ్యాప్తంగా దీపావళిని ఇగాస్ బాగ్వాల్, మంగ్సిర్ దీపావళి లేదా బుధి దీపావళిగా జరుపుకుంటారు. దీనిని దీపావళి తర్వాత పదకొండో రోజు లేదా నెల తర్వాత కూడా చేసుకుంటారు. ఈ పండుగ వెనుక పురాణ గాథలు ఉన్నాయి. ఈ దేవభూమిలో, దీపావళి అంటే ఇళ్లలో దీపాలు వెలిగించడమే కాకుండా, సామూహిక ఆనందం, జానపద సంగీతం, వ్యవసాయం, పశుపోషణ వంటి సంప్రదాయాలను కూడా సూచిస్తుంది.

ఉత్తరాఖండ్‌లోని పలు ప్రాంతాల్లో కార్తీక అమావాస్యనాడు రాత్రి సంప్రదాయ దీపావళిని జరుపుకుంటారు. ప్రజలు తమ ఇళ్లను శుభ్రం చేసుంటారు. ఆ తర్వాత లక్ష్మీ దేవి, గణేశుడిని పూజిస్తారు. తమ ఇంటి ప్రాంగణాలలో దీపాలను వెలిగిస్తారు. కుమావున్ ప్రాంతంలో మహిళలు ఎర్ర బంకమట్టి, బియ్యపు పిండిని ఉపయోగించి సంప్రదాయ చిత్రాలను గీస్తారు. ఇవి శ్రేయస్సు, శుభాన్ని కలిగిస్తాయని అక్కడివారి నమ్మకం. దీపావళిరోజు స్వీట్లు పంచుతారు. పిల్లలు టపాసులు పేల్చుకుని ఆనందంగా గడుపుతారు.దీపావళి జరిగిన 11 రోజుల తర్వాత గర్హ్వాల్, కుమావున్ ప్రాంతాల్లో ఇగాస్ బాగ్వాల్ (పర్వత దీపావళి) జరుపుకుంటారు. ఆ రోజు విద్యాసంస్థలు, గవర్నమెంట్ కార్యాలయాలకు ప్రభుత్వం సెలవు ఇస్తుంది. ఈ పండుగను స్థానిక మాండలికంలో ఇగాస్ బాగ్వాల్ అని పిలుస్తారు. లంకను జయించిన తర్వాత శ్రీరాముడు అయోధ్యకు తిరిగి వచ్చిన 11 రోజుల తర్వాత ఆ శుభవార్త పర్వత ప్రాంతాలకు చేరిందని చెబుతారు. అందుకే కార్తీక అమావాస్య తర్వాత 11వ రోజున ఇక్కడ దీపావళి జరుపుకునే సంప్రదాయం ఏర్పడింది. ఈ రోజున, ప్రజలు తమ పొలంలో గుమిగూడి దీపాలు వెలిగించి దాని చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. జానపద పాటలు పాడుతూ సామూహిక నృత్యాలు చేస్తారు. ప్రజలు తమ పశువులను పూజిస్తారు. పాలు, నెయ్యిని నైవేద్యంగా దేవుడికి సమర్పిస్తారు. పూరీ, పకోడీ వంటి సంప్రదాయ వంటకాలను ఇళ్లలో తయారు చేస్తారు.

చంపావత్, బాగేశ్వర్, తెహ్రీ, జౌన్సర్ బావర్ వంటి ఎత్తైన పర్వత ప్రాంతాలలో కార్తీక అమావాస్య అయిన నెలరోజుల తర్వాత మంగ్సిర్ దీపావళిని జరుపుకుంటారు. దీనిని పాత దీపావళి అని కూడా పిలుస్తారు. శ్రీరాముడు లంకపై విజయం సాధించిన వార్త ఈ మారుమూల ప్రాంతాలకు ఆలస్యంగా చేరిందని నమ్ముతారు. అందువల్ల, దీపావళిని ఒక నెల తరువాత జరుపుకుంటారు. ప్రతి గ్రామంలో జాతరలు జరుగుతాయి. ప్రజలు జానపద పాటలు పాడడం, నృత్యాలు చేస్తారు. ఈ పండుగ సామాజిక ఐక్యత, జానపద సంస్కృతికి సజీవ ఉదాహరణ.

అలాగే గర్హ్వాల్ రాజు మహిపత్ షా పాలనలో, టిబెటన్ దొంగలు గర్హ్వాల్ సరిహద్దుల్లోకి ప్రవేశించి దోచుకునేవారని నమ్ముతారు. ఆ తరువాత రాజు మాధో సింగ్ భండారి, లోడి రిఖోలా నేతృత్వంలోని సైన్యాన్ని టిబెట్‌కు పంపాడు. అక్కడ వారు టిబెటన్ ఆక్రమణదారులను ఓడించి సొంత సామ్రాజ్యానికి తిరిగివస్తారు. అప్పటి నుంచి మంగ్సిర్ దీపావళి జరుపుకునే సంప్రదాయం మొదలైంది.

మారుతున్న సాంకేతిక కాలంలోనూ ఉత్తరాఖండ్‌లోని నగరాల్లో దీపావళి సంప్రదాయాలు మారిపోతున్నాయి. పట్టణ ప్రాంతాల్లో దీపావళి అంటే విద్యుత్ దీపాలు, పటాకులు అన్నట్లు అయిపోయింది. అయితే, గ్రామీణ ప్రాంతాల్లో దీపావళి నాడు దీపాలు వెలిగించడం, జానపద పాటలు పాడటం, సామూహిక పూజలు చేసే సంప్రదాయం ఇప్పటికీ ఉంది. గ్రామాల్లో దీపాల పండుగ సంప్రదాయాలు సజీవంగా ఉన్నాయి. ఈ వివిధ రకాల దీపావళిలు ఉత్తరాఖండ్ గొప్ప జానపద సంస్కృతిని ప్రతిబింబిస్తున్నాయి. ఆ రాష్ట్ర సర్కార్ కూడా సంప్రదాయాలను కాపాడేందుకు కృషి చేస్తోంది.

# డెక్కన్ కెమికల్ ఫ్యాక్టరీ ముట్టడి



### ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడిన డి.ఎస్.పి సైదా నాయక్

సత్యమేవ జయతే జహీరాబాద్ అక్టోబర్ 19సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం కొత్తూర్(భీ) గ్రామ పంచాయతీ పరిధిలో డెక్కన్ కెమికల్ ఫ్యాక్టరీ ని ఆదివారం కొత్తూరు తో పాటు వివిధ గ్రామాల ప్రజలు ముట్టడించి అనంతరం కంపెనీ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ పార్మా కంపెని మాకు వద్దు అంటూ ఆందోళన చేశారు. దీంతో విషయం తెలుసుకున్న జహీరాబాద్ డిఎస్పి సైదా నాయక్ పోలీస్ సిబ్బంది తో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళన చేస్తున్న వారిని శాంతింప చేశారు. పరిశ్రమ యాజమాన్యం తో మాట్లాడడానికి మీకు అవకాశం కల్పిస్తాను అని చెప్పడంతో కంపెనీ ముందు ఆందోళన చేస్తున్న ఆయా గ్రామాల ప్రజలు ధర్నాను విరమించారు.

## దీపారాధన ద్వారానే దివ్యానుగ్రహం - విభిషణ్ ప్రభుజీ

( సత్యమేవ జయతే జహీరాబాద్, అక్టోబర్ 19:) యశోదా మాత ప్రేమ బంధానికి కట్టుబడిన దామోదరునికి భక్తి అనే దీపాన్ని సమర్పించడం ద్వారా దివ్యానుగ్రహం పొందవచ్చునని సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ ప్రతినిధి విభిషణ్ ప్రభుజీ ఉద్బోధించారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక హనుమాన్ మందిరంలో 177 వ నగర సంకీర్తన కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. నగర సంకీర్తన తో పాటు వృందే దేవి తులసి హారతి, దామోదర అష్టకం నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన సత్సంగ సమావేశంలో ఆయన ప్రవచించారు. అశ్వియుజ పౌర్ణమి నుండి కార్తీక పౌర్ణమి వరకు నెల రోజుల వ్యవధిని అత్యంత పరమ పునీత మైన మాసంగా అభివర్ణిస్తూ ఈ సమయంలో దామోదరునికి దీపారాధన చేయడం ద్వారా పూర్వ జన్మ దోషాలకు సైతం మోక్షం కలుగుతుందని పేర్కొన్నారు.శ్రీకృష్ణుడు ప్రకటితం అయినప్పటినుండే తన దివ్యమైన లీలలతో గోపికలతో పాటు ప్రజలందరినీ సమ్మోహితులను చేశారని వ్యాఖ్యానించారు. శ్రీకృష్ణుడి లీలలను, బృందావనం విశేషాలను, వృందావనం లో అడుగు పెట్టడం ద్వారా కలిగే అనుభూతిని సోదాహరణంగా వివరించారు. వృందావన దర్శనం చేయడం తప్పనిసరి అని చెబుతూ జీవితంలో ఒక్కసారైనా వృందావనాన్ని సందర్శించాలని అభిలషించారు. అంతకుముందు శ్రీకృష్ణ కీర్తనలకు భక్తులు తన్మయ్యత్వంతో నృత్యాలు చేశారు. ధన త్రయోదశి, నరక చతుర్ధశి పర్వ దినాలను పురస్కరించుకొని పెద్ద ఎత్తున మహిళలు గోపీ వేషాధారణతో వచ్చి భగవంతుడికి హారతులు సమర్పించారు.



**హుగ్గెల్లీలో 142వ పల్లెసంకీర్తన**

ఇదిలా ఉండగా జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామం లోనూ ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో 142 వ పల్లె సంకీర్తన ఘనంగా జరిగింది. గ్రామంలోని చిన్నారులు, మహిళలు, పురుషులు పెద్దసంఖ్యలో గ్రామ ఆంజనేయ స్వామి మందిరానికి నిర్ణీత సమయానికి చేరుకొని హరేకృష్ణ మహామంత్ర జపం, ప్రభుపాదుల వారి ప్రార్థన, కృష్ణభక్తి రసభావం తో కూడిన గీతాలను



ఆలపిస్తూ గ్రామ ప్రధాన వీధులను కలియ తిరుగుతూ శోభాయాత్ర నిర్వహించారు. చిన్నారుల గోపికల అలంకరణ ద్వారా హుగ్గెల్లి గ్రామమంతా గోకులం లా మారింది. హుగ్గెల్లి గ్రామం తో సహా పరిసర ప్రాంత గ్రామాల భక్తులు సైతం ఈ సంకీర్తన లో పాల్గొనడం విశేషం.

## ఆలయం లేకుండానే 600ఏళ్లుగా పూజలు- వేలాదిగా భక్తుల రాక- ఈ కాళీమాత సంప్రదాయం తెలుసా?

: దీపావళికి దేశమంతా చెడుమీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపాలు వెలిగించి లక్ష్మీదేవిని పూజిస్తారు. కానీ తూర్పు భారతావనిలో ముఖ్యంగా బంగాల్ సహా కొన్ని ప్రాంతాల్లో కాళికా దేవిని ఆరాధిస్తారు. ఈ క్రమంలోనే కాళీ మాతను పూజించేందుకు భక్తులు సిద్ధమవుతున్నారు. కానీ కుష్మండి జిల్లాలోని ఓ గ్రామంలో మాత్రం ఆలయం లేకుండానే కాళీ మాతను పూజిస్తున్నారు. ఈ అమ్మవారిని గుడి లేకుండా చిన్న మట్టి గద్దెపై దాదాపు 600 ఏళ్లుగా పూజిస్తున్నారు. నేలపైనే కొనసాగుతున్న ఈ సంప్రదాయం విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

అమీన్‌పుర్‌లోని కాళీ మాత పూజకు చాలా ఏళ్ల చరిత్ర ఉందని స్థానికులు చెబుతుంటారు. బంగాల్ విభజనకు ముందు జమీందార్ రాఘవేంద్ర రాయ్ చౌదరీ ప్రోత్సాహంతో ఈ ఉత్సవం ప్రారంభమైందని అంటుటారు. అంతకుముందు కాళీ మాతను రతంతీ కాళీగా పిలిచేవారు. అయితే, నేలపైనే ఉండడంతో ఆ తర్వాత క్రమంలో మా మాతియా కాళీగా పిలుస్తున్నారు. అయితే, బ్రిటీష్ వారితో యుద్ధం సమయంలో రతంతీ దేవిని పూజించడం వల్ల జమీందార్ వర్గం విజయం సాధించింది. అప్పటి నుంచి ఏ పని ప్రారంభించే ముందైనా ఇక్కడికి వచ్చి పూజలు చేస్తుంటారు. వారికి కలలో వచ్చి చెప్పడంతోనే ఇప్పటికీ కాళీ మాతకు ఆలయం నిర్మించలేదని అంటుంటారు. కాళీ మాత నేలపైనే ఉంటుందని, ఇలా చేయడం వల్ల జమీందారులు సైతం వచ్చి కొన్ని రోజులు భూమిపైనే నిద్రపోతుంటారని తెలిపారు. ఇప్పుడు జమీందార్ వ్యవస్థ లేకపోయినా వారి వారసులు జాతరను నిర్వహిస్తుంటారని వివరించారు.

%ఖుశ్రీఱఊబయిఖ 2025 ఱఆ ఔవర్ దీవఅస్త్రుశ్రీ :



మా మాతియా దేవి విగ్రహాన్ని పెట్టేందుకు ఏర్పాటు చేసిన గద్దె

%"అమిన్‌పుర్ ప్రాంతంలో మా మాతియా కాళీ పూజ జరుగుతుంది. జమీందార్‌కు కలలో చెప్పిన విధంగానే ఇప్పటికీ పూజలు జరుగుతున్నాయి. పూజకు కావాల్సిన పండ్లు, వస్తువులు అన్నీ జమీందార్ కుటుంబం నుంచే వస్తుంటాయి. ఇందుకోసం ఇతరులను సాయం అడగము. కేవలం జమీందార్ కుటుంబం నుంచి వచ్చిన పూజసామగ్రితోనే నిర్వహిస్తాం. ఇంకా ముఖ్యంగా పెద్ద సంఖ్యలో జంతుబలులు జరుగుతాయి. ఏదైనా కోరిక నెరవారని జంతువులను బలి ఇస్తారు."

అమ్మవారికి ఆలయం లేకపోయినా పంచముఖి శివాలయం ఉంది. దాని పక్కనే ఈశాన్య దిక్కులో ఒక చిన్న గది ఉంటుందని, అందులోనే కాళీ మాత ఆభరణాలు భద్రపరిచేవారని అంటున్నారు. మరోవైపు మా మాతియా కాళీని పూజించేందుకు ఏడాది పొడవునా చుట్టు పక్కల ప్రాంతాల నుంచి కూడా భక్తులు వస్తుంటారు. ముఖ్యంగా దీపావళి సమయంలో అమ్మవారిని పూజించేందుకు భక్తుల పెద్ద సంఖ్యలో వస్తుంటారని, జాతర కూడా జరుగుతుందని తెలిపారు. దీంతో పాటు జాతరకు వచ్చే దుకాణాల నిర్వాహకులు సైతం నేలపైనే కూర్చుని వ్యాపారం చేసుకుంటారని తెలిపారు. తమ కోరికలు తీర్చాలంటూ అనేక మంది భక్తులు జంతు బలులు చేస్తుంటారు.

%"మా మాతియా కాళీ పూజ చాలా ఏళ్ల నాటిది. మా తాతాతండ్రుల కాలం నుంచి చూస్తున్నాం. అంతకుముందు జమీందార్లు ఈ పూజను నిర్వహించేవారు. ఇప్పుడు వారికి గ్రామస్థులు సైతం సహకారం అందిస్తున్నారు. దక్షిణ్ దిణాజ్‌పుర్, రాయిగంజ్, మాల్దాతో పాటు వివిధ ప్రాంతాల నుంచి మా మాతియా కాళీని దర్శించుకునేందుకు వస్తుంటారు."


'అమిన్‌పుర్ ప్రాంతంలో మా మాతియా కాళీ పూజ జరుగుతుంది. నా చిన్నప్పటి నుంచి ఈ జాతర జరుగుతూనే ఉంది. నాకు ఇప్పుడు 74 ఏళ్లు వచ్చాయి. ఇంకా ఎన్ని ఏళ్లు దీని చూస్తానో తెలియుదు. మా మాతియా కాళీ పూజ చాలా పురాతన కాలం నాటిది. జమీందార్ రాఘవేంద్ర రాయ్ చౌదరీ కాలంలో దీనిని ప్రారంభించారు. వారి తర్వాత ఆయన వారసులు దీనిని కొనసాగిస్తున్నారు. వారికి గ్రామస్థులు సైతం సహకారం అందిస్తున్నారు."

"కుష్మండి పోలీస్ స్టేషన్ పరిధిలోని అమిన్‌పుర్ ప్రాంతంలో మా మాతియా కాళీ పూజ జరుగుతుంది. దాదాపు 600 ఏళ్లుగా ఈ పూజ జరుగుతుంది. జమీందార్ రాజ రాఘవేంద్ర రాయ్‌చౌదరీ ఈ పూజ చేసేవారు. ఆయనకు అమ్మవారు కలలో వచ్చి మట్టిలోనే పూజలు చేయాలని ఆదేశించారు. అప్పటి నుంచి ఆ నిబంధనల ప్రకారమే గ్రామస్థులు పూజలు చేస్తున్నారు." అని నిర్వాహకులు కమల్‌పదా సింఘా తెలిపారు.

# గురుదక్షిణ - మాతృదక్షిణ



**పట్టువదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగి వెళ్లి, చెట్టుపైనుంచి శవాన్ని దించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానం కేసి నడవ సాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, "రాజా, అర్ధరాత్రి వేళ, భీతగొలిపే ఈ స్మశానంలో, తల పెట్టిన కార్యం సాధించేందుకు, దృఢ సంకల్పంతో నువ్వు చేస్తున్న ధైర్య సాహసాలు మెచ్చదగినవే. అయితే వాటితో పాటు మనిషికి లోకజ్ఞత, సమయస్ఫూర్తి, లక్ష్య శుద్ధి ఎంతో అవసరం. అవి లేనివాడు కార్యం సిద్ధించే తరుణంలో దాన్ని చేజేతులా జారవిడవడం జరుగుతుంది. ఇందుకు ఉదాహరణంగా సునందుడనే వాడి కథ చెబుతాను, శ్రమ తెలియకుండా విను" అంటూ ఇలా చెప్ప సాగాడు**



పూర్వం విరూపదేశానికి బృహస్పతి లాంటి బుద్ధిశాలి అయిన మంత్రి వుండే వాడు. మహారాజు శూరసేనుడు ప్రతి విషయానికి మంత్రి మీదనే ఆధార పడేవాడు. ఆయన పాలనలో దేశం సుభిక్షంగా వుంది. దురదృష్టవశాత్తు మహామంత్రి అకాల మరణానికి గురయ్యాడు. శూరసేనుడు కొత్త మంత్రిని ఎన్నుకుని, ఆయన సలహాలతో రాజ్య పాలన చేయ సాగాడు. కొత్త మంత్రికి రాజును మెప్పించడం బాగా తెలుసు కానీ, సలహాలివ్వడం బొత్తిగా చేత కాదు. అయినా తనకు తోచిన సలహాలిస్తూంటే రాజ్యపాలన అస్తవ్యస్తంగా సాగింది. కొందరు రాజుకీ విషయం చెబితే ఆయన అంగీకరించి, "మంత్రి సలహా తోనే రాజ్యం సుభీక్షంగా వుంది. మంత్రి అన్నవాడు తప్పుడు సలహాలివ్వలేదు. రాజ్యంలో ఇబ్బందులు వస్తే అవి తాత్కాలికం," అన్నాడు. చివరకు రాజగురువు కూడా శూరసేనుడిని, మంత్రి సలహాల గురించి హెచ్చరించాడు. రాజు నవ్వి, "గురువర్యా! తమకు దేవకార్యాల గురించి తెలిసినట్లు రాజకార్యాల గురించి తెలియదు. పాత మంత్రి సలహాలను కూడా ఆరంభంలో కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారు. కొత్త మంత్రి సలహాల గొప్పతనం, కొద్ది కాలంలోనే అందరూ అర్థం చేసుకుంటారు" అన్నాడు. అందుకు రాజగురువు ఏమి అనలేక పాత మంత్రి ఇంటికి వెళ్ళాడు. పాత మంత్రి భార్య ఆయనకు నమస్కరించి ఉచితాసనం చూపించింది. రాజ గురువు ఆమెను ఆశీర్వదించి, "అమ్మాయీ! మహారాజు శూరసేనుడు, నీ భర్త వల్ల బాగా ప్రభావితుడైనాడు. కానీ నీ భర్త మంత్రి స్థానాన్ని ఇప్పుడొక మూరు?డు ఆక్రమించాడు. వాడు తన తప్పుడు సలహాలతో దేశానికి హాని కలిగిస్తున్నాడు. మెచ్చుకోలు కబుర్లతో రాజుని మెప్పించి, తన స్థానం పటిష్ఠం చేసుకున్నాడు. కేవలం మంత్రి సలహాలపైనే ఆధార పడడం, ఏ రాజుకూ మంచిదికాదని శూరసేనుడు గ్రహించలేకపోతున్నాడు. ప్రస్తుతానికి మనం చేయగలిగిందేమీ లేదు. కాని నువ్వు దేశానికొక ఉపకారం చేయాలి. నీ కుమారుడు సునందుడికిప్పుడు పదేళ్ళ వయసు గదా! చండకారణ్యం లోని వితండుడి గురుకులాశ్రమానికి వాణ్ని పంపు. వితండుడు నీ కుమారుడిని విచక్షణ జ్ఞానం గల మహా మంత్రిగా తీర్చి దిద్దుతాడు. నీ కుమారుడు విద్య ముగించుకుని తిరిగి వచ్చేవరకూ, మన దేశానికి మోక్షం లేదు," అన్నాడు. పాత మంత్రి భార్య అందుకు సరేనని అలాగే చేసింది. పదేళ్ళ వయసులో సునందుడు, తల్లిని విడిచి చండకారణ్యం చేరుకున్నాడు. అక్కడ వితండుడు, వాణ్ణి చూసి విషయమడిగి తెలుసుకుని, "గురుకులానికి జ్ఞాన సముపార్జన కోసం రావాలి. మంత్రి పదవిని ఆశించి రాకూడదు. అయినా నీకింకా పదవి గురించి ఆలోచించే వయసు రాలేదు." అన్నాడు. సునందుడు వితండుడికి నమస్కరించి, "గురువర్యా! నా తండ్రి మంచి సలహాలతో మహారాజుకు సాయ పడిన మాట నిజం. ఆ విధంగా దేశానికి ఉపకారం జరిగింది. కానీ నా తండ్రి కారణంగా రాజుకు మంత్రి సలహాలన్నీ మంచి సలహాలేనన్న దురభిప్రాయం కలిగింది. అది తొలగించాల్సిన భాధ్యత నాది. సమర్థుడైన మంత్రి, రాజులో విచక్షణా జ్ఞానాన్ని పెంచుతాడు తప్ప, అన్నింటికీ తనపై ఆధారపడేలా చేయడు. నా తండ్రి చేసిన తప్పును సవరించడం కోసమే నేను తమ వద్దకు వచ్చాను." అన్నాడు. వితండుడు, సునందుణి దీవించి, "నీలో గొప్ప తెజస్సుంది. నీ మాటలు వయసుకు మించిన తెలివిని సూచిస్తున్నాయి. నిన్ను సకల శాస్త్ర పారంగాతుడిని చేసి, నా తర్వాత ఈ గురుకులాన్ని నీకి అప్పగించాలనిపిస్తోంది. అయితే, నీ అభిప్రాయం కూడా న్యాయమైనదే! కానీ ఒక్క విషయం గుర్తుంచుకో! కేవలం ఉద్యోగం, పదవిని ఆశించి చదివేవాడు, జీవితంలో ఎందుకూ కొరగాకుండా పోతాడు." అన్నాడు. సునందుడు వినయంగా తలవంచి ఊరుకుని, ఆ రోజే విద్యాభ్యాసం ప్రారంభించాడు. వితండుడు వాడికి అన్నీ నేర్పుతూనే రాజరికం, మత్రంగాల గురించి కూడా వివరిస్తుండేవాడు. ఆ విధంగా మూడు సంవత్సరాలు గడిచేసరికి, వాడు తనకంటేముందు చేరినవారిని కూడా అధిగమించి గురుకులంలో ప్రథముడుగా నిలిచాడు. ఒక రోజు వితండుడు శిష్యులు అందర్నీ సమావేశ పరించి, "మీ లో రమాకాంతుడు ఎందుకూ కోరగానివాడని గుర్తించాను. ఇన్నేళ్ళ నా శిక్షణ వాడి విషయంలో వృథా అయిందని నాకెంతో బాధగా వుంది. మీలో ఎవరైనా వాడి బాధ్యతను స్వీకరించి, వాడి మెదడులో రవ్వంత జ్ఞానాన్ని ప్రవేశించ పెట్టినా, నాకు సంతోషం. అలా చేసినవాడికి నా తదనంతరం గురుకులం అప్ప జెబుతాను." అన్నాడు. ఇది వింటూనే రమాకాంతుడు కోపంగా లేచి, "నా సాటి వారిచేత పాఠాలు చెప్పించుకునేందుకు నేనిక్కడికి రాలేదు. నలుగురి ముందూ నా గురువే నన్నిలా అవమానించాక, నాకిక్కడ పనేముంది?" అని వెళ్ళిపోయాడు. అప్పుడు వితండుడు నిట్టూర్చి, "రమాకాంతుడికి మంత్రి కావాలన్న కోరిక బలంగా వుంది. అందువల్ల ఏ విద్య అబ్బలేదు." అన్నాడు. మరొక రెండు సంవత్సరాలకు సునందుడి విద్యాభ్యాసం పూర్తయ్యింది. వాడు వితండుడిని గురుదక్షిణగా ఏమి కావాలని అడిగాడు. "నువ్వు నా గురుకులాన్ని నడుపుతానంటే అదే నాకు గురుదక్షిణ!" అన్నాడు వితండుడు. "గురువర్యా! గురువుకంటే ప్రథమ స్థానం తల్లిదని సర్వ శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. మాతృదక్షిణను కాదని గురుదక్షిణ ఇమ్మని తమరాదేసిస్తే, అలాగే చేస్తాను!" అన్నాడు సునందుడు. "పదిహేనేళ్ళ వయసుకే ఇంతవాడివయ్యావు. నీ జ్ఞానం ఒక రాజ భావనానికీ, నీ తెలివి ఒక రాజుకు పరిమితం కావడం ఇష్టం లేక అలా అన్నాను. నీ మనసుకు తోచిన పని ఏది చేస్తే, అదే నా గురు దక్షిణ. వెళ్లిరా నాయనా!" అన్నాడు. ఏనందుడు విరూపదేశారిగ వెళ్ళాడు. సూరసేనుడు ఇప్పుడు రాజ్యమేలడం లేదని, ఆయన అనారోగ్యంతో మంచం పట్టడం వల్ల మూడు సంవత్సరాల నించి ఆయన కుమారుడు వీరసేనుడు రాజ్యమేలుతున్నాడని తెలుసుకున్నాడు. వీరసేనుడు గొప్ప అహంకారి. అన్నీ తనకే తెలుసనుకుంటాడు. తనకు సలహాలివ్వడానికి కాక, తను చెప్పింది అవుననడానికి మంత్రి కావాలి అతడికి! తన తండ్రి సూరసేనుడిని మెప్పించిన మంత్రి అనర్హుడని అంతా అనడం వల్ల, కొత్త మంత్రి కోసం ప్రకటన చేశాడు. సునందుడు ఇల్లు చేరగానే తల్లి ఈ విషయాలన్నీ చెప్పి, "నువ్వు సరైన సమయానికి వచ్చావు. రేపే వీరసేనుడు కొత్త మంత్రిని ఎన్నుకోబోతున్నాడు. నువ్వాయనకు మంత్రివై, తండ్రిని మించిన తనయుడనిపించుకోవాలి." అన్నది. దురదృష్టం కొద్ది ఆ రాత్రే సునందుడికి వొళ్ళు తెలియని జ్వరం వచ్చింది. అప్పుడు రాజగురువు వచ్చి వాణ్ణి కలుసుకుని, "నాయనా! కొత్త మంత్రి ఎన్నిక అయిపోయింది. నీవు వచ్చినట్లు నాకు ఆలస్యంగా తెలిసింది. ఇప్పటికైనా సమయం మించిపోలేదు. నాతో వస్తే రాజుకు నిన్ను పరిచయం చేస్తాను. నేను చెబితే ఇద్దరు మంత్రులను తీసుకునేందుకు రాజు వెనకాడడు. ప్రస్తుత పరిస్థితిలో దేశానికి నీ అవసరం ఎంతైనా వుంది." అన్నాడు. సునందుడు అందుకు అంగీకరించినా, ముందుగా కొత్త మంత్రిని కలుసుకుని మాట్లాడాలన్నాడు. రాజగురువు వాణ్ణి కొత్త మంత్రి వద్దకు తీసుకు వెళ్ళాడు. వితండుడు ఎందుకూ పనికి రానివాడని తీర్మానించిన రమాకాంతుడక్కడ వాడికి కొత్త మంత్రి వేషంలో దర్శనమిచ్చాడు. ఇద్దరూ పరస్పరం కుశల ప్రశ్నలు వేసుకున్నాక, రాజగురువు రామాకంతుడికి తన మనసులోని మాట చెప్పాడు. అందుకు రమాకాంతుడు ఎంతో సంతోషించి, "మనమిద్దరం కలిసి మంత్రులుగా ఒకే రాజు వద్ద పనిజేయడం, నా అదృష్టంగా భావిస్తాను." అన్నాడు. సునందుడు మాత్రం రామాకాంతుడి భుజం తట్టి, "నేను నిన్ను అభినందించాలని వచ్చాను. గురువుగారు గురుకులం బాధ్యతా తీసుకుంటే, అదే నా గురుదక్షిణ అన్నారు. ఆయన మాట కాదనలేను. నేనిప్పుడు చండకారణ్యానికి వెళుతున్నాను." అని ఇంటికిపోయి, తల్లిని వెంటబెట్టుకుని చండకారణ్యం లోని గురుకులానికి బయలుదేరాడు. భేతాళుడు ఈ కథ చెప్పి, "రాజా, గురుదక్షిణకంటే, మాతృదక్షిణ ముఖ్యమని రాజ్యానికి తిరిగి వచ్చి మంత్రి కాదలచిన సునందుడు, మనసెందుకు మార్చుకున్నాడు? వీరసేనుడు కొత్త మంత్రిని కాదలచిన సునందుడు, మనసెందుకు మార్చుకున్నాడు? వీరసేనుడు కొత్త మంత్రిని ఎన్నుకునే రోజునే తనకు జ్వరం వచ్చి ఇల్లు కదలలేకపోవడం దైవ సంకల్పం అనుకున్నాడా? అలా కాక, రామాకాంతుడి వంటి పనికిమాలిన వాడితో కలిసి పని చేయడం అవమానంగా భావించాడా? అన్నిటినీ మించి, అలాంటి అసమర్థుడు మంత్రిగా ఉన్నప్పుడే రాజుకు తనబోటివాడి అవసరం అతిముఖ్యమని ఎందుకు గ్రహించలేక పోయాడు? వితండుడి వంటి ఉద్దండ పండితుడి వద్ద శిక్షణ పొందినా సునందుడిలో లోకజ్ఞానం, సమయ స్ఫూర్తి, లక్ష్యశుద్ధీ లోపించడానికి కారణం ఏమిటి? ఈ సందేహాలకు సమాధానం తెలిసికూడా చెప్పకపోయావో, నీ తల పగిలిపోతుంది." అన్నాడు. దానికి విక్రమార్కుడు, "తన విద్యా, తెలివితేటలూ ఒక రాజుకు పరిమితం చేయకుండా, ఎందరికో ఉపయోగపడేలా చేయమని గురువు చెప్పినా వినకుండా, సునందుడు ఇంటికి తిరిగి వచ్చాడు.

అందుకు కారణం వాడికి తల్లీ, రాజగురువుల పట్ల గల భక్తీ గౌరవాలు. అయితే, కొత్త రాజు వీరసేనుడు మంత్రిని ఎన్నుకున్న తీరు వాడిని ఆశ్చర్య పరచాడమేగాక, ఆలోచించేలా చేసింది.

వీరసేనుడు ఆహంకారే కావచ్చు, కాని తెలివైనవాడు. ఆయన తెలివితక్కువ వాడైతే, మంత్రి తెలివైనవాడైనా తెలివి వృథా. సునందుడు తెలివైనవాడు కాబట్టి తన సలహాలతో రాజుకు సాయపడగలడు. అయితే రాజు తన తెలివి అంటా వెచ్చించి రామాకాంతుడిని మంత్రిగా ఎన్నుకున్నాడు. ఒక తెలివైనవాడు రామాకాంతుడి లాంటి వాణ్ణి మంత్రిగా ఎన్నుకున్నాడాంటే అర్థమేమిటి? ఆయన దృష్టిలో మంత్రి పదవికి ఏమాత్రమూ విలువు లేదన్న మాట. అది కేవలం అలంకారప్రాయం మాత్రమే. అలాంటి మంత్రి పదవికోసం, సునందుడు తన విద్యావిజ్ఞానాలను వృథా చేసుకుంటే, అది మాతృ దక్షిణ అనిపించుకోదు. అందుకే వాటిని గురుదక్షిణ గా ఇచ్చి, గురుకులాన్ని సమర్ధవంతంగా నడిపి, తన జీవితాన్ని సార్థకం చేసుకుందామని అనుకున్నాడు.


# ఉల్లిపాయల పండుగ!



రకరకాల ఉత్సవాల గురించి విని ఉంటారు. ఎన్నో పండుగలు జరుపుకొని ఉంటారు. కానీ స్విట్జర్లాండ్‌లో జరిగే ఒక ఉత్సవం మాత్రం చాలా భిన్నమైంది. ఎందుకంటే ఈ ఉత్సవంలో ఉల్లిపాయలను అలంకరించి ప్రదర్శిస్తారు.

ఏటా స్విట్జర్లాండ్‌లో ఆనియన్ ఫెస్టివల్ నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు ఉల్లిపాయలను పోలిన దుస్తులు ధరిస్తారు. ఆట పాటలతో సందడిగా గడుపుతారు. ఉత్సవంలో ఎటుచూసినా రకరకాల రూపాల్లో అలంకరించిన ఉల్లిపాయలే కనిపిస్తాయి. వ్యాపారులు, రైతులు ఉల్లిపాయలను అలంకరించి ప్రదర్శనకు పెడతారు. ఈ ఫెస్టివల్‌ను చూడడానికి దేశవిదేశాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. రకరకాలుగా అలంకరించిన ఉల్లిపాయలను కొనుగోలు చేయడానికి సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. ఇక ఫెస్టివల్‌లో ఉల్లిపాయలతో చేసిన రకరకాల వంటలు నోరూరిస్తాయి.

# చెక్కుచెదరని టవర్!



వందేళ్ల క్రితం నిర్మించిన పద్నాలుగు అంతస్థుల టవర్ ఇప్పటికీ చెక్కు చెదరలేదు. లండన్‌లోని స్వే అనే గ్రామంలో ఉన్న ఈ టవర్ నిర్మాణం వెనకఅనేక విశేషాలున్నాయి. ఆండ్రూ థామస్ అనే వ్యక్తి ఈ టవర్ నిర్మించాడు. 1879లో మొదలెట్టి 1985లో పూర్తిచేశారు. ఈ కట్టడానికి 40 మంది కూలీలు ఆరేళ్లపాటు శ్రమించారు. ఈ టవర్ 216 అడుగుల ఎత్తు, 18 అడుగుల వ్యాసార్థంతో ఉంటుంది. ఈ టవర్ ప్రత్యేకత ఏమిటంటే దీని నిర్మాణంలో స్టీల్ ఉపయోగించలేదు. స్టీల్ వాడకుండా నిర్మించిన అతి ఎత్తైన నిర్మాణంగా ఈ టవర్ గుర్తింపు పొందింది. నిర్మాణం పూర్తయ్యాక చాలా ఏళ్ల వరకు నిరుపయోగంగానే ఉంది. 45 ఏళ్ల క్రితం దీన్ని నివాస గృహంగా మార్చారు. టవర్ పై భాగం విశాలంగా ఉంటుంది. వస్తువులన్నీ అమర్చుకోవడానికి కావలసినంత స్థలం ఉంటుంది.

# కాగితం పువ్వు




కావలసిన వస్తువులు:

రంగు కాగితాలు
స్ట్రా
పెన్సిల్
కత్తెర
జిగురు
టేప్

**తయారుచేయు విధానం:**

తెల్లకాగితంపై పువ్వు రేకులను గీయండి. తరువాత ఆ గీతల వెంబడి కత్తిరించండి. ఫ ఇప్పుడు మొదటి రేకును చివరి రేకును జిగురుతో అతికించండి. ఫ ఈ పువ్వును స్ట్రాకి ఒక చివర టేప్‌తో అతికించండి. పసుపు రంగు కాగితాన్ని స్ట్రాపై అతికించండి. ఆకుపచ్చరంగు కాగితంతో కొన్ని ఆకులను తయారు చేసుకోండి. ఈ ఆకులను స్ట్రాకి రెండు వైపులా అతికిస్తే కాగితం పువ్వు రెడీ!

# పట్టు తప్పితే... గల్లంతే!



మీరు చెట్లు ఎక్కగలరేమో కానీ ఈ మెట్లు ఎక్కలేరు. ఎందుకో తెలుసా? ఈ మెట్లు ఎక్కాలంటే బోలెడంత గుండె ధైర్యం కావాలి. పొరపాటున కాలు జారితే గల్లంతవ్వడం ఖాయం. వీటిని 'హైకూ మెట్లు' అని పిలుస్తారు. ఇంతకీ ఇవి ఎక్కడున్నాయో తెలుసా? అమెరికా హవాయి ద్వీపాల్లో ఒకటైన ఒహాహు ద్వీపంలో ఈ మెట్లు ఉన్నాయి. వీటిని 1942లో అమెరికా నౌకాదళం నిర్మించింది. పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న తమ నౌకలకు రేడియో సంకేతాలు అందించడానికి ఎత్తైన ప్రదేశంలో యాంటెన్నా నిర్మించాలని నౌకాదళం భావించింది.

అందుకోసం ఈ కొండ ప్రాంతాన్ని ఎంచుకుంది. కొండపైకి చేరుకోవడానికి మెట్లు ఏర్పాటు చేసింది. మొత్తం 3922 మెట్లు ఉన్నాయి. కొన్ని చోట్ల మెట్లు కొండపైకి నిట్టనిలువుగా ఉంటాయి. ప్రకృతి ప్రేమికులు, సాహసాలను ఇష్టపడే వారు ఈ మెట్లు ఎక్కి కొండపైకి చేరుకునేందుకు ఉత్సాహం చూపుతుంటారు. కొండపై నుంచి చూస్తే ప్రకృతి సౌందర్యం ఆకట్టుకుంటుంది. దఅయితే ఇక్కడ ప్రమాదాలు జరగడంతో సాధారణ ప్రజలు ఈ మెట్లు ఎక్కకుండా నిషేధం విధించారు.

# ప్రపంచీకరణపై సంధించిన కవితాస్త్రం



అనునిత్యం మనిషిని సమ్మోహనపరుస్తూనే ఇప్పుడు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్నఅతిపెద్ద సమస్య అయిపోయింది ప్రపంచీకరణ. జనజీవితమంతా మెల్లమెల్లగా దాని వ్యామోహపు కోరల్లో చిక్కుకొని దాని ఉక్కు పిడికిలిలో బిగుసుకుపోతూవుంది. ఆది చాప కింద నీరులా ప్రపంచ మంతా ఆక్రమించుకుంటూ వుంటే మనిషి దానికి దాసోహమైపోయి తన అస్తిత్వాన్నే కోల్పోతున్నాడు. ప్రపంచీ కరణ ఆవాహనతో మన సంపదే మనకు దూరమైపోతూ వుంది. మన హృదయాల్ని స్పృశించే అనుబంధాలు ఆర్థిక బంధాలుగా మారిపోతున్నాయి. ప్రపంచీకరణ ధాటికి కవిత్వమూ నిరసన వెల్లువవుతోంది. అగ్రరాజ్యాల సామ్రాజ్యవాద దాహానికి చిన్నదేశాలు దాసోహమయ్యే వైనాన్ని అది తూర్పారబడుతోంది. ప్రపంచీకరణ నీడలో మనుగడ సాగిస్తున్న మనిషి జీవితం విలువలు కోల్పోవడాన్ని అది ఎత్తిచూపుతోంది. గ్లోబల్కైజేషన్ ఉక్కుపాదాల కింద నలిగిపోతున్న జనజీవితాల విషాదాన్నీ, పైకి కనిపించే పూల దరహాసం వంటి మోజులో పడి పతనమైపోతున్న సంస్కృతిని చూసి కవిత్వం కన్నీళ్ళ పర్యంతమై పోతోంది. రోజురోజుకూ సహజ సౌందర్యాలను కోల్పోతూ కృత్రిమత్వాన్ని నింపుకుంటున్న మన పల్లెల దీనస్థితిని అది దృశ్యమానం చేస్తూ ప్రపంచీకరణ పట్ల వుండవలసిన అప్రమత్తతను ప్రమాద హెచ్చరికలా గుర్తుచేస్తూ వుంది. 'భారతదేశం అట్లాంటిక్ మహాసముద్రం మీదికి ఒరిగి పోతోంది' అంటూ మూడు వాక్యాల్లో సామ్రాజ్యవాదపు వికటాట్టహాసాన్ని ధ్వనింపజేశాడు కవివరేణ్యుడు అద్దేపల్లి రామమోహనరావు. సామ్రాజ్యవాద దాహానికి అట్లాంటిక్ మహాసముద్రం ప్రతీక అయింది. మనిషికి ముంచుకొచ్చే ప్రమాదానికి సముద్రం సంకేతమైంది.

'ఇలా వుంటుందనుకోలేదు/ఉరితాడు
ఇంత అందంగా వుంటుందనుకోలేదు
ఒకర్నుంచి ఒకరిని వేరుచేసి
ఇంటినిండా శ్మశానం చేస్తుందనుకోలేదు
అందరం ఒకే ఇంటిలో వుంటాం
ప్రక్కప్రక్కనే కూర్చోనున్నా
ఒకరితో ఒకరం మాట్లాడుకోలేం
ఇల్లంతా పరచుకున్న రంగుల్లో
ఊపిరాడక మునకవేస్తుంటాం'
('ఉరితాడు' ఖండిక నుంచి)

అంటూ ఉరితాడ్కె మానవజీవితాన్ని కబళిస్తూ మనిషి అనుభూతుల్నీ, అనుబంధాల్ని పూర్తిగా తన వశం చేసుకుంటున్న ప్రపంచీకరణ పదఘట్టనల ఉధృతాన్ని వర్ణిస్తాడు వర్తమాన కవి ఆశారాజు. ప్రపంచీకరణ విసిరిన అందమైన సాంకేతికత వలలో చిక్కుకుని విలవిలలాడు తోంది మానవ జీవితం. మన శరీరాలు మాత్రం పక్కపక్కనే వున్నా ఆప్యాయంగా మాట్లాడుకోలేని మన మనసులు మాత్రం ఆ సాంకేతికతకు కనెక్టు అయిపోయి వుంటుంది. మన ఆప్యాయతల్నీ, అనుబంధాల్నీ రంగరంగుల చానళ్ల రూపంలో, ఎన్నో హంగుల సోషల్ మీడియా యాప్‌ల రూపంలో హరించివేయడానికి మనమధ్యే పొంచివుంటుంది ప్రపంచీకరణ. అవును%ొా%దానికి ఉరితాడును మించిన ప్రతీక ఏముంటుంది!? అది మనిషి నిండా కృత్రిమత్వాన్ని, యాంత్రికతనూ నింపేస్తూ అతనిలోని అసల్కెన స్పృహను మాయం చేసేస్తూవుంది. ఆ యాంత్రికతలోనే మనిషి కొట్టుమిట్టాడుతూ మనిషితనాన్నే కోల్పోతూ వుంటాడు. అందుకే మనచుట్టూ అన్నీ వున్నా, మనచుట్టూ అందరూ వున్నా ఎవరూ లేనితనంతో మనం తెచ్చిపెట్టుకున్న శ్మశాన వైరాగ్యాన్ని అనుభవిస్తుంటాం. మనల్ని ఆవహించేసిన టెక్నాలజీలో ఊపిరి తీసుకోవడం కూడా కష్టమైపోతోంది.

'చురుకుదారాలను ఒంటికి చుట్టుకొని
పెరటిబావి దగ్గర జలకాలాడిన
జ్ఞాపకాల ఊట ఒకటుండేది
జీవన వ్యాసార్థాలకు అటూ ఇటూ
గంటలమోతలేని రెక్కల విహారం
పక్షుల్ని కర్ణభేరీలకు తగిలించుకొని
లోపలి లోకాన్ని మేల్కొలిపే ప్రభాతగానం
కావిట్లో తెచ్చిన చెరువు చేవ్రాలును
వసారాలో మట్టికుండతో అనుసంధానించే విన్యాసం
ఒకటుండేది ఒకటుండేది ఒకటుండేది'
('చాలా ఒకట్లుండేవి' ఖండిక నుంచి)

ఎన్నెన్నో అందాల్ని వొలికించిన, ఎన్నెన్నో మధురానుబూతుల్ని అందించిన జ్ఞాపకాలు ప్రపంచీకరణ ఉచ్చులో చిక్కుకొని క్రమంగా మాయమైపోతూ పురాజ్ఞాపకాలుగా మిగిలిపోవడాన్ని గుర్తుచేసుకుంటాడు వర్తమాన కవి ఎమ్వీ రామిరెడ్డి. పెరటిబావి, మనసులో రాగాల్ని పలికించే పక్షుల ప్రభాతగానం, మట్టికుండ ద్వారా మన వొంటినిండా ఆరోగ్యాన్నందించే చెరువు చేవ్రాలు%ొా% ఇప్పుడు ఈ పల్లె సౌందర్యాలన్నీ పురాజ్ఞాపకాల్కె పోతున్నాయి. ఆ జ్ఞాపకాల కోసం మనిషి పదేపదే పలవరించే క్షణాలు దాపురించే పరిస్థితి ఇప్పుడు వచ్చింది. ఆ పల్లెలోని పచ్చని పొలాలు కాలుష్యాన్ని వొంటినిండా నింపుకొనే ఫ్యాక్టరీలుగా మారిపోతున్నాయి. ప్రపంచీకరణ ఒక అదృశ్యశక్తిలా మనిషి నుంచి అందమైన జీవితాన్ని వేరుచేసేస్తూ వుంది. అతడి పలుకుకూ, కులుకుకూ, ఆఖరికి అతడి పూర్తి బతుకుకూ కృత్రిమత్వపు నాజూకుతనాన్ని తొడిగేస్తూవుంది. అతడిలోని అసల్కెన మనిషితనాన్ని కడిగేస్తూవుంది. ఆ దృశ్యాల్ని చూసి కవిత్వం కొండంత ఆవేదనను వెళ్లగక్కుతూ పూలకీ, ప్లాస్టిక్ పూలకీ గల తేడాను విడమరచిచెబుతోంది. అది మనిషి మనుగడను ప్రశ్నిస్తూ ఒక బృహత్తర బాధ్యతతో చైతన్యవాహికై అనేక హెచ్చరికలు చేస్తూనేవుంది.

## డిసెంబ్రిష్టుల స్ఫూర్తిలో

ప్రపంచ చరిత్రలోనే రెండున్నర రోజుల్లోనే విప్లవం విజయవంతం చేసుకున్న ఘనత బొల్షివిక్లది. కానీ రష్యా విప్లవం విజయవంతం కావడానికి ముందు వందేళ్ల చరిత్ర పేజీలను తిరగేస్తే తప్ప ఇది పూర్తిగా అర్థం కాదు.ఆ పుటల్లో బోల్షివిక్‌లకు ముందు నరొడ్నిక్‌లు కనపడతారు. వారికంటే ఇంకా ముందుకెళ్తే డిసెంబ్రిష్టులు కనపడతారు. వారి తిరుగుబాటు, వారు పడ్డ కష్టాలు, ఆ తిరుగుబాటుదారుల భార్యలు చేసిన సాహసోపేతమైన పాత్ర కనపడుతుంది. అలాంటి డిసెంబ్రిష్టుల గురించి సంపూర్ణంగా వివరించిన మొదటి తెలుగు ప్రయోగాత్మక నవల ఈ "డిసెంబ్రిష్టు ఖైదీ". ప్రజల కలను కనడమే విప్లవకారుల నేరం.

ఆ నేరానికి జార్లు వేసే శిక్షలు భరించలేనంత బాధగా వుంటాయి. ఎట్లంటే రైతులు బానిసత్వం నుండి విముక్తి కావాలని సెర్గీ ఆశయంగా పెట్టుకున్నాడు.అందుకు తన పాత్రను క్రియాశీలకంగా పోషించాడు. ఒక గొప్ప తిరుగుబాటు వల్ల తనకు జైలు శిక్ష పడిరది. అంతకుముందే సెర్గీ సైనిక జనరల్ కదా, ఆయనకు పడ్డ శిక్ష మామూలు శిక్ష అనుకుంటే పొరపాటే. ఆయన్ని రష్యాకు చాలా దూరంగా సైబీరియాలో పడేశారు. అప్పటికే ప్రభు వంశ రాకుమారి మరియతో తన పెళ్లి అయ్యి కొడుకు కూడా ఉన్నాడు. ఆ మరియ తన భర్త కోసం వెళ్తూ వేల టన్నుల దుఃఖంతో జ్ఞాపకాలను నెమరేసుకుంటుంది. ఈ వలపోతతోనే నవల మొదలౌతుంది.

మరియ పాడిన సొనటాల వింటూ సెర్గీ మైమరిచాడు. అట్లనే స్పష్టమైన విషయ అవగాహన కలిగిన సెర్గీనీ మరియ ప్రేమించింది.వారి ముచ్చట్లు ప్రధానంగా సాహిత్యం, కళలు, జార్ల నిరంకుశత్వాన్ని గురించి సాగేవి.సెర్గీ ఒక అడుగు ముందుకేసి జార్ల తీరు మారాలంటే ఏం చేయాలో చెప్పేవాడు.అది మరియకు ఆసక్తికరంగానూ,కొన్నిసార్లు భయంగానూ అనిపించేది. అందుకేనేమో భర్త అంటే ఇష్టాన్ని రెట్టింపుగా పెంచుకుంది. ఇంకా భర్త సెర్గీ గురించి చెప్తూ %ొా%సైనిక జనరల్ గా వున్న సెర్గీ అతని మిత్రులు బోరోధిన్ యుద్ధం ముగిశాక కోసాక్కు రైతుల ఇండ్లల్లో బస చేశారు.అప్పుడే ఈ బానిస రైతులను ఆచరణను చూసి చైతన్యమయ్యారు.వారి పోరాటాల వల్లనే రష్యా నెపోలియన్ తో జరిగిన అనేక యుద్ధాల్లో గెలవగలిగిందనీ గుర్తు చేసుకున్నారు.కానీ నేటికీ ఈ రైతులు, పేదలు మాత్రం ఇంకా బానిసత్వంలో మగ్గుతుండడం చూసి చలించి తన మనస్సులో దృఢమైన ఆశయాన్ని ఏర్పరుచుకున్నారు.ఇంకా సైనికుల పట్ల కూడా చిన్నచూపు కలిగిన జార్ల ను వ్యతిరేకించడం పనిగా పెట్టుకున్నారు.

"దేశ ప్రేమికునికేం జరుగునో తేలుతుంది ఇకముందు/ ఎవరి దాడి ఫలించునో శత్రువులపై మునుముందు. నిరంకుశ పాలకుడే లక్ష్యం నా యందు" అని ఓ కవి రాసిన కవిత ను మరియకు తన మార్పుకు కారణంగా వినిపిస్తాడు.సాహిత్యమంటే ఇద్దరికీ ఇష్టం.

ఇంకా సాహిత్యం గురించి చెప్తూ "సాహిత్యం మన జీవితాల్ని విశాలంగా చేస్తుంది,కేవలం స్వార్థ బుద్ధితో జీవించే జనం ఆలోచనల్ని, సాహిత్యం విశాలంగా ఆలోచించడం నేర్పుతుంది" అని చెప్తాడు.

ఇంతటి విశాల దృక్పథం కల్గిన సెర్గీ ఏం చేశాడు. ఆయన ప్రభు వంశ మిత్రులను కలిశాడు,కొందరు రైతు సైనికులను కలిశాడు. వారితో బానిసత్వ రద్దుకు జరిగే తిరుగుబాటులో భాగమవ్వాలని నిర్మాణాలు చేసేవాడు.భిన్నాభిప్రాయాలు తలెత్తిన చోట తన వాగ్ధాటితో పరిష్కరించేవాడు. ఆ విధంగా రక్షణ సంఘం, సంక్షేమ సంఘం గానూ, అది మళ్ళీ ఉత్తరాధి సొసైటీ, దక్షిణాది సొసైటీలు గాను మారి చేసిన కృషిని వివరిస్తాడు.వారిలో తలెత్తిన రాజ్యాంగ రహిత రిపబ్లికనిజం,రాజ్యాంగ సహిత రిపబ్లికనిజం గురించి సిద్ధాంత చర్చ చేసి ఎక తాటిపైకి తేవడంలో,యుక్రెయిన్ లోని విప్లవ సంస్థలను వాటి ఐక్యత కోసం తను, పెస్తేల్ చేసిన కృషిని గురించి చెప్తాడు. నిర్మాణాత్మకంగా ఇంకా బలపడక ముందే,తమ తదుపరి కార్యాచరణపై అందరూ ఒక స్పష్టమైన అవగాహనతో రాకముందే అనుకోని సందర్భంలో ఒక తిరుగుబాటు చేశారు.ఇందులో నాయకత్వం వెనుకడుగు వేసింది.ఐనా తమకు జార్లు పట్ల వున్న వ్యతిరేకతతో కొందరు ముందుకెళ్ళి వీరత్వంతో పోరాడారు.మొట్ట మొదటి సారి గానీ కొద్ది క్షణాల్లో దేశం ప్రజల పరం కాబోతుందనుకునే దశలో కథ అడ్డం తిరిగింది.తిరుగుబాటు విఫలమైంది.జార్ నికోలస్ ఆ సైనికులందరిని సైబీరియా జైల్లో బంధించాడు.ఐదుగురికి అతి దారుణంగా ఉరి శిక్ష విధించాడు.పరిస్థితులు తారుమారయ్యాయి.కట్టు బట్టలతో సెర్గీ అరెస్ట్ అయ్యాడు. జీవిత ఖైదు పడిరది.


ఈ వార్త తెలిసి మరియ తల్లడిల్లింది.తన భర్త ఇక తిరిగిరాడని మరో పెళ్లి చేసుకొమ్మని మరియ నాన్న, కుటుంబీకులు వేధించసాగారు.కానీ వాటిని ఎదురించి మరియ సెర్గీ కోసం బయలుదేరుతుంది.తన కష్టంలోను భాగమవుతానంటుంది. తనకోసం ఐదు వేల మైళ్ళ దూరం దాటి జైల్లో చావు బతుకుల్లో వున్న తన భర్తను చేరింది.మళ్ళీ నూతనంగా తనలో ప్రాణాన్ని నింపింది.బతకాలని ఆశను రగిల్చింది. అందుకే సెర్గీ తన ఆశయాన్ని గుర్తు చేసుకున్నాడు. అందుకు మరియనే కారణమని నిత్యం గుర్తు చేసుకున్నాడు. ఆమె వచ్చిన తర్వాత మరెందరో వారి భర్తల కోసం వచ్చారు.

తమ అస్థిత్వము వదులుకొని భర్తల కోసం అక్కడికి వచ్చిన వారిని కూడగట్టి నాణ్యమైన ఆహారాన్ని అందించడంలో, సౌకర్యాలను కలిగించడంలో, బట్టలను అందించడంలో, అక్కడి నుండే మాస్కో, సెయింట్ పీటర్స్ బర్గ్‌లో వున్న తమ మిత్రులకు బంధువులకు ఉత్తరాలు రాసి డబ్బును సేకరించి వారి భర్తల అవసరాలను తీర్చేవారు. ఖైదీల హక్కులను కాపాడడం ప్రభుత్వాల బాధ్యత. కానీ అది పట్టించుకోకుండా వారికి ఎలాంటి సౌకర్యాలు ఇవ్వకుండానే ఇనుప గనుల తవ్వకం, వెండి గనుల తవ్వకంలో టార్గెట్లు పెట్టి మరి వేధించే వారు. ఆ సందర్భంలో ఈ డిసెంబ్రిష్టుల భార్యలు అందించిన సేవల వల్లనే వాళ్ళు ప్రాణాలతో బయట పడగలిగారు. ఇది భార్యలు చేసిన పోరాటం. చరిత్ర పేజీల్లో వీరి కృషి గొప్పది.

సెర్గీ మరో రూపం ఇంకా ఆశ్చర్యపరుస్తోంది. ప్రభు వంశ సైనిక జనరల్‌గా, ప్రేమికుడిగా, తిరుగుబాటుదారుడిగా, ఖైదీగా, చివరగా రైతుగా మారిన తీరును చూస్తాం. జైలు జీవితం తర్వాత మళ్ళీ ప్రవాస జీవితం గడపాలని జార్ వేసిన శిక్ష. అందుకు తను యురిక్ గ్రామంలో రైతుగా మారాడు. కూరగాయలను పండిరచడం, బంగాళాదుంపలు, దోస కాయలు, పుచ్చకాయలు, గోధుమ పంటలు పండిరచడమే కాదు. అధిక దిగుబడులను తెచ్చేలా విత్తనాలను తయారుచేశాడు. తన జీవితం చివరాఖరకి చేరుతుండగానే రష్యాలోనే కాదు యావత్ యూరోప్ అంతటా స్వేచ్ఛ, స్వాతంత్ర్య పోరాటాలు మొదలుపెట్టాయి. రష్యాలో కూడా ఆయా వర్గాల జాతుల ఆకాంక్షలతో ఉద్యమాలు పెల్లుబుకాయి. వ్యవసాయ సోషలిజం అంటూ నరోద్నిక్‌లు వచ్చారు. జార్లను చంపడమే పనిగా పెట్టుకున్న వీరిలో నుండే "భూమి పంపిణీ జరగాలని, ఊహాజనిత సోషలిజం కాదు శాస్త్రీయ సోషలిజం వైపు నడవాలని అది మార్క్సిజంలో వుందని ప్లేహనొవ్ వచ్చాడు. తొలి మార్క్సిస్ట్‌గా పరిచయమై తన భావజాలాన్ని రష్యాలో వ్యాప్తి చేస్తూ నరోద్నిక్‌ల నుండి రెండో పాయను ఏర్పాటు చేశాడు. ఈ క్రమంలో రష్యాలో వర్గాలు ఏర్పడుతాయి. రైతులు, కార్మికులు విప్లవ శక్తులుగా ఏర్పడుతాయి. ఇది గమనించిన లెనిన్ కార్మిక వర్గ విముక్త పోరాట సంఘం పెట్టీ అనేక కార్మిక వర్గ పోరాటాలు నిర్వహిస్తాడు. ఇస్క్రా పత్రికతో ప్రజల,కార్మికుల ఆశయాలను బలంగా వినిపిస్తాడు.తన రచనలతో మార్క్సిజాన్ని విప్లవం దిశగా నడిపిస్తాడు. పెట్టుబడి దారీ వ్యవస్థ యొక్క అత్యున్నత దశ అయిన సామ్రాజ్యవాదాన్ని బోల్షివిజంతో ఓడిరచి రష్యాను విప్లవ పథంలో నడిపిస్తాడు.

ఈ పోరాటం వెనుక డెసెంబ్రిష్టుల త్యాగం వున్నదని ఆ వీరుల పోరాటాలను స్మరించుకోవాలని లెనిన్ డిసెంబ్రిష్టుల గురించి మాట్లాడడం మనస్సును చైతన్యపరుస్తుంది. ఈ నవలలో మరి కొన్ని వీరోచిత గాథలు,ఎన్నెన్నో మనస్సును మెలిపెట్టే సంఘటనలు, బంధాలు వున్నాయి. ఈ తరం కూడా రష్యా చరిత్రను సులభంగా అర్థం చేసుకునేలా వుంటుంది. ప్రజల్లోకి చేరిన ఏ ఉద్యమం ఐనా విజయం సాధించక తప్పదు. దానికోసం గత గుణపాఠాలు స్వీకరించడంలో, తగిన ఎత్తుగడలు నిర్మించడంలో నాయకత్వ పటిమ అవసరం. అందుకు సరైన అధ్యయనం అనివార్యం. ఇలాంటి రచనలు ప్రతి తరానికి అవసరం. ఆయా కాలాల్లో అవసరమైన చోట డిసెంబ్రిష్టుల స్ఫూర్తిని కొనసాగించవల్సిందే.

## సాహిత్యం ప్రపంచీకరణ అమానవీయతను




సామ్రాజ్యవాదం, ప్రపంచీకరణ మన జీవితాల్లోకి చొచ్చుకొని వచ్చి మనకు తెలియకుండానే మనల్ని ప్రభావితం చేస్తున్నాయి. ఈనాటి జీవితాలని దాన్ని నడిపిస్తున్న చలన సూత్రాలను అర్థం చేసుకోవడం కష్టం. అర్థం చేసుకుని వీటిని కథలుగా మలచుకోవడం మరీ కష్టం. అందుకని సమాజం గురించే కాకుండా, ఆ సమాజం వెనుక ఉన్న శక్తుల్ని గురించి కూడా తెలుసుకోవడం అవసరం. సామాజిక బాధ్యతను గుర్తించిన రచయితలు మాత్రమే అలాంటి కథలను రాయగలరు. ఇలాంటి రచయితల్లో వివిన మూర్తి ఎప్పుడూ ముందు వరుసలో ఉంటాడు. ఇతర రాజ్యాల మీదికి దండయాత్ర చేసి వారిని నిర్మూలించి, తమ సామ్రాజ్యాన్ని విస్తరించుకోవడంతో సరికొత్త నాగరికత వెలిసిందని చరిత్రకారులు నమోదు చేస్తారు. కానీ దాని వెనుక ఉన్న అన్యాయం, అమానుషం, ఘోరమైన హత్యాకాండ కనిపించకుండా పోతుంది. చరిత్ర ఎప్పుడూ విజేతల పక్షానే నిలుస్తుంది. ఎప్పటికప్పుడు కొత్తగా కనిపెట్టిన ఆయుధాలు విజయాన్ని, ఆధిక్యతను తెచ్చి పెడతాయి. నీ ఆయుధమే నాగరికత. నీకు గిట్టని వాళ్ళని అనాగరికులని, దుర్మార్గులని, ప్రజా కంటకులనే పేరుతో తరిమేయవచ్చు. నాశనం చేయొచ్చు. అనాది నుంచి ఇదే కొనసాగుతోంది. ఆర్యుల దండయాత్ర మొదలు మహాభారతంలోని ఖాండవ దహనం వరకు ఎన్నో ఉదాహరణలను చూడొచ్చు. ఆధునిక కాలంలో ప్రపంచంలోనే అజేయ శక్తిగా రూపొందిన అమెరికా రాజ్య స్వభావంలో, వియత్నాం మొదలుకొని ఇరాక్‌పై చేసిన దండయాత్రలలో ఇదే యుద్ధ నీతి కనబడుతుంది. ఒకప్పుడు మతం కోసం జరిగిన యుద్ధాలు ఇప్పుడు వనరుల దోపిడి కోసం జరుగుతున్నాయి. ఇది అందరికీ తెలిసినా తెలియనట్టే నటించడం ఓ విషాదం. ఈ వ్యంగ్య కథనాన్ని 'కృష్ణ స్వప్నం' కథలో చూడవచ్చు. రాజులు పోయినా, నియంతలు మారినా, ప్రజాస్వామ్యం వచ్చినా దోపిడీ నిరాటంకంగా కొనసాగుతూనే ఉంది. బలవంతుడు బలహీనుడిని దోచుకుంటూనే ఉన్నాడు. పాలకులు, పీడితులు అనే స్పష్టమైన విభజనను ఇప్పుడు మనం చూడవచ్చు. మేకలు ప్రజలు. అధికారం, నాయకత్వం ముసుగు వేసుకున్న దోపిడీదారులు పులులు. పులులను, మేకలను ఒకే రేవులో నీరు తాగించడం అసంభవం. కాలం మారుతున్న కొద్దీ, అభివృద్ధి జరుగుతున్న కొద్ది దోపిడీ స్వభావం మారుతుంది. రకరకాల రూపాల్లో దోపిడీదారులు బయలుదేరుతారు. మేకల తరఫున నాయకత్వం వహించిన వాళ్లు పులులతో రాజీ పడతారు. లేదా లోపాయికారీగా కలిసిపోతారు. స్వాతంత్రం రావడం అంటే అధికార మార్పిడి జరగడమే. పీడనకు తెల్లదొరలు పోయి నల్ల దొరలు వచ్చారు. స్వపరిపాలన, అభివృద్ధి, దేశభక్తి పేరిట ప్రజలను ఏమార్చి వాళ్లను దోచుకోవడం మరింత సులభతరమైంది. మేల్కొన్న ప్రజలు వాళ్ళ నాయకులను వాళ్లే తయారు చేసుకుంటాం అనడంతో కొత్త శకం ప్రారంభం అవుతుందనే ఆశావాదంతో 'సమవర్తి' కథ ముగుస్తుంది.

వలసలు, ఆక్రమణలు, యుద్ధాలు చేసి సామ్రాజ్యవాదం విస్తరించింది. ఇప్పుడు ఇతర దేశాలకు వెళ్లి యుద్ధాలు చేసి, ఆ దేశాలను పరిపాలించాల్సిన అవసరం లేదని డబ్బు బలంతో, ఇతర దేశాలను రిమోట్ కంట్రోల్ పద్ధతిలో చాలా సులువుగా పరిపాలించవచ్చని నూతన సామ్రాజ్య వాద దేశాలు తెలుసుకున్నాయి. వాళ్ల పెట్టుబడిదారీ తత్వాన్ని ప్రోత్సహించడానికి, ప్రచారం చేయడానికి అంతర్జాతీయ సంస్థలు ఏర్పడ్డాయి. సామ్రాజ్యవాదం యొక్క తత్వం మారిపోయి ప్రపంచీకరణ పేరుతో ముందుకు వచ్చింది. దీనివల్ల దాదాపు 150 సంవత్సరాలు పోరాడి కార్మికవర్గం సాధించుకున్న అన్ని హక్కులూ పోయాయి. దాదాపు అన్ని ఉత్పత్తి రంగాలూ ప్రైవేటు పెట్టుబడిదారుల చేతుల్లోకి మళ్లాయి. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారుకు, కార్మికులకు మధ్య ఉన్న సంబంధాల గురించి 'పాడుకాలం' నవలిక చర్చిస్తుంది. వారిద్దరి మధ్య ఉన్న శత్రు వైరుధ్యాలను వివరిస్తుంది. మీనాంబికా ఇండిస్ట్రీస్‌కు కొత్తగా మేనేజర్‌గా వచ్చిన గంగూలీకి, పాత మేనేజర్ అంబలగన్‌ను కార్మికులు చితకబాదితే, వాడు పారిపోగా ఆ పోస్ట్ తనకిచ్చారని తెలుసు. ముందుగా కార్మికుల ఐక్యతను దెబ్బతీయాలనుకుంటాడు. ఫోర్‌మెన్లను, ఇన్చార్జీలను పిలిచి కార్మికులను కంట్రోల్ చేయాల్సిన బాధ్యతను గుర్తు చేస్తాడు. పదిమంది సూపర్వైజర్‌లను బాగా చూసుకుంటే వాళ్ళు 1200 మందిని పిండి పనిచేస్తారని అతని నమ్మకం. కార్మికులను మచ్చిక చేసుకోవడానికి ఓటి పద్ధతిని ప్రవేశపెడతాడు. ఓటి మీద యజమాని గంగోలిని ప్రశ్నిస్తే 'కార్మికుడు ఓటీ ఆశతో మామూలు సమయంలో రికార్డు పని చేయించగలిగితే మనకి లాభం కాదా! ప్రపంచంలో ఏం జరుగుతున్నది తెలుసుకునే సమయంలో కూడా రోజుకి 12 గంటలకు పైగా ఫ్యాక్టరీలో ఉంచితే మనకి లాభం కదా. వాళ్లని జీతభత్యాల కోసం మాత్రమే పోరాడేవాళ్లుగా మార్చడంలో ఆధునిక పెట్టుబడిదారుడు ఎంత విజయం సాధించాడో, వాళ్లని ఎన్ని గంటలు కట్టిపడేసి మరమనుషులుగా మార్చడంలోనూ అంత విజయం ఉందని' నచ్చ చెబుతాడు. కార్మికులు డబ్బుల కోసం పడే పాట్లు, తాగుడు లాంటి అలవాట్లతో ఇంటిని సరిగా నడప లేకపోవడం- అప్పులు, చీటీలు, తాగుడు గొడవలు, ఓటీలు, ప్రమోషన్లకై చేసే ప్రయత్నాలను ఇలా కార్మికులకు సంబంధించిన అన్ని విషయాలను ప్రస్తావిస్తూ వివిన మూర్తి ఈ నవలిక రాశారు. సరళీకృత ఆర్థిక విధానాలు కార్మికుల జీవితాల్ని అతలాకుతలం చేశాయి. ప్రైవేటైజేషన్ శరవేగంగా అమలవడంలో పెట్టుబడిదారుల దోపిడీకి అడ్డూఅదుపూ లేకుండా పోయింది. మారుతీ కంపెనీ ఉద్యోగస్తులు ప్రైవేటైజేషన్ ప్లాన్స్‌ని వ్యతిరేకిస్తూ సమ్మె చేస్తుంటారు. దానిపై రామోస్ మోటార్స్ జనరల్ మేనేజర్ గంగూలీ మాట్లాడుతూ... ఎంప్లాయిస్‌కి ఉద్యోగ భద్రత మీద ఆందోళన సహజం. అయితే ప్రైవేటు పరిశ్రమల కింద మాత్రమే బతకతప్పదని వారు గ్రహిస్తారు.

## వాళ్లకి కావాల్సింది అదే..!



ఆదివాసులు అడవులు విడిచి పోవాలి
రైతు భూమి విడిచి పోవాలి
వ్యవసాయం కనుమరుగై పోవాలి
వాళ్లకి కావాల్సింది అదే..!
గ్రామ గ్రామాలు ఖాళీ అయిపోవాలి
కూలీలు వలసలు పోవాలి
చేనేత కార్మికులు చెదిరిపోవాలి
కార్మిక హక్కులు కాల రాయాలి
వాళ్లకి కావాల్సింది అదే..!
కడలి పుత్రులు కనుమరుగై పోవాలి
చేతి వృత్తుల వారు చితికి పోవాలి
చిన్న చిల్లర వ్యాపారస్తులు
నష్టాల ఊబిలో కూరుకు పోవాలి.
వాళ్లకి కావాల్సింది అదే..!
ఉపాధికై వెతుక్కోవాలి
యువత ఉన్న ఊరు వదిలి పోవాలి
నిరుద్యోగం ఆత్మహత్యలు పెరిగి పోవాలి
వాళ్లకి కావాల్సింది అదే..!
విద్యా, వైద్యం, వ్యాపారమై పోవాలి
బాల్యం బందీ అయిపోవాలి
వికాసం క్షీణించిపోవాలి
వాళ్లకి కావాల్సింది అదే..!
అజ్ఞానం, మతత్వం పెరిగిపోవాలి
మనుషుల్లో లౌకికతత్వం తగ్గిపోవాలి
కుల, మత, ప్రాంతీయ తత్వాలు పెరిగిపోవాలి
వాళ్లకి కావాల్సింది అదే..!
ఓటుకు నోటు రాజ్యంలో
అవినీతి, కుంభకోణాలతో
స్విస్ బ్యాంకు ఖాతాలు
డబ్బులతో నిండిపోవాలి
మా ఏలుబడి దశాబ్దాల తరబడి సాగిపోవాలి
కూడు, గూడు, గుడ్డ
విద్య, వైద్యం, ఉపాధి కావాలని నిలదీస్తే..
మా పాలనపై నిందలు వేస్తే.. ఎదిరిస్తే ..ఉద్యమిస్తే ..
ఉద్యమకారులు జైల్లో మగ్గిపోవాలి
వాళ్లకి కావాల్సింది అదే..!
వాళ్లకి కావాల్సింది అదే..!

## సూర్యుడు పూసే కాలం

తొంగి చూడు కిమ్మనక
చూడు చూస్తూ ఉండు చాలాసేపు
ఏదో తీగలా ఏ విశ్వాంతరాళంలోంచి
వచ్చి పడుతుంది మదిలో
అల్లుకుపోతుంది మెల్లిగా నరాల్లో
కాసేపు నాట్యం ఆడి ఒక రూపాన్ని
వెలుగులోకి తెస్తుంది
దాన్ని చేత్తో తాకకు
హదయానికి కిరీటంలా చుట్టు!
పాట పాడు బాటలో వెళ్తూ వెళ్తూ
మధ్యాహ్నాలు ఒకలా రాత్రులు ఒకలా
అన్ని గుమిగూడి వస్తుంటాయి
అవన్నీ నీ లోపలవే నీ లోలోపలివే
ఎవరెవరో నేర్పినవి నూరిపోసినవి!
ఇక ఆగి ఒక మేకపిల్లకు
కొమ్మల లేత ఆకులు తినిపించు
రాలిన పళ్ళను ఏరుకొని
నువ్వా సేద తీరు
తల కింద కళ్ళు పెట్టుకుని...
మళ్లీ ఏదో తడుతుంది
ఏదో తగులుతుంది
టక్కున మెదలాడుతుంది
అప్పుడు లేచి సమకూర్చుకుంటావు!
ఆ అల్లికలను నిశితంగా
ఒక్కొక్కటిగా నెమరు వేసుకోవడం
మలచడం ఆకారంగా
వాటి నుంచి ఇంకోదాన్ని
తీసుకురావడం సృజించడం...
ఎన్నో చుట్టూ కనిపించవు
తిరుగాడుతున్నప్పుడుజి
కేవలం చక్షువులకు
గుడ్లు పొదగబెట్టినట్టు



పెట్టాలి వెచ్చగా వాటిని
అవి నారు కావాలి
వాటికి సూర్యుడు పూయాలి!
ఎన్ని గడపలు దాటిపోతావు
ఏ సముద్రాలు ఈదుతావో
కాలాన్ని పయ్యలా చేసుకుని తిరుగుతూ
స్థలాన్ని కప్పుకుని ఢకొొడుతూ
సౌరమండల వదనంపై.. కాంతి వేగంతో!!

# పాతాళ గుహ



**ఆబాలగోపాలాన్నీ అలరించిన కాశీమజిలీ కథలను.. 1930వ దశకంలో మధిర సుబ్బన్న దీక్షితులు రచించారు. మణిసిద్ధుడనే యతి కాలినడకన కాశీయాత్ర చేస్తూ.. తన వద్దనున్న మణి సహాయంతో, దారిమధ్యలో అనేక దేశాల విశేషాలు తెలుసుకుని.. గోపాలకుడితో చెప్పిన కథలే ఈ కాశీమజిలీలు. 12 సంపుటాలుగా వచ్చిన ఈ కథల్లో.. ప్రస్తుతం మీరు చదవబోతున్నది 10వ భాగంలోని కథ.కన్యాకుబ్జాన్ని తాళధ్వజుడు అనే రాజు పాలిస్తున్నాడు. అతనికి అనేకమంది కుమారులు ఉన్నారు. వారిలో పెద్దవాడి పేరు వీరవర్మ. రెండోవాడు సుధన్వుడు. పదహారేళ్ల వయసువాడైన వీరవర్మ.. ఒకనాడు తమ్ముడితో కలిసి తండ్రిని చూడటానికి వచ్చాడు.**

“తండ్రీ! నేనిప్పుడు ధనుర్వేదమంతా చదివాను. దాని ఫలం ఎలా ఉంటుందో తెలుసుకోవడానికి దిగ్విజయ యాత్ర చేయాలని అభిలాష కలిగింది. అందుకు మీ అనుమతి కోరుతున్నాను” అని అడిగాడు.

కుమారుని కోరిక విని, వారి తల్లి తల్లడిల్లింది.

“కుమారా! యువరాజుగా పట్టభద్రుడివై ఇంటి వద్దనే సుఖంగా ఉండకుండా.. ఇలా అందరితోనూ కయ్యానికి కాలుదువ్వడం ఎందుకు? దిగ్విజయ యాత్ర అంటే మాటలా!? మహాశూరులతో పోరు చేయాల్సి వస్తుంది. శత్రువులకు జాలి ఉండదు. అయినా జయాపజయాలు దైవాయత్తాలు! బాబూ! యుద్ధానికి పోవద్దు” అని నచ్చజెప్పబోయింది. కానీ, తాళధ్వజుడు కానీ, వీరవర్మ కానీ ఆమె మాటలను అంగీకరించలేదు.

“రేపటి రోజున రాజు కాదగినవాడు ముందుగానే తన వీరపరాక్రమాలను లోకానికి తేటతెల్లం చేయడం అవసరం. దిగ్విజయ యాత్ర తప్పకుండా చేయాల్సిందే! నీకు ఆరునెలలు సమయం ఇస్తున్నాను. నీతో కూడా నీ పెద్ద తమ్ముడైన సుధన్వుడిని తీసుకుని వెళ్లు. చతురంగ బలాలతో తరలి వెళ్లండి. తూర్పుదిక్కున నీ కీర్తిపతాకను ఎగురవేసి రా.. జయోస్తు!” అన్నాడు రాజు.

వీరవర్మ, సుధన్వుడు తల్లిదండ్రులకు నమస్కరించి బయల్దేరారు. తూర్పుదిక్కున ఉన్న అంగ వంగ కళింగ రాజ్యాలలో చొరబడి.. ఆయా పాలకులను శరణాగతులను చేసుకున్నారు. తమ సార్వభౌమత్వాన్ని వారిచేత అంగీకరింప చేశారు. తండ్రి విధించిన గడువు సమీపిస్తుండటంతో ఇద్దరూ ఇంటిముఖం పట్టారు.

సేనలతో కలిసి వస్తూ ఒక అరణ్యం మధ్యలో విడిది చేశారు. అది ఒక రుషిగారి తపోవనం. ఆ సంగతి తెలియని సేనావాహిని.. అది మామూలు అరణ్యమే అనుకుని, చెట్లకొమ్మలను విరిచేస్తూ.. పూలు %--% పళ్లను రాల్చేస్తూ.. అంతా చిందరవందర చేసేశారు.

అంతలో అక్కడికి ఒక మునికుమారుడు వచ్చి, వారిపై ఆగ్రహావేశాలు ప్రదర్శించ సాగాడు.

వీరవర్మ అతనికి నమస్కారం చేసి.. “స్వామీ! ఇది మీ తపోవనమని తెలియక ఇక్కడ విడిది చేశాం. మీరు శాపానుగ్రహ సమర్థులు. మమ్మల్ని క్షమించండి” అని వేడుకున్నాడు.

అప్పుడు శాంతించిన మునికుమారుడు.. “మా గురువుగారు ఇక్కడికి దగ్గరలోనే ఉన్నారు. మీరు ఆ మహాత్ముని వద్దకు వచ్చి, తప్పు ఒప్పుకొని వెళ్లండి. లేకపోతే ముప్పు రాగలదు” అన్నాడు.

ఆ మాటలకు అంగీకరించిన వీరవర్మ.. వినీత వేషాన్ని ధరించి ఒంటరిగా, గురువు వద్దకు వెళ్లాడు. రుద్రాక్షమాలలు ధరించి, భస్మ లేపనుడైన ముని పాదాలకు సాష్టాంగం చేసి.. “మహాత్మా! నేను తాళధ్వజుని కుమారుణ్ని. నా పేరు వీరవర్మ. మా సేన తెలియక మీ తపోవనాన్ని చిందరవందర చేసింది. మీరు ప్రసన్నులై, మా తప్పు మన్నించాలని కోరుతున్నాను” అన్నాడు.

“నువ్వు తాళధ్వజుని కుమారునివా?! మీరెవరో తెలియక మా శిష్యుడు మిమ్మల్ని అదిలించినట్లు ఉన్నాడు. పోనివ్వు. ఇదీ మంచిదే! ఈపూట మా ఆతిథ్యం స్వీకరించి, రేపు వెళ్లవచ్చు” అన్నాడు ఆ ముని. దాంతో వీరవర్మ మనసు తేలికపడింది.

“రాకుమారా! అదే నా తపోవన శైలం. ఎన్నెన్నో అద్భుతాలకు నిలయం. ఆ కొండమీదనున్న గుహలో నిలిచి చూస్తే ఇంద్రాది దిక్పాలకుల నగరాలు కనిపిస్తాయి. ఇంకా ఆ కొండపైన అనేక వినోదాలు ఉన్నాయి. నా శిష్యుడు నీకవన్నీ చూపిస్తాడు. వెళ్లి చూసి రా.. ఈలోగా భోజనాదికాలు సిద్ధం చేయిస్తాను” అని చెప్పాడు ముని.

వీరవర్మకు మనసులో ఇష్టం లేకపోయినా, కాదంటే మునిగారికి ఎక్కడ కోపం వస్తుందో అని ఒప్పుకొన్నాడు. తన తమ్ముణ్ని, సేనలను అక్కడే విడిది చేయమని చెప్పి.. శిష్యుడితో కలిసి కొండపైకి మెట్ల మార్గంలో వెళ్లాడు. శిష్యుడు ఆ పర్వతం మీద అనేక వింతచెట్లను, పూలను చూపిస్తూ ఒక గుహ వద్దకు తీసుకువెళ్లాడు. దానిముందు ఒక గోపురం ఉంది. పెద్దపెద్ద కవాటాలు మూసి ఉన్నాయి.

“ఏమిటిది స్వామీ! ఏదైనా సౌధద్వారమా.. గుహాముఖమా? దీనిలో ఎవరైనా ఉన్నారా?” అని అడిగాడు వీరవర్మ.

అందుకు మునికుమారుడు.. “మా గురువుగారు చెప్పిన గుహ ఇదే! దీనిలోకి వెళ్తే దిక్పాలకుల నగరాలు కనిపిస్తాయి. రాకుమారా! ఈ తలుపులు బలశాలులు కానీ తీయలేరు. కొంచెం సాయంపట్టు” అన్నాడు.

వీరవర్మ అతణ్ని తప్పుకోమని చెప్పి, ఒక్కతోపుతో తలుపులు తెరిచాడు. లోపల విశాలంగా ఉంది. గోడలు చిత్ర విచిత్రమైన ప్రతిమలతో నింపి ఉన్నాయి.

“స్వామీ! ఈ బొమ్మలే దిక్పాలకులా?!” అని ప్రశ్నించాడు వీరవర్మ.

“కాదు రాజపుత్రా! అదుగో.. ఆ బల్లమీద నిలబడి చూస్తే ఆ విశేషాలన్నీ కనిపిస్తాయి. దానినెక్కి చూడు” అని చెప్పాడు మునికుమారుడు.

వీరవర్మ ఒక్క ఉదుటున బల్లపైకి ఎక్కాడు. అంతలో పక్కనే అమర్చిన మీట ఒకటి గుబేలుమని సడలింది.

ఆ బల్ల భూగర్భంలోకి జారిపోసాగింది. అదో పెద్ద సొరంగం. గుండ్రంగా, నునుపుగా.. పట్టుకోవడానికి ఏ ఆధారం లేకుండా ఉంది. కన్ను పొడుచుకున్నా ఏమీ కనిపించని చీకటి.

అంతూదరీ ఏమీ లేని అగాధంలో పడిపోతున్నాడతను. గట్టిగా అరిచినా ప్రయోజనం ఏమీ కనిపించలేదు. తల తిరుగుతున్నది. ఏమీ ఆలోచించ లేకపోతున్నాడు. కొంతసేపటికి స్పృహతప్పింది.ఆ బల్ల అలా ఎంతసేపు అగాధంలోకి జారిపోయిందో తెలియదు. చివరికి అతడున్న రాతిబల్ల రెండుగా విడిపోయింది. వీరవర్మ ఒక ఇసుక పరుపుమీద పడ్డాడు. అక్కడొక రాక్షసుడు ఉన్నాడు. ప్రాణం కడబట్టి ఉన్న వీరవర్మ నెత్తిమీద ఒక గదతో మోదబోయాడు. అంతలో లంబోదరి అనే రాక్షసి వచ్చింది.

“ఆగు.. ఆగరా కుంభా! ఆ మానవుణ్ని చంపవద్దు” అని వారించింది.

“దేవీ! ఈ కళేబరంలో ఇంకా ప్రాణం ఉంది. వీణ్ని పూర్తిగా చంపి రాజుగారి వంటశాలకు తీసుకుపోవాలి కదా!” అని ప్రశ్నించాడు కుంభుడు.

దానికి లంబోదరి.. “కుంభా! మన సేనాని నరాంతకుల వారి ఇల్లాలిప్పుడు చూలాలిగా ఉన్నది. ఆమెకు పాపం తాజా నరమాంసం తినాలని కోరికగా ఉందట. ఎల్లుండే ఆవిడగారి సీమంతం. ఆనాటికి ఎలాగైనా తాజా మాంసం సంపాదించమని నరాంతకుల వారు నన్ను ఆదేశించారు. వీణ్ని అక్కడికి పంపిద్దాం. కానీ, ఇప్పుడే చంపితే ఎల్లుండికి శవం కుళ్లిపోతుంది. అందువల్ల వీణ్ని ఇలాగే తీసుకుపోయి వారికి అప్పగించు. నీకు మంచి బహుమానం దొరుకుతుంది. రాజుగారు కనుక అడిగితే, ఇవాళ ఏ కళేబరమూ శిలాయంత్రం నుంచి పడలేదని చెప్పుకో!” అని బోధించింది.

కుంభుడు సరేనంటూ వీరవర్మను ఒక తట్టలో వేసుకుని, నెత్తిన పెట్టుకుని బయల్దేరాడు.

ఆ రాజ్యాన్ని పాలించే రాక్షసరాజు పేరు వజ్రకంఠుడు. అతని కూతురు పద్మసేన. ఆమె తన చెలికత్తె అయిన ద్విజటతో కలిసి, ఉద్యానంలో విహరించి ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో.. దైవవశాత్తూ వీరవర్మను తట్టలో పెట్టుకుని వెళ్తున్న కుంభుడు కనిపించాడు. రాజకుమారిని చూడటంతోనే కుంభుడు పక్కకు తొలగిపోవడానికి ప్రయత్నించాడు. అతని వాలకం కనిపెట్టిన రాజపుత్రిక.. అనుమానంతో దగ్గరికి పిలిచింది.

“ఎవరు నువ్వు? ఆ గంపలో ఏముంది? నీ ముఖం చూస్తుంటే ఏదో దాస్తున్నావని తెలుస్తున్నది. నిజం చెప్పు” అని నిలదీసింది పద్మసేన.

వాడు గజగజా వణుకుతూ.. “తల్లీ! నేను మీ దాసుణ్ని. శిలాయంత్రాన్ని కాపాడే లంబోదరికి అనుచరుణ్ని. ఆమె చెప్పిన పనినే నెరవేరుస్తున్నాను” అని చెప్పాడు.“ఆ తట్టలో ఏముందో చూపించు!?” అని అడిగింది పద్మసేన.

ఆ రాక్షసుడు గంప కిందపెట్టాడు. పైమూత తీశాడు.

మేలిమి బంగారు వర్ణంలో మెరిసిపోతున్న వీరవర్మను చూసి పద్మసేన కన్నులు విప్పారాయి. అతని అవయవ సౌష్టవం అచ్చెరువు కలిగించింది.

“అయ్యయ్యో! ఇతనింకా ప్రాణంతోనే ఉన్నట్లున్నాడు. వీణ్ని ఇలా నొక్కిపెట్టావేమిరా?! బయటికి తీయి” అని ఆజ్ఞాపించింది.

కుంభుడు అతణ్ని తట్టలోనుంచి బయటికి తీశాడు. రాకుమార్తె అశ్వశకటంలో పడుకోబెట్టాడు.“ఓరీ! రాజుగారు తినాల్సిన మాంసాన్ని నువ్వు వేరేచోటికి తరలించబోయావు. ఇదెంత పెద్ద అపరాధమో తెలుసా?! మా రాకుమారి మంచిది కాబట్టి నీకు ఆపద గడిచింది. ఈ విషయం ఎక్కడా చెప్పకు” అని కుంభుణ్ని బెదిరిస్తూ శకటాన్ని ముందుకు పోనిచ్చింది పరిచారిక ద్విజట.

ఇద్దరూ కలిసి వీరవర్మను అంతఃపురంలోకి చేర్చారు. అతని ఒంటికి చమురు పట్టించి.. సందులు కదిలించారు. వేడినీళ్లతో కడిగారు. మెత్తని శయ్యపైకి చేర్చి.. గోరువెచ్చని పాలను కొద్దికొద్దిగా పట్టించారు.అలా ఎన్నిరోజులు సేవలు చేశారో తెలియదు. చివరికి అతనికి స్పృహ వచ్చింది.తన పక్కనే ఉన్న పద్మసేనను చూసి.. “నేనెక్కడున్నాను.. సుకుమారీ! నువ్వెవరు? ఇది స్వర్గమా!? నీవు అప్సరవా!?” అని ప్రశ్నించాడు.అందుకు పద్మసేన నవ్వి.. “ఆర్యా! ముందుగా మీరెవరో తెలియచేయండి. తరువాత మా గురించి చెబుతాను” అన్నది.“నేను భూలోకవాసిని. తాళధ్వజుని కుమారుణ్ని. నన్ను వీరవర్మ అంటారు. దిగ్విజయ యాత్రనుంచి తిరిగి వస్తూ ఒక మునీశ్వరుని శాసనం ప్రకారం చిత్రకూటమెక్కి, భూగర్భంలోకి జారిపోయాను. నాకు అంతవరకే జ్ఞాపకం ఉంది. తరువాత ఏం జరిగిందో తెలియదు. అతను నిజమైన మహర్షే అయితే.. ఇది దిక్పాలకుల నగరాల్లో ఒకటి కావాలి. నువ్వు దేవకన్యవు కావాలి” అని పలికాడు వీరవర్మ.

“రాజపుత్రా! నువ్వు మోసపోయావు. ఇది ఊర్ధ్వలోకం కాదు. సప్త పాతాళ లోకాలలో మొదటిదైన అతల లోకం. దీని పాలకుడైన వజ్రకంఠుడు మా తండ్రి. ఆయన భూలోకంలో ఒక బోనువంటి యంత్రాన్ని ఏర్పాటుచేశాడు. అక్కణ్నుంచి ఇక్కడివరకు ఒక సొరంగాన్ని తవ్వించాడు. దానికి అలంబసుడనే రాక్షసుణ్ని కాపలాగా నియమించాడు. వాడు మునివేషం ధరించి, అక్కడికి వచ్చే మనుషులను ఆ యంత్రంలో ఎక్కించి, సొరంగంలో తోస్తాడు. అందులో పడినవారు సగం ప్రాణం కోల్పోయి, ఈలోకాన్ని చేరుకుంటారు. అలా పడ్డ మానవులను మావాళ్లు వండుకు తింటారు” అని వివరంగా చెప్పింది పద్మసేన.ఆ మాటలు నమ్మశక్యంగా అనిపించలేదు వీరవర్మకు.

“నువ్వు రాక్షస స్త్రీవా?! ఇంత సుకుమారంగా ఉన్నావు. పైగా నామీద దయచూపించి, బతికించావు ఎందుకు?!” అని ప్రశ్నించాడు.

“నా తండ్రి రాక్షసుడే కానీ, మా తల్లి అప్సరజాతికి చెందినది. నాకు రాక్షసజాతి అంటే సుతరామూ ఇష్టం లేదు. మావాళ్లు నాకు స్వయంవరం చాటించారు. రేపో మాపో పెళ్లికొడుకులు నాకోసం రానున్నారు. కానీ నేను మిమ్మల్ని చూడగానే వరించాను” అని చెప్పి తలవంచుకుంది పద్మసేన.

కొద్దిసేపటివరకు వీరవర్మ ఏమీ మాట్లాడ లేకపోయాడు. కొద్దిసేపటి తరువాత మంచం మీదనుంచి లేచి కూర్చున్నాడు.

“సుందరీ! నేనిక్కడికి వచ్చి సుమారు ఎన్ని రోజులై ఉంటుంది?” అని ప్రశ్నించాడు.

“మీ కాలమానానికి మా కాలమానానికి సుమారుగా పక్షం రోజుల తేడా ఉంటుంది. మా కాలమానం ప్రకారం రెండురోజుల కిందటే మిమ్మల్ని ఇక్కడికి తీసుకువచ్చాను” అని చెప్పింది పద్మసేన.

“అలా అయితే ఆ బిలంలో పడి ఎన్నిరోజులు కిందికి జారానో కదా!”.. స్వగతంగానే పైకి అనుకున్నాడు వీరవర్మ.

సరిగ్గా అదే సమయానికి.. వీరవర్మ సోదరుడైన సుధన్వుడు శిలాయంత్రంపై జారి, ఇసుక పరుపుమీద పడ్డాడు. వెంటనే జాగరూకుడైన కుంభాసురుడు రాతిగదతో సిద్ధమయ్యాడు. ఇది వరకు లాగానే లంబోదరి వాణ్ని వారించింది. “ఒరేయ్! వాడు ప్రాణాలతో ఉన్నాడో లేదో చూడు” అన్నది.

# తీకు తీర లేవరా..


పంద్రాగస్టుకు వర్షం అడ్డొచ్చేది కనుక.. మా బళ్లో జనవరి 26 వేడుకలు గొప్పగా చేసేవారు. తరువాతి రోజుల్లో స్కూల్ డేనూ బాగా జరిపేవారు. వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, పాటల పోటీలు.. వారంరోజుల ముందునుంచీ జరిగేవి. ఆటల పోటీలు కూడా అంతే! రెండు వారాల ముందునుంచే హడావుడి మొదలయ్యేది.మాబడిలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో.. మెయిన్ బిల్డింగ్ సరిపోయేది కాదు. ఊరివాళ్ల సహకారంతో నిర్మించిన ఓ పొడవాటి గుడిసెలో ఎనిమిదో తరగతి రెండు సెక్షన్లూ జరిగేవి. బయటి ప్రపంచం కనిపించేది గనుక మాకూ ఆ గుడిసే అద్భుతంగా ఉండేది. ఓ పొడవైన గుడిసెలో ఇండోర్ పోటీలు జరిగేవి. పోటీలు అయ్యేటప్పుడు మాకు మధ్యాహ్నం క్లాసులు ఉండేవి కావు. లంచ్ అవగానే.. ఆటలు మొదలు పెట్టేవారు. పోటీల విషయానికొస్తే ఒక్క పాటల్లో తప్ప.. నేను అన్నిట్లో పేరు ఇచ్చేదాన్ని. ఇలా అనేకంటే.. ముందు మా టీచర్లే నాపేరు రాసేవారు. వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో నాకే ఫస్ట్ ప్రైజ్ వచ్చేది. పోటీలున్న రోజుల్లో క్లాసులు పెద్దగా జరిగేవి కావు గనుక, లంచ్ అవర్లో ఇంటికి వచ్చి మరికొంత సేపు బిందాస్‌గా గడిపేవాళ్లం.

ఓసారి ఇలాగే ఇంటికి వచ్చాం. అక్క తొమ్మిది, నేను ఎనిమిదో తరగతిలో ఉన్నాం. అక్క స్నేహితులందరూ ఇంటికొచ్చారు. అమ్మ పెట్టిన కిచిడీ తిని.. ఇంటి వెనుక పెరట్లోకి దౌడు తీశాం. నేను నా సహజ లక్షణం ప్రకారం జామచెట్టు ఎక్కాను. ఆ చెట్టు ఏడాది పొడవునా విరగకాసేది. అక్క ఫ్రెండ్స్ అందరికీ పండ్లు తెంపి కిందికి విసిరేశాను. అందరూ కబుర్లు చెప్పుకొంటూ దూరంగా ఉండగా.. ఒక్క రోజారాణి అనే పక్కూరి అమ్మాయి మాత్రం ఆ చెట్టు కిందినుంచి కదల్లేదు. “రమా! నువ్వు చెట్టు దిగేదాన్క ఇక్కడ్నే ఉంట తియ్యి” అని నన్ను సంతోషపెడదామని చూసింది. నేనేం ఉబ్బిపోలేదు. “ఏంగాదు తియ్యి. నేను ఈ చెట్టు రోజుకు పదిసార్లు ఎక్కుత, దిగుత. కావాల్నంటే నువ్వు కూడా పో అక్కా!” అన్నాను. అక్క ఫ్రెండ్స్‌ను మనం కూడా ‘అక్కా!’ అనుట ధర్మమే కదా! ఆమె వదల్లేదు. అవీ ఇవీ మాట్లాడి చివరికి “రమా ఇవ్వాళ ఉపన్యాస పోటీల ఏం మాట్లాడుతవోయ్!” అని అడిగింది. అలాంటి విషయాల్లో నా సోయిలో నేనుండను. అడిగింది కదా.. అని నేను ప్రిపేర్ అయిన మ్యాటర్ అంతా నోటికి చెప్పేశాను. ఆ తరువాత చూడమని నా నోట్‌బుక్ కూడా ఆమెకు ఇచ్చాను. “అబ్బ! మంచిగ ప్రిపేర్ అయినవు గదబ్బా! నీకే ఒస్తది ఫస్ట్‌ప్రైజ్!” అని నన్ను మెచ్చుకున్నది. ఆ తర్వాత స్కూల్‌కి వెళ్లాం. మధ్యాహ్నం ఒంటిగంటకు వక్తృత్వ పోటీ మొదలైంది. అంశం.. ‘స్వాతంత్ర్యోద్యమంలో నా అభిమాన దేశ నాయకుడు’



అనుకుంటా. ముందు పదో తరగతి వాళ్లు, తరువాత తొమ్మిదో తరగతి వాళ్లు, ఆ తరువాత మా వంతు.. అంటే ఎనిమిదో తరగతి. కొందరు కాగానే.. ‘రోజారాణి, నైన్త్ ఏ’ అని పిలిచారు. వెంటనే మన సోదరి నడుచుకుంటూ వెళ్లి, మొత్తం నా పాయింట్స్ అన్నీ.. వరుసక్రమం కూడా మార్చకుండా చెప్పేసింది. గాంధీ మహాత్ముడు.. దక్షిణాఫ్రికాలో రైలు పెట్టెలోనుంచి బయటికి వెళ్లగొట్టబడటం, స్వదేశానికి రావడం, సహాయ నిరాకరణోద్యమం, దండి మార్చ్, రౌండ్ టేబుల్ సమావేశాలు, సత్యాగ్రహం, సబర్మతి ఆశ్రమం, అహింసే ఆయుధం.. ఇలా చెబుతూ పోతుంటే నేను తెల్లబోయి, ఆశ్చర్యపోయి, దిగ్భ్రాంతి చెంది.. ఎన్ని పర్యాయ పదాలున్నాయో అవన్నీ పొంది.. విభ్రమతో చూస్తూ ఉండిపోయాను. ఈ లోగా మనకూ కొద్దిమంది ద్రోణాచార్యులు ఉంటారు కదా! ఆ ముందు రోజు క్లాస్‌లో నేను చెప్పిందంతా ఆమె మాట్లాడుతుంటే.. ‘అరె! రమ స్పీచ్ ఈమె మాట్లాడుతున్నదేంది?!’ అనుకున్నారట. గాంధీ గురించి నేను చెబుదామనుకున్నవి ఇంకేమీ మిగల్లేదు. ఇంక నా బొంద.. నేనేం చెబుతాను? చెప్పినా ఆమె చెప్పిన తరువాత అవే చెబితే నాది కాపీ అవుతుంది. నాకు ఒకటే టెన్షన్! నేనేం చెప్పినా మా టీచర్లు.. ‘ఇదేనా నువ్వు నేర్చుకున్నది?’ అంటారేమోనని. అంత ఇదిలోనూ నాకు రోజారాణి తెలివికీ, జ్ఞాపకశక్తికీ ముచ్చటేసింది.నాకు ఒక్క ఇరవై నిమిషాలే టైం మిగిలింది. ఒక్క వేలు చూపించి బయటికి వచ్చి.. మాదే కాక పై తరగతులవాళ్ల ఉపవాచకాలు (నాన్ డిటైల్డ్ బుక్స్) కూడా తెచ్చుకుని ‘ఝాన్సీ లక్ష్మీబాయి’ గురించి కొంత సమాచారం సంపాదించాను. నా జన్మనామం ఝాన్సీ మరి! నా పేరు పిలవడానికి కొద్దిగా ముందు వచ్చి కూర్చున్నాను. నా పేరు పిలవగానే వెళ్లి ఝాన్సీ రాణి గురించి మాట్లాడాను. ఆమె పేరు మనూ తంబే అనీ, యుద్ధవిద్యలు నేర్చుకోవడం, భర్త చనిపోవడం, కొడుకును వీపుపై కట్టుకుని యుద్ధానికి వెళ్లడం.. ఇలా అప్పటికప్పుడు నేర్చుకున్నవన్నీ మాట్లాడేశాను. మొత్తానికి ఏదో ‘కలిపి కొట్టరా కావేటి రంగా!’ అన్నట్టయింది నా పని. చివరికి నాకు సెకండ్ ప్రైజ్ వచ్చింది. ఆ తరువాత మా అభిమాన గురువు వరదారెడ్డి సార్ నిజనిర్ధారణ జరిపి, విషయమంతా తెలుసుకున్నారు. ఆ అమ్మాయిని పిలిచి మందలించారు. పాపం.. ఆమెకు ప్రైజ్ కూడా రాలేదు. నన్ను పిలిచి.. “ఎందుకురా! అడిగినోళ్లకు, అడుగనోళ్లకుఅందరికీ చెప్పుడు? ఇప్పుడు జూడు, ఆ పిల్ల జెయ్యంగ నీకు ఫస్ట్ ప్రైజ్ రాకుండ బాయె! ఇంకొకసారి జెప్పినవంటే చూడు!” అని కోప్పడ్డారు. నేను ఏమాత్రం పశ్చాత్తాపం చెందకుండా.. “మనకు తెల్సింది నలుగురికి చెప్పాల్నని మీరే చెప్పిన్రు గద సార్!” అన్నాను. “నీ ఖర్మ!” అని తల కొట్టుకున్నాడు ఆయన. మా అక్క రోజారాణికి క్లాస్ పీకిందట. ‘ఎహె! నేను రమను ఉత్తగనే అడిగిన! నేను కూడ శాన రాసుకొని నేర్చుకున్న!’ అన్నదట. “ఎందుకు చెల్లే! నువ్వు నన్ను పిలిస్తె అప్పుడే దాన్ని మాతోపాటు దూరంగ తీసుకొని పోదును!” అని అక్క నన్ను కూడా తగురీతిలో మందలించింది. నేను అలాంటప్పుడు.. ‘స్పీచ్ ఈజ్ సిల్వర్, సైలెన్స్ ఈజ్ గోల్డ్!’ సూక్తిని పాటిస్తూ, వీలైనంత అమాయకంగా మొహం పెట్టి మాట్లాడకుండా ఉంటాను.

# దెబ్బకు దెబ్బ



మొగులుమీద పల్లెల ముప్పై ఇండ్లు ఉంటయి. అన్ని ఇండ్లకు ఒక్కటే కిరాణ దుకునం ఉంది. ఆయినె ఆడింది ఆట.. పాడింది పాట.. శెప్పింది ధర.. ఇచ్చిందే మాలు! ఆయినెను మాట అనడానికి లేదు. అట్లని సామాను కొనకుంట ఉండలేరు. ఆని ఇకమతులు.. జోకుట్ల గోల్‌మాల్ అన్ని దెలిశినా.. ఒక్కటే దుకునమాయె! ఊరోల్లంత గప్‌చిప్‌గ ఉందురు. కాదంటె ఉప్పుకారం గౌనాల్నన్నా అడివిలకెల్లి ఆరేడు కోసులు నడిశి పోవాలె. ఆ ఊల్లెనే రాయబోసు అనే ఒక ముసలాయినె గూడ ఉంటుండె. ఆయినెకు జెరంత కండ్లు మస్కమస్క గనిపిత్తయి గని.. సర్వం దెల్శినోడు. సర్వం జూశినోడు. రెండు మూడు బర్లున్నయి.

పాలు, పెరుగు అమ్ముకుంట ఆల్ల కుటుంబం బతుకుతాంది. దీలె పండుక్కు పోలెలు జేసుకుందామని కొత్త కోడలు పిల్ల అడిగితే.. బెల్లం దెబ్బమని దుకునంకు వోయిండు రాయబోసు. రాయబోసుకు కండ్లు జరంత మస్కగ కనిపిత్తయని దుకునపాయినెకు దెలుసు. కిలో బెల్లం ఇయ్యిమంట రాయబోసు అడుగంగనే.. కండ్లు కనవడయని ముప్పావు కిలో బెల్లం జోకి, కిలో అంట ఇచ్చిండు. రాయబోసు వోతుంటే.. “తాతా! పండుక్కు ఇంట్ల నెయ్యడుగుతాండ్లు! ఓ కిలో అంత నెయ్యి వంపు” అంట జెప్పిండు. “అట్లనే!” అంట రాయబోసు ఇంటికి వోయి.. నెయ్యి జోక్కోని దెచ్చిచ్చిండు. నెయ్యి గిన్నెను కాంటకేశిన దుకునపాయినె.. “అగో! గిది ముప్పావు కిలోనే ఉంది” అనంగనే, “మా ఇంట్ల బాట్లుగీట్లు ఉంటయా బిడ్డా! నువ్విచ్చిన బెల్లానికే మా కోడలు ఎత్తుగట్టి నెయ్యిచ్చింది. బెల్లం కిలంతుంటె నెయ్యి గూడ కిలంతనే ఉంటది” అంట జెప్పిండు. తేలు గుట్టిన దొంగోలె.. నోరు మూస్కోని రాయబోసుకు పైసలిచ్చిడు దుకునపాయినె.

# మహేంద్రజాలం టక్కుటమారం

**రత్నాకర నగర మహారాజు చనిపోగా.. శరభుడు అనే వ్యక్తి ఆ రాజు దేహంలోకి పరకాయ ప్రవేశం చేశాడు. అతణ్ని వంచించడానికి ఇంద్రజాల విద్య తెలిసిన భద్రుణ్ని ఆశ్రయించింది యువరాణి కాంతిసేన. దాంతో రాజు దేహాన్ని విడిచి శరభుడు వేరొక యువకుడి దేహంలోకి మారిపోయాడు.దరత్నాకర నగరానికి రాణిగా కాంతిసేన పట్టాభిషిక్తురాలైంది. అప్పటివరకూ చెలికత్తెగా ఉన్న కేసరిణి.. మంత్రిమండలిలో చోటు సంపాదించింది. మహారాజు మరణ రహస్యాన్ని తన ఇంద్రజాల విద్యతో ఛేదించిపెట్టాడు భద్రుడు. పరకాయ ప్రవేశంతో తమ రాజ్యంలో అలజడికి కారణమయ్యాడు శరభుడు. ఆ తరువాత శాలివాహనుడనే యువకుడి దేహంలోకి మారాడు. వాళ్లిద్దరినీ అడ్డు తొలగించుకోవాలని, వారి విద్యలను తాను సంగ్రహించాలని కాంతిసేన నిర్ణయించుకుంది. కానీ, ఆమె ప్రయత్నంలో శంతనుడు.. పాపం ఒక పావులా మారాడు. భద్రుడితో శంతనుడికి ముందునుంచీ స్నేహం ఉంది. ఇప్పుడు కొత్తగా శాలివాహనుడితో కూడా స్నేహం మొదలుపెట్టాడు. ఇద్దరికీ కాంతిసేనపై మోజుంది. వాళ్లిద్దరినీ ఆమెతో కలిపేందుకు కేసరిణితోపాటు శంతనుడు కూడా సహకరించాడు.**



కాంతిసేన వాళ్లిద్దరినీ వరించినట్లే కనిపించింది. అయితే ముందుగా ఒక షరతు పెట్టింది. దానిప్రకారం వాళ్లు తమ విద్యలను ఆమెకు ధారపోయాలి. ఆమె షరతు విని భద్రుడు, శరభుడు కూడా ముందుగా కలవరపడ్డారు. ఆ విద్యలు ఒకసారి వేరొకరికి ఇచ్చేస్తే.. ఇక తమకు ఉపకరించవు. అయినా కాంతిసేనను పెళ్లాడాలనే కోరికతో.. భద్రుడు తన ఇంద్రజాల విద్యను, శరభుడు పరకాయ ప్రవేశ విద్యను కాంతిసేనకు ధారపోసేశారు.మరునాడే పెళ్లిముహూర్తం పెట్టిస్తానని, ఇద్దరికీ వేర్వేరుగా మాటిచ్చిన కాంతిసేన.. వాళ్లకు ద్వీపాంతరవాస శిక్ష విధించింది.

వాళ్లిద్దరితోపాటుగా అనుకోకుండా శంతనుడు కూడా నౌకలో ఎక్కాల్సి వచ్చింది.నడిమంతరంగా వచ్చిన విద్యలు రెండూ వచ్చినట్టే పోయాయని శరభుడు, భద్రుడు విచారించారు. దుష్టులతో సహవాసం చేసినందుకు తగిన ఫలితం లభించిందని శంతనుడు బాధపడ్డాడు.

ఆ నౌక కుశద్వీపంలో ఆగింది. అక్కడ దిగగానే నరమాంస భక్షకులు వారిని చుట్టుముట్టారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ముగ్గురూ పరుగులు మొదలుపెట్టారు. వాళ్ల అదృష్టం బాగుండి.. సమయానికి ఆ ద్వీపాన్ని ఏలే కుశధ్వజుడనే రాజు అక్కడికి వేటకు వచ్చాడు. వీళ్లను రక్షించి, కోటకు తీసుకువెళ్లాడు.తన కొడుకైన వీరసేనుణ్ని పిలిచి%ౌా% "పుత్రా! వీళ్లు ముగ్గురూ జంబూద్వీపం నుంచి వచ్చారు. ఒక మోసగత్తె వల్ల తమ ఇంద్రజాల, పరకాయ ప్రవేశ విద్యలను పోగొట్టుకున్నారు. నువ్వు మహేంద్రజాల విద్యా నిపుణుడివి కదా! వీళ్లకు తగిన న్యాయం చేయగలవా?!" అన్నాడు.

వీరసేనుడు అంగీకరించాడు. ముగ్గురినీ వెంటబెట్టుకుని, రత్నాకర నగరానికి చేరుకున్నాడు. తన మహేంద్రజాల విద్యతో ఒక ఉద్యానవనం కల్పించుకుని, దానిలో మహేంద్ర భవనం నిర్మించాడు. నగరంలో విశేషాలు తెలుసుకురమ్మని కొందరు సేవకులను పంపాడు. భద్రుడు, శరభుడు, శంతనుడు ముగ్గురూ కూడా యోగుల్లా గడ్డాలు పెంచి, ఉద్యానంలో తపస్సు చేసుకుంటున్నట్లు నటించసాగారు.

నగరి వెలుపల కొత్తగా ఉద్యానం వెలిసినట్లు చారుల వల్ల కాంతిసేనకు తెలిసింది. తన ప్రియసఖురాలైన కేసరిణిని పిలిచి, విశేషాలు తెలుసుకుని రమ్మని పంపింది. కేసరిణి వస్తూనే యోగుల వేషాల్లో ఉన్న ముగ్గురినీ గుర్తుపట్టింది. వాళ్లను మాటల్లో పెట్టి, మాయచేసి.. వచ్చినవాడు వీరసేనుడని, మహేంద్రజాల విద్యా నిపుణుడని తెలుసుకున్నది. తిన్నగా వీరసేనుని వద్దకు వెళ్లి, తాను మహారాణి కాంతిసేన పంపగా వచ్చానని చెప్పి.. కొన్ని కానుకలు సమర్పించింది.

వీరసేనుడు వాటిని అంగీకరించకుండా.. "మీరు బ్రాహ్మణ ధనాన్ని అపహరించారు. మీవంటి పాతకుల పూజ మేము అంగీకరించం. వాళ్ల సొత్తు వాళ్లకిచ్చి వేయండి. లేదంటే బలాబలాలు చూసుకుందామని మీ రాణికి నా మాటగా చెప్పు" అన్నాడు.అప్పుడు కేసరిణి యుక్తిగా.. "మీరు ఒకవైపు వాదనే విని తీర్పు చెబుతున్నారు. మా కాంతిసేన చక్కనిది. స్త్రీలలో రత్నం వంటిది. రత్నం నిజానికి మీవంటి రాజుల వద్ద ఉండాలి. వాళ్లు ముగ్గురూ గులకరాళ్ల వంటివాళ్లు. తమ విద్యలను ఎరవేసి, తన రాజ్యాన్ని కాజేయాలని చూశారు. అందుకే తగిన రీతిగా దండించింది. మీరొక్కసారి ఆమెను చూడండి. ఆమె పుణ్యం ఫలిస్తే మీరే ఆమెకు తగిన భర్త కాగలరు" అంటూ అతనికి ప్రీతి కలిగేలా మాట్లాడింది.

**అప్పటికి వీరసేనుడు ఏ సమాధానమూ చెప్పలేదు.**

మరునాడు కాంతిసేన సఖులతో కలిసి వీరసేనుడు నిర్మించుకున్న భవంతికి సమీపంలో ఒక ఉద్యానవనం కల్పించి, దానిలో విహరించ సాగింది. దానిని ఇంద్రజాలంగా గ్రహించిన వీరసేనుడు, తన మహేంద్రజాల విద్యతో.. జంఝూమారుతం చెలరేగేలా చేశాడు. ఉరుములు, మెరుపులు, పిడుగులతో కుండపోతగా వర్షం కురిపించాడు. ఒక్క ముహూర్తకాలంలో కాంతిసేన నిర్మించిన ఉద్యానవనం నాశనం అయిపోయింది.అది చూసిన కాంతిసేన ఈసారి.. అనేక క్రూరమృగాలతో నిండిన అడివిని సృష్టి చేసింది. దానిని చూసిన శరభుడు మొదలైన వారంతా హాహాకారాలు చేశారు.

"భయపడకండి" అని వారితో చెబుతూ.. ఆ మృగాలను వేటాడే జంతువులను సృష్టించాడు వీరసేనుడు. చూస్తుండగానే కాంతిసేన పుట్టించిన జంతువులన్నీ మాయం అయ్యాయి. అప్పుడు కాంతిసేన.. 'అయ్యయ్యో! చూసేవారిని కనీసం ఒక్కరోజుపాటు మాయలో ముంచెత్తే నా ఇంద్రజాలం పనిచేయకుండా పోయిందే?! అతడు సృష్టించిన వనం, జంతువులు చెక్కుచెదరకుండా ఉన్నాయి. నేను చేసినవేమో ధ్వంసమైపోయాయి. ఈ మహేంద్రజాలాన్ని జయించడం శక్యం కాకుండా ఉంది' అని చాలాసేపు ఆలోచించుకుంది.

చివరికి వీరసేనునిలో మదన వికారాన్ని కలిగించేలా కొన్ని మాయలు కల్పించింది. ఎంత వారలైనా కాంతదాసులే కదా! ఆమె రూపురేఖా విలాసాలకు, కురిపించిన హొయలకు వీరసేనునికి దిమ్మతిరిగి పోయింది. అలా అతని మతిచెడగొట్టి, కాంతిసేన తన మందిరానికి తరలి వెళ్లిపోయింది. ఆ రాత్రంతా వీరసేనుడు చెప్పలేని తాపాన్ని అనుభవించాడు. అతనికి ఉపశమనాన్ని అనుగ్రహించే దేవతలా కేసరిణి దిగివచ్చింది.

"ఆర్యా! మీ మహేంద్రజాల విద్యముందు మా మహారాణి విద్యలు ఎందుకూ కొరగావు. తనను గెలిచినట్లే భావించమని, తనను చేపట్టమని మీకు విన్నవిస్తున్నది" అని సందేశం వినిపించింది.

వీరసేనుడు పూర్తిగా కాంతిసేన విసిరిన వలలో చిక్కుకుపోయాడు. ఆమెను చేపట్టడానికి నిశ్చయించుకున్నాడు. ఆనాటి సాయంత్రమే అచ్చంగా తన రూపంలోనే ఉండే ఒక మాయా సుందరిని సృష్టించి.. ఉద్యానానికి పంపింది కాంతిసేన. ఇంద్రజాలానికి, నిజానికి తేడా గుర్తుపట్టలేనంత మోహంలో మునిగిపోయి ఉన్నాడు వీరసేనుడు. కేసరిణి మధ్యవర్తిగా ఉండి.. వారిద్దరికీ గాంధర్వ వివాహం జరిపించింది. పుష్పశయ్య అమరించి, ఏకాంతం కల్పించి వారిమధ్య నుంచి తొలగిపోయింది. వీరసేనుడు కోరికతో ముందడుగు వేసే సమయంలో.. మాయా యువతి మంచం దిగి, దూరంగా నిలబడింది.

"సుందరీ! మనకు కొదవేమున్నది?! వెనుదీయడం దేనికి? నీ కోరిక ఏమిటో చెప్పు" అన్నాడు వీరసేనుడు.

అప్పుడా సుందరి.. "నవమన్మథా! నీకు నిజంగా నెరవేర్చే ఉద్దేశం ఉందో లేదో తెలియకుండా.. నా మనసులోని కోరిక బయటికి చెప్పుకొని నేను పలచన కావడం ఎందుకు?" అన్నది వయ్యారాలు పోతూ.

ఆమె కనుసైగలు అతనిలో సెగలు రేపాయి.

"ఆహా సుందరీ! నేనాగలేను. నిన్నిప్పుడే ధర్మపత్నిగా స్వీకరించాను కదా! నావద్ద ఉన్నది ఏదైనా సరే నీదే. ఇది ముమ్మాటికీ నిజం" అన్నాడు వేగిరపడుతూ. "మీ మహేంద్రజాల విద్య నాకు అనుగ్రహించండి" అని కోరింది మాయా యువతి."అంతేనా.. ఇంత చిన్న కోరిక కోరడానికి సంశయం ఎందుకు? పోయి నీళ్లు తెచ్చుకో. ఇప్పుడే నీకు విద్య ధారపోస్తాను" అన్నాడు వీరసేనుడు ఏమీ ఆలోచించకుండా.

నీరు తెచ్చే నెపంతో మాయా యువతి వెళ్లింది. ఈసారి స్వయంగా కాంతిసేనే వచ్చింది. మహేంద్రజాల విద్యను స్వీకరించింది. అక్కడితో తన ఇంద్రజాలాన్ని ఉపసంహరించింది. వీరసేనుడు తెలతెలబోతుండగా.. అతనికి సాయం చేయడానికి వచ్చిన ముగ్గురితోపాటు చెరసాలలోకి తోయించింది.

"ఒక్క ఆడదాని చేతిలో నలుగురం మోసపోయాం. మన తెలివితేటలు, నేర్చిన విద్యలు ఎందుకూ పనికిరాకుండా పోయాయి" అని భద్రుడు వాపోయాడు.

వీరసేనుడిలో ఇంకా ఆశ చావలేదు. "మిత్రమా! ఎలాగోలా ఈ ఖైదు నుంచి తప్పించుకుపోయే మార్గం వెతికిపట్టుకుందాం. గజదొంగలైన నా మిత్రులు ఇద్దరున్నారు. వాళ్లకు టక్కు %--% టమార విద్యలు తెలుసు. వారిముందు కాంతిసేన ఎందుకూ కొరగాదు. చూస్తుండండి.. ఎలాగైనా వాళ్లను తీసుకొచ్చి, దీనికి ప్రతిక్రియ చేసి తీరతాను" అని ప్రతిజ్ఞ చేశాడు.

కొంతకాలం గడిచింది. కాంతిసేన తండ్రి సంవత్సరీకాలు వచ్చాయి. ఆ సందర్భంలో మహారాణి కొందరు ఖైదీలకు క్షమాభిక్ష పెట్టింది. కారాగార అధికారులు పొరపాటుగా వీరసేనుడిని, మిగిలిన ముగ్గురినీ కూడా విడిచి పెట్టేశారు. ఒక్కక్షణం కూడా ఆలస్యం చేయకుండా వాళ్లు ముగ్గురూ రత్నాకర నగరాన్ని దాటి వెళ్లిపోయారు. వీరసేనుడి సొంత ఊరైన కుశద్వీపాన్ని చేరుకున్నారు. వీరసేనుడు తన మిత్రులైన దొంగలిద్దరినీ రప్పించాడు.

"టక్కరీ! టమారీ! మీరు నాకో ఉపకారం చేయాలి. ఇంద్రజాల విద్యలు నేర్చిన ఒక ఆడది మమ్మల్ని అవమానించింది. మీరెలాగైనా ఆమెను ఎత్తుకు రావాలి. మీ విద్యలు ఎదురులేనివి. ప్రాకారాలు, గోపురాలు, గోడలు, తలుపులు ఏవీ మీ గమనానికి అడ్డం పడవు కదా.. మీరు తలుచుకున్న చోటుకు ఏ ఆటంకమూ లేకుండా వెళ్లిపోగలరు కదా!" అని కోరాడు.

"రాజమిత్రమా! మీ కోరిక నెరవేర్చడం మా తక్షణ కర్తవ్యం" అంటూ వాళ్లిద్దరూ అప్పుడే బయల్దేరారు.

మాయారూపులై మూసి ఉన్న తలుపుల నుంచి, రాతికట్టడాలలో నుంచి కూడా తేలికగా నడుచుకుంటూ.. రాజమందిరంలో ప్రవేశించారు వాళ్లిద్దరూ. అంతఃపురంలో కలకలం రేకెత్తించారు. అంతఃపుర స్త్రీలను భయపెట్టారు. చివరికి కాంతిసేనను చేజిక్కించుకుని, ఆమెతో సహా.. రాజభటుల చేతికి చిక్కకుండా కోట దాటిపోయారు. అతివేగంగా ప్రయాణించి కుశద్వీపం చేరుకుని, వీరసేనుని ముందు ఆమెను నిలబెట్టారు.

ఆమెను చూసి.. "కాంతిసేనను తెమ్మంటే పరిచారికను తెచ్చారేమిటిరా?!" అని వీరసేనుడు విసుక్కున్నాడు."ఈమే ముందుకొచ్చి 'నేనే కాంతిసేనను!' అంటే.. సరిగ్గా విచారించకుండానే తీసుకొచ్చాం. మొత్తంమీద అదెవరో కానీ జిత్తులమారిలా ఉంది. పోనివ్వండి యువరాజా! మరోసారి రత్నాకర నగరానికి వెళ్తాం. మీరు గుర్తులు చెప్పండి.. కాంతిసేనను తప్పకుండా తీసుకువస్తాం" అని టక్కరి, టమారి ప్రతిజ్ఞ చేసి వెళ్లిపోయారు.

ఈసారి వాళ్లిద్దరూ సరైన జాగ్రత్తలు తీసుకున్నారు. కాంతిసేనను పట్టుకుని బంధించి, కోట దాటించారు. అడవి మార్గం గుండా ఆమెతో కలిసి ప్రయాణించ సాగారు. మార్గమధ్యంలో ఒకచోట కాంతిసేన కుప్పకూలిపోయింది. ఆమె శరీరం చల్లబడి, ముఖం వివర్ణమైపోయింది. దేహంలో ప్రాణం పోయింది.'ఇప్పుడేం చేయాలి? ఈ శవాన్ని తీసుకుపోయి యువరాజు ముందుంచాలా?! దీనినిక్కడే పారేసి పోవాలా?!'.. అని తర్కించుకోసాగారు టక్కరి, టమారి.అంతలో వాళ్లను అనుసరిస్తూ వచ్చిన కేసరిణి.. "అయ్యా! ఈమె మా మహారాణి. అయిందేదో అయిపోయింది. మీరీ శవాన్ని అప్పగిస్తే, ఉత్తరక్రియలు నిర్వహించుకుంటాం" అని బతిమాలింది.


టక్కరి, టమారి అంగీకరించారు. ఉత్త చేతులతో వెళ్లి, వీరసేనుడి ముందు నిలబడ్డారు."మీరిద్దరూ మరోసారి మోసపోయారు" అన్నాడు వీరసేనుడు నిర్వేదంతో. "అదేమిటి యువరాజా! భయం వల్ల ఆమె చనిపోవడం మేం కళ్లారా చూశాం" అన్నారు టక్కరి, టమారి."కాదు.. ఆమె పరకాయ విద్యలో ప్రవీణురాలు. బహుశా మీరు చూసిన సమయంలో ఏదో దేహాన్ని ఆశ్రయించి చనిపోయినట్లు నాటకం ఆడి ఉంటుంది. కావాలంటే మీరు మళ్లీ వెళ్లి చూడండి. ఆమె బతికే ఉంటుంది" అని చెప్పాడు. "అదే నిజమైతే.. ఈసారి ఆమె మానుంచి తప్పించుకోలేదు" అని హుంకరించారు టక్కరి, టమారి.

# చెంబులకొద్దీ నీళ్లు ముంచి ఇస్తుంటే.. బడికి పోయినా బాగుండె అని అనిపించింది!

**'బడి ఎగ్గొట్టడానికి ఏం కారణం దొరుకుతుందా!?' అని ఎదురు చూసే నాకు.. గొప్ప అవకాశం లభించింది. ఆ రోజు ఉదయాన్నే.. "ఇవాళ్ల మనింటికి శానమంది పట్వారీలు వొస్తరు. మరి ఇక్కడ్నే తింటరు గావొచ్చు!" అంటూ నాన్న.. అమ్మకు ఓ హింట్ ఇవ్వడం నా చెవిన పడింది. ఇక అంతే! వాన వచ్చేముందు ఆకాశం మబ్బులు కమ్మి, ఎక్కడినుంచో చల్లగాలిని పంపి సంకేతం ఇచ్చినట్లుగా.. మనమూ సిగ్నల్ ఇవ్వాలిగా మరి! పొద్దున్నే నాన్న దగ్గరికి వెళ్లి.. "నాన్నా! నాకు కడుపు నొస్తుంది కొంచెం!" అన్నాను మొహం కాస్త బాధగా పెట్టి. "కొంచెం ఆగినాక అది ఎక్వ అయ్యే అవకాశం కూడా ఉండొచ్చు!".. నవ్వుతూ అన్నది అటుగా వచ్చిన అమ్మ. నాన్న దానికి ఏ మాత్రం స్పందించకుండా, నా పొట్టను మృదువుగా నిమిరి (చిన్నపిల్లల్ని నాన్న అలాగే గారాబం చేసేవాడు).. "బుజ్జీస్! రాత్రి ఏం తిన్నవ్?" అని అడిగాడు. నాకేం గుర్తు లేదు. తిండికి కడుపు నొప్పికి సంబంధం ఉంటుందనే సత్యం, దాని ఆధారంగా నిజనిర్ధారణ చేస్తారనే లౌక్యం.. రెండూ తెలియని అయిదేళ్ల వయసు.**

సరే, ఎలాగైతేనేం.. మొత్తానికి బడి ఎగ్గొట్టాను. పదకొండింటికల్లా ఒకరి వెనుక ఒకరు దాదాపుగా ఇరవైమంది దాకా వచ్చారు. వాళ్లంతా చుట్టుపక్కల ఊర్లనుంచి వచ్చారు. పైగా అప్పట్లో భోజన వసతి కల్పించే హోటళ్లు లేవు. కాబట్టి, వాళ్లు మా ఇంట్లోనే భోంచేస్తారని తెలిసి లోపల్లోపల సంతోషం వేసింది.నాన్న.. వాళ్లు తెచ్చిన దఫ్తరాలు (ఫైల్స్ అనుకుంటా) చూస్తున్నాడు. అమ్మ లోపల వంట చేస్తున్నది. ఒకళ్లిద్దరు ఇంటిముందు వేపచెట్టు కిందా, ఇంటి పక్కన చింతచెట్టు కిందా మాట్లాడుకుంటున్నారు.

ఇంతలో నీళ్లకుండకు బట్టలు తొడిగినట్టున్న ఒకాయన నన్ను చూసి.. "పాపా! అమ్మను కొన్ని మంచినీళ్లు ఇయ్యమని చెప్తవా?!" అనడిగాడు. "ఓ!" అని లోపలికి తుర్రుమన్నాను. నానమ్మ స్నానం చేస్తున్నది. అమ్మ వంటపనిలో తలమునకలై ఉంది. నాకు జాలేసింది. అయినా ఈ పొగ గొట్టాలకు, నీళ్ల కుండలకు అమ్మ నీళ్లివ్వడం ఎందుకు? అనిపించింది. పైగా నేను బడి ఎగ్గొట్టి ఇంట్లో ఉన్నాను. కనుక నీళ్లయినా ఇవ్వడం నా గురుతర బాధ్యత అనుకున్నాను. "అమ్మా! వాండ్లకు మంచినీళ్లట!" అన్నాను. ఎవరూ లేకపోవడం చూసి.. "అయ్యో! నేను మడిగట్టుకొని ఉన్ననే! సరే.. అక్కడ నీళ్లకుండ ఉన్నది. అక్కడ్నే చెంబు ఉన్నది. సగం సగం ముంచి.. గ్లాసులల్ల పోసిస్తవా బిడ్డా!" అన్నది అమ్మ. అమ్మ మాట నెరవేర్చే పనిలో నీళ్లు ముంచి మోసుకెళ్లి ఇచ్చాను. "రెండు జాంబులు తీస్కరాపో!" అన్నాడొకాయన. వెళ్లి రెండు స్టీల్ గ్లాసులు తెచ్చాను. అది మొదలు.. నేను చెంబుల కొద్దీ నీళ్లు ముంచి అక్కడిదాకా వెళ్లడం, వాళ్లు గుటకాయ స్వాహా చేసి ఇవ్వడం. మళ్లీ వెళ్లడం! ఇవ్వడం! 'అయ్యో! బడికి పోయినా బాగుండె' అని మొదటిసారి అనుకున్నాను. చివరికి నీళ్లు మోసీ మోసీ నా కాళ్లు నొప్పి పుట్టినాయి. దాహం వేస్తుంది. నాన్నేమో నా వైపు చూట్టం లేదు. ఆఖరికి ఇక దప్పికి ఆగలేక ఓ గుంజకు చేరగిలబడి.. గ్లాసు తెచ్చుకునే ఓపిక కూడా లేక ఆ చెంబునే నోట్లో కుచ్చుకుని నీళ్లు గటగటా తాగాను. ఒకాయన చూడనే చూశాడు. "అయ్యో! చెంబు ఎంగిలి జేసినావే పిల్లా!" అని ఘోర అపరాధం జరిగినట్టు ఫీల్ అయ్యాడు.మల్లెపువ్వులాగా తెల్లని బట్టలేసుకున్న ఇంకొకాయన.. "శభాష్ బేటీ! మంచి పని జేసినవ్! అయినా అయిదేండ్ల చిన్నపిల్లతోటి మంచినీళ్లు తెప్పిచ్చుడు మనదే తప్పు!" అన్నాడు. నాకాయన బాగా నచ్చాడు. ఇంతలో నాన్న చూసి.. నా దగ్గర ఉన్న చెంబు తీసుకుని పక్కన పెట్టి, వేరే చెంబుతో వాళ్లకు నీళ్లు అందించాడు. ఇంతకీ అప్పుడు అందరూ మంచినీళ్లను గ్లాసు పైకిఎత్తి తాగేవారు తప్ప.. నోట్లోకి కుచ్చుకుని తాగేవారు కాదు. అది పెద్ద తప్పు అన్నమాట. మా ఇంటికి అప్పుడప్పుడూ గిర్దావర్లు వచ్చేవారు. వాళ్లకు కూడా తెగ మర్యాద చేసేవాడు నాన్న. అందులో ఒకాయన రహమాన్ సాబ్. ఈయనకు నిలువ పచ్చళ్లూ, రోటి పచ్చళ్లూ, పులిహోరా, పప్పుచారు లాంటివి చాలా ఇష్టం. ఎప్పుడు వచ్చినా మా ఇంట్లో ఇష్టంగా భోజనం



చేసేవాడు. మా నాన్న దగ్గరుండి ఆయనకు వడ్డన చేస్తుంటే.. "ఎందుకు గా తురకాయనకు నువ్వు ఒడ్డిచ్చుడు?! అన్ని అక్కడ పెడ్తె ఆయనే తింటడు గదా!?" అనేది నానమ్మ. నాన్నమాత్రం.. "గట్లుంటదా?! ఇంటికి ఒచ్చిన అతిథికి మర్యాద చేయొద్దా?!" అనేవాడు.

ఓసారి ఆయన మా ఇంటికి వచ్చి కుర్చీలో కూర్చున్నాడు. నాన్న ఎందుకో లోపలికి వెళ్లాడు. అటుగా వెళ్లిన నన్ను ఆయన దగ్గరికి రమ్మని పిలిచాడు. నేను అనుకోకుండా వెంటనే.. "వెవ్వేవ్వే!" అంటూ వెక్కిరించి, లోపలికి పరిగెత్తాను. నాన్న బయటికి వెళ్లాక ఆయన చెబుతాడేమోనని చాటుగా నిలబడి చూశాను. ఆయన నాన్నతో ఏమీ చెప్పలేదు. నాన్న లోపలికి వెళ్లగానే ఆయన మళ్లీ నా వైపు నవ్వుతూ చూశాడు. నేను మళ్లీ.. "వెవ్వేవ్వే!" అన్నాను. ఇలా ఎందుకో గానీ, ఆయన ఎప్పుడు ఇంటికి వచ్చినా.. నాకు కనిపిస్తే అలాగే వెక్కిరించేదాన్ని. ఒకసారి నాన్న చూసి నన్ను గట్టిగా మందలించాడు. "మాఫ్ కీజియే సాబ్! ఛోటీ బచ్చీ హైనా! కుచ్ నై జాన్తీ! గలత్ హెూ గయా!" అన్నాడు ఆయనతో. "ఫర్వానై! ఇస్‌మే గలత్ క్యాహై? బచ్చీ హై" అన్నాడు రహమాన్ సాబ్ నవ్వుతూ. అమ్మ లోపలికి పిలిచి నాకు క్లాసు పీకింది. ఆ తరువాత ఆయనెప్పుడు వచ్చినా.. నాకు కొన్ని చాక్లెట్లు ఇచ్చి, నాతో కబుర్లు చెప్పించుకునేవాడు.

చాలా ఏళ్ల తరువాత నేను బ్యాంక్‌లో సీఆర్‌ఓగా పనిచేస్తున్నప్పుడు.. ఏదో అకౌంట్స్ పని మీద వరంగల్ కలెక్టర్ ఆఫీస్‌కు వెళ్లాను. కలెక్టర్ గారిని కలిశాక, డీఆర్వో ఛాంబర్‌కు వెళ్లాను. ఆయనతో మాట్లాడుతుంటే, అక్కడే ఓ కుర్చీలో కూర్చున్నాయన నా వైపు తిరిగి.. "ఇప్పుడు కూడా అందర్నీ వెక్కిరిస్తున్నావా బేటీ!" అన్నాడు. 'ఈయనెవరు ఇలా అంటున్నాడు?' అనుకుని చూస్తే.. ఆయన రహమాన్ సాబ్!! "నువ్వు బ్యాంక్ ఆఫీసర్ అయినావంటే శానా సంతోషంగ ఉన్నది. పట్వారి సాబ్ ఎట్లున్నరు?!" అని అడిగారు. ఏమీ అర్థం కాకచూస్తున్న డీఆర్వో గారికి చెప్పారు.. "ఈమె చిన్నప్పుడు నన్ను బాగా వెక్కిరించేది. అఫ్‌కోర్స్ తనకప్పుడు ఐదారేళ్లు ఉంటాయి అంతే!" అని.

రహమాన్‌గారు డీఆర్వోగా చేసి రిటైర్ అయ్యారనీ, ఏదో పెన్షన్ పనిమీద వచ్చారనీ తెల్సింది. డీఆర్వో గారు మా ఇద్దరికీ కాఫీ తెప్పించారు. ఇంటికొచ్చాక నాన్నకు చెబితే.. ఎంత సంతోషించాడో! నిజంగా ఈ ప్రపంచం ఎంత పెద్దదో.. అంత చిన్నది కదా!

# చేపలపెంపకానికి అనువైన జాతులు, వాటి యొక్క ప్రాముఖ్యత





ఇరు తెలుగురాష్ట్రాల్లోని గ్రామీణ ప్రజల ఆర్థిక సామాజికాభివృద్ధికి "సమగ్ర వ్యవసాయ సాగు పద్ధతి" ప్రాముఖ్యమైనదిగా భావించింది ప్రభుత్వం. దీనికి మత్స్యరంగాభివృద్ధి యొక్క పాత్ర ఎంతగానో దోహదపడుతుంది. ప్రస్తుతం మన రాష్ట్రంలో సుమారు ఐదులక్షల హెక్టార్ల పైబడివున్న నీటి విస్తీర్ణం మనదేశంలో అత్యధిక నీటి వనరులన్న రాష్ట్రాలలో తెలంగాణారాష్ట్రం ప్రస్తుతము మూడవస్థానంలో ఉన్నప్పటికీ ఆశించినంత ఉత్పత్తిని సాధించలేకపోతున్నాము. ప్రపంచ దేశాలలో మానవ ఆహార పోషక విలువల కొరతను అధిగమించడానికి అత్యంతవేగంగా అభివృద్ధి చెందుతున్న రంగం మత్స్యరంగం కావున మనప్రభుత్వం ఈ మత్స్యరంగాన్ని గుర్తించి దశ మరియు దిశను నిర్దేశించి, ఉపాధి కల్పనతోపాటు, అత్యున్నత ప్రమాణాలతో అభివృద్ధి అందించి తనదైన పాత్ర రాష్ట్ర స్థూలఉత్పత్తిలో పోషిస్తూ ఉన్న నీటివనరుల ద్వారా అధిక మొత్తంలో ఉత్పత్తి సాధిస్తూ, ప్రస్తుతం ఎనిమిదవస్థానం నుండి ముందంజ వేసే దిశగా చైతన్య పరచడమే లక్ష్యసాధనగా కృషి చేయడమనేది శుభపరిణామం.

మన రాష్ట్ర మత్స్య ఉత్పత్తి మొదటిగా నదులు, రిజర్వాయర్లుల వలన అయితే రెండోది చెరువులు, కుంటలు, ట్యాంక్‌ల మీద ఆధారపడుతుంది. ముఖ్యంగా చిన్నకారు, సన్నకారు రైతులను సంఘటిత పరచి, మత్స్యకారులను, ఆక్వా రైతులను చైతన్యపరచి, మత్స్యరంగానికి అవసరమైన చెరువు నిర్మాణము. చేప పిల్లలు, నీటి యజమాన్యం, చేపల మేత, ఆరోగ్య పరిరక్షణ, మార్కెటింగ్ సదుపాయాలతో పాటు ఋణ సౌకర్యం, సంక్షేమ పథకాలు మరియు మౌలిక వసతులు కల్పించి అంతర్జాతీయ ప్రమాణాలతో సాగుచేసే ఇతర రాష్ట్రాలు, దేశాలకు దీటుగా మన రైతులను సాగులోను మరియు మార్కెటింగ్లోను సమాయాత్తపరచి అధిక లబ్ధి చేకూరే విధంగా ఈ చిన్న ప్రయత్నం చేయడమైనది.

**చేపల సాగులో కార్ప్ చేపలు– సాగు పద్ధతులు :**

ప్రస్తుతం మంచినీటి చెరువులలో కట్ల, రోహు మరియు మ్రిగాల వంటి దేశీయ చేపలు, బంగారు తీగ, అమూర్ కార్ప్, గడ్డి చేప, వెండి చేప వంటి విదేశీ జాతి తెల్ల చేపలు పెంపకానికి అనువైన రకాలు. వీటి యొక్క పెరుగుదల ఎక్కువగా ఉండి రైతులకు మంచి ఆదాయాన్ని సమకూర్చుతాయి. ఇవేకాకుండా మార్పు, పంగాసియస్ వంటి క్యాట్ ఫిష్ రకాలు తిలాపియా మరియు మాంసాహార చేప అయినటువంటి కొరమీను కూడా మంచినీటిలో పెంచడానికి అనువైన రకాలు, చేపలే కాకుండా రొయ్య జాతులైనటువంటి స్కాంపి, వెనామి మరియు టైగర్ రొయ్యలను కూడా మంచినీటి చెరువులలో పెంచవచ్చు

**ముఖ్యమైన చేపల రకాలు :**

ఎ) బొచ్చె (లేబియో కట్ల): ఈ చేప నీటి పై భాగములో తిరుగాడుతూ సహజ ఆహారాన్ని మరియు అనుబంధ ఆహారాన్ని కూడా తీసుకుని 1 సంవత్సరకాలంలో, చెరువులలో 1 కిలో నుండి 2 కిలోల బరువు వరకు పెరుగుతాయి.

బి) రోహు / శీలావతి (లేబియో రోహిటా) : ఈ చేపలు నీటి మధ్యభాగంలో ఈదుతూ సహజ మరియు అనుబంధ ఆహారాన్ని తీసుకొని మొదటి సంవత్సరకాలంలో 750 గ్రా., రెండవ సంవత్సరకాలంలో 2 కిలోల వరకు బరువు పెరుగుతాయి.

సి) మ్రిగాల / మోసు (సిర్రానస్ మ్రిగాల) : ఈ చేపలు చెరువు అడుగు భాగాన తిరుగుతూ అక్కడున్నటువంటి సేంద్రియ వ్యర్థ పదార్థాలను ఆహారంగా తీసుకుంటూ చెరువులలో రెండు సంవత్సరకాలంలో 3 కిలోల బరువు వరకు పెరుగుతాయి.

డి) బంగారు తీగ (సిప్రినస్ కార్పియో) : బంగారు తీగ చేపలు 6 %--% 8 నెలల వరకు నీరు నిలువ ఉండు చిన్న నీటిపారుదల చెరువుల్లో పెంచుటకు అనుకూలంగా ఉంటాయి. 6 నెలల్లో ఇవి 1 కిలో బరువు పెరుగుతాయి.

ఇ) వెండి చేప చందున : ఈ చేపలు నీటి పైభాగంలో ఈదుతూ అచ్చట లభ్యమగు సహజ ఆహారాన్ని తీసుకుంటాయి. ఇవి సంవత్సరకాలంలో 2 కేజీల వరకు పెరుగుతాయి.

ఎఫ్) గడ్డి చేప గ్రాస్ కట్టు : ఈ చేపలు చెరువులోని గడ్డిని, కలుపు మొక్కలను ఆహారంగా తీసుకొని చెరువుగట్ల వెంబడి మరియు చెరువులోని కలుపుమొక్కలను నియంత్రిస్తాయి. ఒక సంవత్సరకాలంలో 2–3 కిలోల బరువును కలిగి ఉంటాయి.

**చేపల పెంపకం పద్ధతులు :**

ఎ) సాంప్రదాయ పద్ధతి : ఇది చాలా ప్రాచీన పద్ధతి, సహజ సిద్ధముగా నీటి వనరులలో చేరిన చేపలను, కొన్ని నెలలు పెరిగిన తర్వాత, చెరువులో నీరు తగ్గినప్పుడు పట్టుకునే విధానము.

బి) విస్తృత పద్ధతి : సంప్రదాయ పద్ధతి కంటే మెరుగైనది. నీటి వనరులలో చేప పిల్లలను వదిలి. తర్వాత సంవత్సరాంతంలో నీరు తగ్గినప్పుడు చేపలను పట్టుకుంటారు.

సి) పాక్షిక సాంద్రత పద్ధతి : విస్తృత పద్ధతి కంటే మెరుగైనది. తక్కువ మోతాదులో ఎరువులు, కృత్రిమ ఆహారం ఇచ్చి చేపల దిగుబడిని పెంచవచ్చును. హెక్టారుకు 2,500–3,500 చేప పిల్లలను వదలవచ్చు. చేపల ఉత్పత్తిని దాదాపు రెట్టింపు లేదా 3 రెట్లు పెంచే అవకాశం కలదు. ఈపద్ధతిలో 2–4 టన్నుల వరకు దిగుబడి సాధించవచ్చు. దాదాపు అన్ని చెరువులు, కుంటలు, చిన్న రిజర్వాయర్లను ఈ పద్ధతి కిందికి తేవచ్చును. సహజ నీటి వనరుల్లో ఈ పద్ధతిలో చేపలు పెంచినప్పుడు నీటి యాజమాన్యంపై రైతులకు ఎలాంటి అదుపు ఉండదు.

డి) సాంద్రత పద్ధతి : ప్రత్యేకంగా నిర్మించిన చెరువుల్లో ఈ పద్ధతిలో చేపలు పెంచుతారు. దీనిలో ఎక్కువ సంఖ్యలో చేప పిల్లలను వదిలి అధిక మొత్తంలో ఎరువులు, కృత్రిమ ఆహారము వినియోగిస్తారు. దాదాపు ఒక ఎకరానికి 5,000–8,000 వరకు చేపపిల్లలను వదలవచ్చును. ఈ పద్ధతిలో నీటి యాజమాన్యం, ఆహార యాజమాన్యం పూర్తిగా రైతు ఆధీనంలో ఉంటుంది. క్రమ పద్ధతిలో చెరువు యొక్క భౌతిక, రసాయనిక స్థితి, చేపల పెరుగుదల మరియు ఆరోగ్యం వంటి విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి హెక్టారునకు 5–9 టన్నుల వరకు దిగుబడిని సాధించవచ్చు. చేపల పెంపకంలో ఉపయోగించే చేప రకాల సంఖ్య, విధానాన్ని అనుసరించి ఈ క్రిందిరకాలైనటువంటి చేపల పెంపకం చేపట్టవచ్చును.

మోనో కల్చర్ : ఈ పద్ధతిలో ఒకే రకం చేపలను పెంచుతారు. సాధారణంగా మాంసాహారులైన చేపలు. ఈ విధానంలో పెంచబడతాయి. అంతేగాక తిలాపియ, రొయ్యలు మొదలైన వాటిలో ప్రత్యేకించి ఆడ, మగ జాతులను విడిగా పెంచే విధానం కూడా అమల్లో ఉంది.

పాలీకల్చర్ : ఈ విధానంలో చేపలతోపాటు మంచినీటి రొయ్యల వంటి ఇతర జాతులను కలిపి పెంచుతారు. దీని వలన అదనపు ఆదాయం పొందే వీలుంది. ఆహారంలో సాధారణంగా ఇచ్చే తవుడు, వేరుశనగ చెక్కతో పాటు రొయ్యలకు అదనంగా నత్తగుల్లల మాంసం, ఫిష్ మీల్ లేదా పెల్లెట్ మేతను ఆహారంగా ఇస్తారు.

మిశ్రమ జాతి చేపల పెంపకం : ఆహారం, స్థలం కోసం పోటీపడని అనేక చేప రకాలను ఈ విధానంలో పెంచుతారు. ఈ పద్ధతిలో చెరువులోని అన్ని స్థాయిల్లో గల ఆహారం పూర్తిగా వినియోగం అవుతుంది. చేపలు వదిలే ముందు చెరువు తయారీకి తగు జాగ్రత్తలు తీసుకోవాలి. చెరువును ఎండ బెట్టాలి. తగు మోతాదులో సున్నం, సేంద్రియ ఎరువులు వాడాలి. కృత్రిమ ఆహారం 2–5% వరకు ఇవ్వవచ్చు. పెంపక విధానాలను అనుసరించి చేప పిల్లలను వదలవచ్చు. ఈ పద్ధతిలో 3, 4 లేదా 6 రకాల వరకు దేశీయ, విదేశీయ రకాల చేపలను కలిపి పెంచవచ్చును. దిగుబడి 5–7 టన్నులు వస్తుంది.

సమగ్ర పద్ధతి : ఈ పద్ధతిలో చేపల పెంపకం, ఇతర వ్యవసాయాధార ఉపాధులతో కలిపి దీని వలన పెట్టుబడులు తగ్గడమే కాక, సహజ వనరులను సమర్ధవంతంగా వినియోగించవచ్చు. రైతులు తమకు ఉన్న వనరుల నుండి అదనంగా ఆదాయం పొందుటకు ఈ పద్ధతి అనువైనది. ఈ పద్ధతి ద్వారా ఈ క్రింది పెంపకాలను చేపట్టవచ్చును.

1. వరి – చేపల పెంపకం
2. కోళ్ళు, బాతులు – చేపల పెంపకం
3. పశువులు (డైరీ) – చేపల పెంపకం
4. ఉద్యానవన – చేపల పెంపకం (లేదా) కాయకూరలు – చేపల పెంపకం

**వేసవిలో చేపల చెరువుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు.!**

మంచినీటి రొయ్యల పెంపకం : మంచినీటి రొయ్యల పెంపకమునకు 'మాక్రోబ్రేకియం రోజన్బర్గ్' అనువైన రకము. దీనినే స్కాంపి అని అంటారు. ఇది వేగముగా పెరిగి, ప్రతికూల పరిస్థితులను తట్టుకొనే శక్తిని కలిగి అన్ని మంచి నీటి వనరుల్లో పెంచుటకు అనుకూలమైన రకము. మంచినీటి రొయ్యల పెంపకము 1990 సంవత్సరములో మనదేశము లోను, 1994 సంవత్సరములో మన తెలుగు రాష్ట్రములలో మొదలైనది. 1994 సంవత్సరములో వచ్చిన తుఫాను, వరదలకు టైగర్రొయ్యలకు వైరస్వ్యాధి సోకటంతో రైతులందరు మంచినీటి రొయ్యలపెంపకంపై దృష్టి సారించడంతో దేశములోనే ఆంధ్రరాష్ట్రము మొదటి స్థానంలో నిలిచినది.

**పెంపకము:**

**స్టాకింగ్ :** పోస్టు లార్వాలను చల్లని వాతావరణములో స్టాకు చేయవలెను. పోస్టు లార్వాలను రవాణా చేయు డబ్బాల నీరు మరియు నర్సరీలలో నీటి యొక్క ఉష్ణోగ్రత మరియు పి.హెచ్. ముందుగా పరిశీలించి వాటి యొక్క వ్యత్యాసము ఎక్కువగా ఉంటే ఉష్ణోగ్రత మరియు పి. హెచ్.లకు నెమ్మదిగా అలవాటు (అక్లిమటైజేషన్) చేయాలి. స్టాకింగ్ సాంద్రత 25–50 పి.యల్./ఒక చ.మీ. వరకు చేయవచ్చును.

అనుబంధ ఆహారము : పోస్ట్ లార్వాకు నర్సరీలలో సహజసిద్ధమైన ఆహారము లభిస్తుంది. అయిన అనుబంధ ఆహారము (క్రంబుల్స్) రొయ్య పిల్లల శరీర బరువుకు సమాన పరిమాణములో మొదటివారము రోజులు, రోజుకు రెండు పర్యాయములు చొప్పున, తర్వాత శరీర బరువుకు 10 శాతము తగ్గకుండా మేత ఇవ్వాలి.

కొర్రమీను చేపల పెంపకము : మంచినీటిలో పెంచదగిన చేప జాతులలో తెల్ల చేపలైన బొచ్చె, శీలావతి, మోసు, బంగారుతీగ, గడ్డిచేప, వెండిచేప వంటి జాతులే కాకుండా, నల్లచేపలైన కొర్రమేను పెంపకానికి అనువైన రకము. కొర్రమీను జాతి చేపలను "మర్రేల్స్" అని అంటారు. ఇవి మాంసాహార చేపలు. వీటి యొక్క తల, పాముతలనుపోలి ఉంటుంది. కనుక వీటిని "స్నేక్హెడ్ఫిష్" అని కూడా అంటారు.

కొర్రమీనులో నాలుగు జాతులున్నాయి. వీ టిలో చన్నా మరులియస్, చన్నా స్ట్రియేటస్ పెం పకానికి అనువైన రకాలు.

ఈ జాతిచేపలలో అనుబంధ శ్వాసవయవాలు ఉండటం వలన ఇవి నీటి బయట కూడా తేమగా ఉంచి నట్లైతే గాలిని పీల్చుకొని కొద్దిరోజుల వరకు బ్రతికి ఉండగలవు. అందువలన వీటిని "గాలిపీల్చేచేపలు" అని కూడా అందురు. ఈ ప్రత్యేక లక్షణము వలన వీటిని బ్రతికుండంగానే మార్కెటు చేయవచ్చును. వీటియొక్క మాంసం రుచిగా ఉండటమే కాకుండా ముళ్ళు చాలా తక్కువగా ఉంటాయి.

కనుక వినియోగదారులు అమితంగా ఈస్టపడతారు. ఈ చేపలను 8 నుండి 10 నెలలు పెంచినట్లైతే, ఇవి సుమారు 750 గ్రాముల వరకు పెరిగి, హెక్టారుకు 3 నుండి 4 టన్నుల ఉత్పత్తి సాదించవచ్చును. చెరువు నీటిని తగ్గించి కొరమీను చేపలను లాగుడువలలు, తేలుడువలలు, విసురుడువలలు మరియు చేతితో పట్టుకోవచ్చును. వీటిధరకే.జి .కిరూ .400/–లవరకు ఉంటుంది.

పంగస్ చేపలపెంపకం: ఇది విదేశీ జాతికి చెందిన చేప. ఆక్వారైతులు మంచినీటిలో మరియు కేజ్లో "ఫంగస్" చేపల పెంపకముపై ఆసక్తి చూపుతున్నారు. అయితే పంగస్చేపల పెంపకము చేపట్టే రైతాంగానికి భారత ప్రభుత్వము కొన్నిమార్గదర్శకాలను జారీ చేసింది. సదరు మార్గదర్శకాలను ఆక్వారైతాంగం తుచ తప్పకుండా పాటించవలసి యున్నది. ఫంగస్ చేపలపెంపకయాజమాన్యం: ఏకజాతి సంవర్ధనము (మోనోకల్చర్) మరియు బహుళజాతి సంవర్ధనము (పాలికల్చర్) ద్వారా పెంపకము చేపట్టవచ్చు. అయితే ఏకజాతి సంవర్ధనము ద్వారా మనరాష్ట్రంలో ఆక్వారైతాంగం అధిక పంట దిగుబడి సాధించడం జరుగుతుంది. పంగస్చేపలపెంపకములో అనుసరణీయమైన యాజమాన్యపద్ధతులు గురించి పరిశీలిద్దాం.

తిలాపియా చేపల పెంపకము : ఈ మధ్య కాలములో భారతప్రభుత్వము "నైలు తిలాపియా" పెంపకానికి కూడా అనుమతి ఇవ్వడం జరిగినది. "తిలాపియా" ఆఫ్రికా దేశపు చేప, దీని శాస్త్రీయ నామము "ఒరియోక్రోమిస్నిలోటికస్" (నైల్తిలాపియా) ఇది ప్రపంచవ్యాప్తంగా ఆహారపు చేపగా గుర్తింపు పొందిన "అందరి చేప" (ఎవ్రిబడీస్ఫిష్), అన్నివర్గాల వారికి అందుబాటులో ఉండటం వలన దీనిని "ఆక్వాటిక్చికెన్"గా పరిగణిస్తారు.

నైలుతిలాపియా ఉష్ణమండల దేశాలలో బాగా పెరుగుతుంది. దీనిని పంజరాలు (కేజెస్), చెరువులు, ట్యాంకులలో సాగు చేయవచ్చు. ఇది సర్వభక్షకి, ప్లాంక్టాను, చిన్నచిన్న నీటి పురుగులు, కుళ్ళిన పదార్థాలను ఆహారముగా తీసుకుంటుంది. వీటిలో మగ చేపలు, ఆడచేపల కంటే వేగముగా పెరుగుతాయి. కనుక ఏకలింగ చేపలను (మగచేపలను) పెంచడము ద్వారా అధికోత్పత్తిని సాధించవచ్చును. ఆడ, మగచేపలను కలిపి పెంపకము చేపట్టినట్లయితే ఆడచేపలు పరిపక్వతకు వచ్చి గ్రుడ్లను విడుదల చేస్తాయి. పెరుగుదల తక్కువగా ఉంటుంది. కనుక రెండిరటిని కలిపి పెంపకము సాగించకూడదు.

పెంపక విధానము : తిలాపియా సాగు చేపట్టదలచిన రైతులు తప్పకుండా మత్స్యశాఖ వారికి దరఖాస్తు చేసుకొని అనుమతి తీసుకొనవలెను. తిలాపియా చేపలను చెరువులనుండి బయట సహజ నీటివనరులలోనికి ప్రవేశించకుండా, వరదల బారిన పడకుండా కట్టుదిట్టముగా పెంపకము సాగించాలి. కేవలం మగచేపలను లేదా వంధ్యత్వము గావించబడిన చేపల పెంపకము మాత్రమే చేపట్టవలెను. ఇటువంటి తిలాపియా చేపపిల్లలను, ప్రభుత్వము వారి అనుమతి పొందబడిన హేచరీలు, నర్సరీల నుండి మాత్రమే పొంది, పెంపకము చేపట్టవలెను. పెంపకపు చెరువు విస్తీర్ణము ఒక ఎకరంలో 5 (ఐదు) వేల చేపపిల్లలను వేసుకొని సాగుచేయవచ్చును.

జీవ పరిరక్షణ : తిలాపియా విదేశీ జాతి చేప. ఈ చేపలను మన సహజ నీటి వనరుల లోనికి ప్రవేశింపకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకోవాలి. చెరువుచుట్టూ కంచె, పక్షుల బెడద లేకుండా వలఏర్పాటు, చెరువు చుట్టూ ఎత్తైన గట్లు, మురుగు నీటిని శుద్ధిచేసి వదలడం వంటి జీవపరిరక్షణ చర్యలు చేపట్టవలెను.

**రూప్చందు చేపల పెంపకము :**

మంచినీటిలో పెంచదగిన చేపజాతులలో తెల్ల చేపలైన కార్పో పాటు రూపిందూ్కడా పెంపకానికి అనువైన రకము, రూప్చంద్జాతిచేపలను 'పాకు' అని అంటారు. ఇవి శాకాహార మరియు మాంసాహార రకపు చేపలు. వీటి యొక్క స్వభావము సర్వభక్షకం (అమ్నివోరస్). సర్వసాధారణంగా రూప్చందు, పాకు, రెడ్బెల్లీ, రెడ్పాంపేట్ అని పిలుస్తారు. శాస్త్రీయనామం పైరక్టస్రాకియో పొమస్. ఇది దక్షిణ అమెరికాలోని అమెజాన్ మరి యు ఒరినీకో నదులలో మొదటగా గుర్తించబడినది. ఈ చేపలుక నిపించడానికి ఫిరాణ చేపల పోలికలు ఉన్నప్పటికీ ఇది ఫిరాణ చేప మాత్రం కాదు. ఈ చేప ప్రత్యేక లక్షణము తీసుకున్న ఆహారాన్నికండరాల ద్వారా ప్రోటీన్గా మార్చుకుంటుంది. నీటి మధ్యస్థ భాగంలో నివసిస్తుంది.

పెంపకం : రూప్చంద్చేపలనుచిన్న నీటికుంటలు, కాలువలు, జలాశయాలు, ఆక్సిజన్తక్కువ ఉన్న మరియు లోతు తక్కువ ఉన్న నీటివనరులలో పెంచవచ్చును. వీటి పిల్లలు ఎక్కువగా మే–సెప్టెంబరు మధ్య దొరుకుతాయి. ఇవి సుమారు 2 %--% 4సెం.మీ. పొడవు ఉంటాయి. ఈ చేప హెక్టారుకు 6 వేల నుండి 10 వేల వరకు వేసి పెంచుకోవచ్చును. రూప్చంద్సాగులో అనుబంధ ఆహారంగా పెల్లెట్మేతను కూడా ఆహారంగా వాడవచ్చును. మేతను చెరువు అంత వెదజల్లడం లేదా సంచులలో ఉంచి చెరువులో అక్కడక్కడ ఉంచడం లేదా చెరువు నాలుగుమూలలో మేతవేసి అలవాటు చేయడం వంటి పద్ధతుల ద్వారా మేతను ఇవ్వవచ్చును. సాగులో ప్రతి 2 నెలలకు కొంత నీటి మార్పిడి అవసరము. కార్పు చేపల మాదిరిగానే వీటితో కూడా నీటిగుణాల యాజమాన్యత చేసినచో సరిపోతుంది. ఈ చేపలను 8%--%10 నెలలు పెంచినట్లయితే, ఇవి సుమారు 850–1000 గ్రాముల వరకు పెరిగి, హెక్టారుకు 5 నుండి 6 టన్నుల ఉత్పత్తి సాధించవచ్చును. చెరువు నీటిని తగ్గించి రూప్చంద్చేపలను లాగుడు వలలు, విసురు వలలు మరియు చేతితో పట్టుకోవచ్చును.

**పొడవు బంగారుతీగ (అమూర్ కామన్ కార్ప్) పెంపకం :**

మంచినీటిలో పెంచదగిన చేప జాతులలో తెల్ల చేపలైన కార్ప్తోపాటు అమూర్ కార్ప్ కూడా పెంపకానికి అనువైన రకము, ఈ జాతి చేపలను "పొడుగు బంగారు తీగ చేప" అని అంటారు. వీటి యొక్క స్వభావము సర్వభక్షకం (అమ్నివోరస్). సర్వసాధారణంగా దీని అమూర్ కామన్ కార్ప్/ అమూర్ కార్ప్ అనిపిలుస్తారు. శాస్త్రీయనామం సిప్రినస్ కార్పియో హేమటోప్టేరస్. ఇది చైనా దేశంలోని అమూర్ నదిలోమొదటగా గుర్తించబడినది. మొదటగా ఈ చేపను ఏసియన్ కార్ప్ సెంటర్ వారు దీనిని డెవలప్ చేసి ప్రపంచానికి అందించారు.

మొట్టమొదటగా మనదేశంలో 2010 సంవత్సరంలో అమూర్ కార్ప్ చేపలను మేఘాలయలో హంగేరీ దేశం నుండి ప్రవేశపెట్టారు. ఈ చేపలురెండు జతల మీసాలను కలిగి ఉంటాయి.అమూర్ కార్ప్ చేపల పెంపకంలో ఉన్న ప్రయోజనాలను

పరిశీలిస్తే : వేగంగా పెరుగును (27% పేరుదలలో వేగం మాములు బంగారుతీగ కంటే) ఆలస్యంగా పక్వత చెంది మాములు బంగారు తీగవలే ఆహారపు అలవాటు కలిగి ఉండి కృత్రిమ ఆహారం కూడా తింటుంది. వ్యాధి నిరధక శక్తి ఎక్కువ మరియు మాములు బంగారుతీగ వలే శరీరం పొట్టగా ఉండక పొడవుగా ఉంటుంది

పెంపకం : ఈ రకపు చేపలను సర్వసాధారణంగా పాలి కల్చర్/ మోనో కల్చర్ చేపలపెంపకంలో వాడుకొని రైతులు మంచి లాభాలను పొందవచ్చును.

# తోటకూర సాగు -యాజమాన్య పద్ధతులు



తెలంగాణలో సుమారుగా 12173 హెక్టార్లలో ఆకు కూర పంటలు సాగవుతున్నాయి. సాలీన 1,21,730 టన్నుల దిగుబడి భిస్తున్నది. భారతీయ భోజనంలో ఏ ప్రాంతం వారైనా అత్యధిక పోషక విలువలు కలిగిన తోటకూరను తప్పని సరిగా వినియోగిస్తారు. సమీకృత పోషకాహారంలో భాగమైన లవణాలు, విటమిన్లు, ప్రోటీన్లు లభిస్తాయి. రంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో విస్తారంగా తోటకూరను సాగుచేస్తారు. అదేవిధంగా ఖమ్మం జిల్లాలోని గోదావరి నదికి ఇరువైపులా సుమారు 13 మండలాల్లోని అనేక హెక్టార్లలో ఆకు కూరలు ముఖ్యంగా తోటకూర సాగవుతుంది. ఆదిలాబాద్ జిల్లాలోని గోదావరి పరీవాహక ప్రాంతాలు, కోస్తా జిల్లాల్లోని సముద్రతీరపు గరువు నేలల్లో రుచికరమైన తోటకూర భిస్తుంది.

వాతావరణం :వివిధ శీతోష్ణస్థితుల్లో పెంచడానికి అనువైనది. నీటి అవసరం పరిమితంగా ఉంటుంది. శీతాకాంలో మాత్రం 150 సెల్సియస్ ఉష్ణోగ్రత లోపు పెరుగుద సరిగా ఉండదు.

నేలలు :ఇసుకతో కూడిన గరప నేలలు అనుకూలం పిహెచ్ 6 0 –7 0 మధ్య ఉన్న నేలలు సాగుకు అనుకూలం. బంక మట్టి నేలలు, ఇసుక నేలలు పనికి రావు. వర్షాకాంలో జూన్ నుండి డిసెంబరు వరకు, వేసవికాలంలో జనవరి నుండి మే వరకు సాగు చేసుకోవచ్చు.

రకాలు :సాధారణంగా కోస్తా జిల్లాలో తీర ప్రాంతంలో పండిరచే తోటకూర బాగా ఎత్తుగా ఎదిగి కాండంను కూడా కూరకు వినియోగించుకోవచ్చు. తోటకూర కాడలుగా పేరొందిన ఈ రకం ఇక్కడ విస్తారంగా సాగు చేస్తారు. ఆకుతోపాటు ఎత్తుగా ఎదిగిన కాడను వివిధ రకాలుగా మేళవించి వంటలు చేస్తారు. ఇక సాంప్రదాయకంగా దొరికే చిలకతోటకూర, కొయ్యతోటకూర ఒక సందర్భంలో ఎక్కడపడితే అక్కడ దొరుకుతుంది. వాణిజ్య పద్ధతిలో సాగుచేయడానికి అనేక హైబ్రీడ్ రకాలను శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు.

ఆర్ఎన్ఎ 1 :ఈ రకంలో ఆకులు మరియు కాండం లేత ఆకుపచ్చ రంగులో ఉంటాయి. దీనిలో విటమిన్ ఎ.సి లు అధికంగా ఉండడమే కాకుండా కాండం కూడా పీచు లేకుండా మృదువుగా ఉండి రుచికరంగా ఉంటుంది. నెల రోజుల్లో ఒక ఎకరాకు 6.7 టన్నుల దిగుబడిని ఇస్తుంది. మొదటికోత విత్తిన 15 –20 రోజులకు వస్తుంది. కోసిన తరువాత శాఖలు బాగా విస్తరిస్తాయి. నీటి ఎద్దడి, తెల్ల ఆకుమచ్చ తెగులును తట్టుకుని అధిక దిగుబడిని ఇస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాల్లో ఖరీఫ్ మరియు వేసవికాంలో పండించేందుకు అనువైనది.

కో 01– 02 :కో 01లో ఆకు మరియు కాండం లావుగా ఉండి ఎకరానికి 3 నుండి 5 టన్నుల దిగుబడిని 25 రోజుల్లో ఇస్తుంది. ఆకు వెడల్పుగా ముదురు ఆకుపచ్చ రంగుతో ఉంటాయి. విత్తనాలు చిన్నవిగా నల్లగా ఉంటాయి. ఆకులు కోలగా ముదురు ఆకుపచ్చ రంగులో పొడవుగా ఉంటాయి. కాండం కూడా కూరకు పనికి వస్తుంది. ఎకరాకు 4.5 టన్నుల వరకు దిగుబడినిస్తుంది.

పూసాచోటి చౌలై : మొక్కలు పొట్టిగా, ఆకు చిన్నవిగా ఉంటాయి. కోత రకం.

పూసాబడి చౌలై : మొక్కలు పొడవుగా, కాండం లావుగా లేతగా ఉండి, ఆకు పెద్దవిగా ఉంటాయి.

సిరికూర : మొక్కలు పొట్టిగా, ఆకు చిన్నవిగా ఉంటాయి. కాండం కూడా కూరకు పనికి వస్తుంది. ఎకరానికి 4 %--% 5 టన్నుల దిగుబడి వస్తుంది.

నేల తయారీ :నాలు గైదు సార్లు దుక్కి దున్నాలి. ఎకరాకు 10 టన్నుల పశువు ఎరువును వేయాలి. మడులను బాగా చదును చేసుకోవాలి.

విత్తనాలు వేసే విధానం :2ఐ1.5 మీటర్ల మడులో పలచగా విత్తుకోవాలి. ఎకరాకు 800 గ్రా. విత్తనం అవసరమవుతుంది. విత్తనంతో పాటు 10 రెట్లు సన్నటి ఇసుకను కలిపి వేయాలి. నారుమడిలో పోసుకుని 20ఐ20 సెం.మీ దూరంలో నాటుకోవచ్చు. ఈ విధంగా చేస్తే ఎకరాకు ఒక కిలో విత్తనం సరిపోతుంది. విత్తనం వెదజల్లితే రెండు కిలోలు కావాలి.

నీటి యాజమాన్యం :భూమిలోని తేమను బట్టి 7–10 రోజుల వ్యవధితో నీరు కట్టాలి. వేసవిలో ప్రతి 5 –6 రోజుకు ఒక తడిని ఇవ్వాలి. కోస్తా జిల్లాలో నీరు భూమి ఉపరితలం పైననే తక్కువ లోతులో లభించడంతో నీటిని బుడ్లు (మట్టి కుండల)తో వెదజల్లుతారు. ఈ తరహా నీటి యాజమాన్యం వల్ల మొక్క మొలచిన నాటినుండి పంట కోతకు వచ్చే వరకు మొక్క ఏపుగా ఎదుగుతుంది.

దిగుబడి :తోటకూర రెండు రకాలుగా సాగు చేస్తారు. అవి 1. కోతరకం, 2. వేళ్ళతో సహా పీకే రకం. కోత రకాల్లో విత్తిన 25 రోజులకు మొదటిసారిగా కోసుకోవచ్చు. తరువాత 7 లేక 15 రోజులకు ఒక కోత చొప్పున 90 రోజుల వరకు 4.5 టన్ను దిగుబడి తీసుకోవచ్చు. మొక్కను వేర్లతో సహా పీకి కట్టకట్టే రకాల్లో మూడు టన్నుల వరకు దిగుబడి వస్తుంది.

అంతర పంటగా :గరువు నేలల్లో వేసే వరి పంటలో తోటకూరను వరుస మధ్యలోనూ, గట్లపైన వేస్తారు. అదేవిధంగా వేరుశెనగ పైరులో కూడా అంతర పంటగా సాగు చేస్తారు. పెరటిదొడ్లో రసాయన ఎరువులు లేకుండా తోటకూరను విత్తుకొని, పశువుల ఎరువు, సేంద్రియ ఎరువు, బయోఉత్పత్తుల సహాయంతో ఇంటికి కావలసిన ఆరోగ్యకరమైన, రుచికరమైన తోటకూరను పండిరచుకోవచ్చు.

సస్యరక్షణ : తోటకూరకు ప్రధానంగా రెండు తెగుళ్ళు ఆశించే అవకాశం ఉంది. అవి..

తెల్ల మచ్చ తెగులు , 2. ఆకు తినే గొంగళి పురుగు

తెల్ల మచ్చ తెగులు :ఆకు అడుగుభాగానతెల్లటి బుడిపెలు వంటివి ఏర్పడతాయి. ఆకు పై భాగాన లేత పసుపురంగు మచ్చలు ఏర్పడి పండుబారి పోతాయి. దీని నివారణకు లీటరు నీటికి 3 గ్రా. కాపర్‌ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ మందును కలిపి పిచికారి చేయాలి. ఆకు అడుగు భాగం తడిచేలా చూడాలి. ఆకును తినే గొంగళి పురుగు, చిన్న, పెద్దవి ఆకును తినివేసి చిల్లులు చేస్తాయి. అందువల్ల మార్కెట్‌లో సరైన రేటురాదు. వీటి నివారణకు మలాథియాన్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. చేసిన తరువాత కనీసం 10 రోజుల తరువాత ఆకును కోసుకోవాలి.

ఆకు తినే గొంగళి పురుగు :చిన్న, పెద్ద పురుగు, ఆకును కొరికి వేయడం వల్ల ఆకు పనికి రాకుండా పోవడమేకాక మార్కెట్లో సరైన రేటు రాదు. వీటి నివారణకు మలాథియాన్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పిచికారి చేసిన తరువాత కనీసం 10 రోజుల వ్యవధి ఇచ్చి ఆకు కోయాలి.